TIGHT BINDING BOOK

UNIVERSAL
LIBRARY
OU_206152
UNIVERSAL
LIBRARY

Osmania University Library

Call No T81
L34V

Accession No. 1212

Author

Title

This book should be returned on or before the date last marked below.

అంకితము.

శ్రీమదభినవభోజుండు ♦ మామకపా
లుండు పీఠపురీందుర్యుండు ♦ పుణ్యతముండు
నయిన వేంకటసూర్యరా ♦ యాధిపతికి
నంకిత మొనర్తు నీకృతి ♦ నధికభక్తి.

[illegible]

నే దీనపోషకు ♦ నిం దలంచి శతకంబు
నెలగి తొల్దొల్త ♦ రచించినాఁడఁ
దాల్మి బుధులు మెచ్చుఁ ♦ దనరు విజయవిభుం
సమ్మ నాటకముగా ♦ నల్పినాఁడ
సర్వనన్నములు ♦ సమకూర్చి నన్నన
రత్నాకరమునాఁగ ♦ వ్రాసినాఁడ
రిపుహంత్రి భక్తహృ ♦ ద్విప్రబోధంబు నం
చితరూపకమ్ముగాఁ ♦ జేసినాఁడ
లితభక్తకీర్తి ♦ నల నొప్పు కృతులు సూ
గతిఁ గూర్చినాఁడ ♦ స్వామియగు పా
ణ్మాత పీఠాపురీశు ♦ నతిభక్తిఁ గొల్చువాఁ
డను, సుకవిహితుఁడ, సు ♦ జనసఖుండ.

శ్రీ

వర్ణనరత్నాకరము

1-2 భాగములు.

105



గ్రంథకర్త:

దాసరి లక్ష్మణస్వామి,

పిఠాపురము, (తూర్పుగోదావరిజిల్లా.)

1927.

వర్ణనరత్నాకరము.



ఈగ్రంథముద్రణమునకై సాహాయ్య మొసరించి శాశ్వతకీర్తిని
సంపాదించిన భాషాభిమానుల పవిత్రనామములు.

ప్రధానరాజపోషకులు



మహారాజరాజశ్రీ శ్రీ

చెలికానిధర్మారావుగారు.

—శ—

(చిన్ననాయనగారు.)

ఎస్టేటుయాజమానులు, గారపేట్లను మరియు ఇతర ఎస్టేట్ల

జమీందారువారు,

పిఠాపురము.

రాజపోషకులు.

మహారాజరాజశ్రీ శ్రీ దామెర సీతారామస్వామిగారు, పిఠాపురము.

శ్రీ చెలికాని చినజగన్నాథరావుగారు
శ్రీ చెలికాని ధర్మారావుగారు, బార్. ఎట్. లా.
శ్రీ చెలికాని సూర్యనారావుగారు
} ఎర్నగూడెము గౌరీపట్నము వజ్జెరా యెస్టేట్లు జమీందారులు, చిత్తూరిజి.

శ్రీ రాజా కోటగిరి వేంకటకృష్ణారావుబహద్దరుగారు, కుమారజమీందారు, గంపలగూడెము.

శ్రీ రాజా వేంకటాద్రి అప్పారావుబహద్దరుగారు, జమీందారు, ఉయ్యూరు.

శ్రీ రాజా సూరానేని వేంకటనారాయణరావు బహద్దరుగారు, జమీందారు, మైలవరము.

శ్రీ రాజా మలాజి వేంకటనరసింహారావు బహద్దరుగారు, జమీందారు, నర్సరావుపేట.

శ్రీ మంతు రాజా అంకినేడుప్రసాద్ బహద్దరు దొరగారు. B. A. జమీందారు, చల్లపల్లి.

శ్రీ రాజా వెల్లంకి వేంకటకృష్ణారావుబహద్దరుగారు జమీందారు వూటుకూరు.

శ్రీ సూరానేని వేంకటరామ అప్పారావుబహద్దరుగారు జమీందారు ఉల్లిపాలెము.

శ్రీ రావు తిరుపతిరాయనింగారు
శ్రీ రావు వేంకటరావుగారు
} కంచనపల్లిప్రొప్రైటర్స్, తిమ్మాపురము.

శ్రీ పెద్దాపురము ఎస్టేటు దివాను కోకా వేంకటసుబ్బారాపు నాయుడు గారు.

శ్రీ పిఠాపురము ఎస్టేటు పెన్సిల్ అసిస్టంటుదివాను చిల్లరగె జోగ్యాపంతులుగారు.

శ్రీ పెద్దాపురము ఎస్టేటు తాణేదారు, ఈ తాలూకాబోర్డుపర్సిసిడెంటు, మిట్టాచెల్లి సంగబ్బాహ్మరావునాయుడుగారు.

శ్రీ పిఠాపురము ఎస్టేటు యింజనియరు కె. కృష్ణస్వామిఅయ్యరుగారు.

శ్రీ టంగిరాలరాజు రామమూర్తిగారు Assistant Superintendent Mahrajah's Orphanage.

శ్రీ రావు సూర్యారావుగారు Commissioner Hindu Religious Endowments Board, Madras

శ్రీ ఇనుగంటి వెంకయ్యగారు చిత్రకాడ.

శ్రీ గాంధ్యుపేంకటరాస్తుగారు. గోకర్ణ.

శ్రీ రావు రామారావుగారు ఈనాందార్లు కొండవీడు.

శ్రీ గజరావు చిన్నారావుగారు ఈనాందార్లు కొండవీడు.

శ్రీ యిమ్మగంటి అచ్చయ్యగారు ఈనాందార్లు పిఠాపురం.

శ్రీ చెలికాని రామణయ్యమ్మగారు ,,

శ్రీ చెలికాని సీతయ్యమ్మగారు కాకినాడలో

శ్రీ రాజు లక్ష్మణరావు చినమ్మ వ్యవహారయణ గారు, ప్రోప్రయిటరు, చింతపాడు.

శ్రీ రాజా వత్సవాయ వేంకట జగన్నాధ జగపతిబహద్దరుగారు పెద్దాపురము.

శ్రీ రాజా దాట్ల వేంకట సూర్యనారాయణజగపతిరాజుబహద్దరుగారు. తుని.

శ్రీ రాజా వత్సవాయ రాయజగపతిరాజుబహద్దరుగారు, రాజమండ్రి.

రాజపోషకులు.

శ్రీ పంతం వెంకయ్యగారు
శ్రీ పంతం సుబ్బయ్యగారు
శ్రీ పంతం వెంకటాపుగారు } ల్యాండ్‌లార్డ్సు, గెద్దనాపల్లి.

శ్రీ మత్కొంచిరంగాచార్యులుగారు, M. A. B. L. Prof of Mathematics Maharajah's Vizianagaram.

శ్రీ వసుమర్తి వీరభద్రస్వామిగారు B. A. విజయనగరము.

శ్రీ వి. రామకృష్ణగారు I. C. S. దివాను జయపురము.

శ్రీ తంపా వెంకయ్యగారు పిఠాపురము.

శ్రీ చందనాల వీరాస్వామిగారు ఈనాందార్లు పిఠాపురము

శ్రీ చక్రవర్తుల పద్మరాజుగారు గ్రామమునసబు పిఠాపురము.

శ్రీ రాజా దాట్ల వేంకట అనంత విజయరామ రాజుగారు, } శ్రీ వేంకటరామరాజుగారి పుత్త్రులు,

శ్రీ రాజా దాట్ల వేంకటలక్ష్మప్పలరాజుగారు, } ధర్మవరము.

శ్రీ రాజా దాట్ల వేంకటకృష్ణంరాజుగారు, విజయనగరము.

శ్రీ దారా త్రిపురసుందరలింగముగారు, పొన్నపల్లిరు బొద్దాంహుండా.

శ్రీ తాడి బుల్లిగంగిరెడ్డిగారు యూనియన్ బోర్డుప్రెసిడెంటు గొల్లలమామిడాడ.

శ్రీ మండ తమ్మయ్యరెడ్డిగారు ఈనాందార్లు గొల్లలమామిడాడ.

శ్రీ దాట్ల వేంకటసుబ్బరాజుగారు ల్యాండ్‌లార్డు వీరవరము.

శ్రీ బాకురుపండా వేంకటరమణమూర్తిగారు విశాఖపట్టణము.

శ్రీ తీయ్యాళ శంకరయ్యగారు ,,

శ్రీ బుచ్చిహ్మండం వేంకట లక్ష్మీనారాయణరావుగారు శ్రోత్రియందారు బాపట్ల.

శ్రీ కలగాని సూర్యనారాయణగారు పిఠాపురము.

శ్రీ ముప్పిడి వెంకన్నగారు ,,

పృధానపోషకులు.



శ్రీ విక్రమ దేవవర్మగారు, విశాఖపట్టణము.

శ్రీ ప్రభల లక్ష్మీనరసింహముపంతులుగారు, B. A. B. L. హైకోర్టు వకీలు.

శ్రీ భూపతిరాజు వేంకటపతిరాజుగారు, C. I. E. హైకోర్టువకీలు.

శ్రీ బొడ్డు వేంకటేశ్వరుపంతులుగారు, విజయనగరము.

శ్రీ చేపగాని సుబ్బారావుగారు, B. A L. T విజయనగరము.

శ్రీ వరదా కామేశ్వరరావునాయఁడుగారు, జమీందారు of పూండి.

శ్రీ గొట్టుముక్కుల పీతాంబరాజుగారు, ఈనాందార్లు, ప్రత్తిపాము.

శ్రీ కొక్కొండ రామశేషగిరిరావుగారు, ,, కిర్లంపూడి.

శ్రీ తోట సూర్యనారాయణ, పెద్దాపురం తాలూకాబోర్డు వైస్ ప్రెసిడెంటు, వీరవరము.

శ్రీ తోట పద్మనాభంగారు, ల్యాండ్‌లార్డ్ వీరవరము.

శ్రీ పిఠాపురము ఎస్టేటు దొలక్ టిప్పణ & మోటారు సూపరింటెండెంటు ఈయూనీ వెంకట నరసింహాచార్యులుగారు.

శ్రీ పిఠాపురము ఎస్టేటు ఓవర్సీయరు నాయని పెరుమాళ్లు నాయఁడుగారు.

శ్రీ కోలంక వీరవరమువగైరా ఎస్టేట్లసివాను ఆకోండి వెంకటరత్నము పంతులుగారు, పిఠాపురము.

శ్రీ రెడ్డిం అప్పారావుగారు, పెత్తనదారు & పిఠాపురము యూనియన్ బోర్డు మెంబరు.

శ్రీ బొంగు జగన్నాథముగారు, పిఠాపురము.

శ్రీ రేపాక వెంకటరాజు & సన్సు జనరల్ మర్చెంట్సు పిఠాపురము.

శ్రీ భాదం సూర్యముగారు, జనరల్ మర్చెంట్సు, పిఠాపురము.

పరిధానపోషకులు.

శ్రీ ఇనుగంటి వేంకటభుజంగరావుగారు, బొబ్బిలి.
శ్రీ ఏసుపులేటి నుబ్బారావుగారు, నేటీపుడాక్టరు, పిఠాపురము.
శ్రీ అంగర వీరరాజుగారు, ఈనాందార్లు, ,,
శ్రీ సాగిరాజు గోపాలరాజుగారు, గ్రామమునసబు, రాయవరము.
శ్రీ ఓలేటి రామిరెడ్డిగారు, గ్రామమునసబు, నరసింగపురము.
శ్రీ అరవ రామస్వామిగారు, గ్రామమునసబు, భోగాపురము.
శ్రీ చూడిశెట్టి వెంకట్రాజుగారు, గ్రామమునసబు, తిమ్మాపురము.
శ్రీ వత్సవాయ వేంకటసూరపరాజుగారు, ఈనాందార్లు, దొంతిమూరు.
శ్రీ బండారు సముద్రిముగారు, ఈనాందార్లు, చిత్రాడ.
శ్రీ చప్పటి కోటిలింగముగారు, యూనియన్‌బోర్డు ఛైర్‌మన్ తుని.

పోషకులు.

శ్రీ వడకుదుటి సీతారామయ్యగారు, ల్యాండ్‌లార్డ్, పిఠాపురము.
,, ఆర్. దక్షిణామూర్తినాయుడుగారు, హోస్టుమాస్టరు, పిఠాపురము.
,, తణికెళ్ళ వెంకయ్యగారు, మేనేజరు & హెడ్‌మాస్టరు రామా ఎలిమెంటరీస్కూలు, పిఠాపురము.
,, S. T. నరసింహాచార్యులుగారు, B. A. L. T Proffessor of Sanskrit, *Maharajah's College.* విజయనగరము.
,, ఇయ్యూణి వేంకటవీరరాఘవాచార్యులుగారు, B. A క్లాసు ,,
,, భాగవతుల వేంకటరామానుజగోపాలాచార్యులుగారు, ,,
,, దువ్వూరి జగన్నాథశర్మగారు ప్రొపైరు, గంధర్వమహల్ ,,
,, ఆర్. సంజీవరావు & సన్సు, విజయనగరము.

,, సూరంపల్లి రెడ్డిశేషిగారు, ల్యాండ్‌లార్డ్, విజయనగరము.
,, పోచిరాజు రాజేశ్వరిరావుగారు, M B. B. S. బరంపురము.
,, శ్రీ రాజా పూసపాటి వేంకటసీతారామరాజుగారు, జొన్నవలస.
,, శ్రీ రాజా వత్సవాయి రామకృష్ణరాజుగారు, పిఠాపురము.
,, శ్రీ రాజా దంతులూరి పెదనారాయణరాజగారు, ల్యాండ్ హోల్డర్, విజయనగరము.
,, శ్రీ దంతులూరి సూర్యనారాయణరాజగారు, ఆనందపురము.
,, డి. వి. జగన్నాథరావుగారు, ఈనాందార్లు, పార్వతీపురము.
,, చందనాల లక్ష్మయ్యగారు. పిఠాపురము.
,, దండా చంద్రరాజుగారు. బెంచికోర్టుమెంబరు, పిఠాపురము.
,, తొండంగి కృష్ణమ్మగారు, స్కూలరు పిఠాపురము.
,, నాయబ్ సయ్యద్ హుసేన్‌సాహేబుగారు, బెంచికోర్టుమెంబరు, పిఠాపురము.
,, భాదం సుబ్బారావుగారు, షరాఫ్, పిఠాపురము.
,, పాతర్లగడ్డ కూటన్నగారు
,, జల్లు సత్యన్నారాయణగారు } క్లాత్ మర్చెంట్సు, పిఠాపురము.
,, పబ్బాల కన్నయ్యగారు, గోల్డుస్మిత్, పిఠాపురము.
,, అంబరీపు అప్పారావుగారు, ,, ,,
,, తాళాబత్తుల సాంబమూర్తిగారు, గోల్డుస్మిత్, పిఠాపురము.
,, వరదా గుస్నేశ్వరిరావుగారు, ఈనాందార్లు, పిఠాపురము.
,, మందిరపు బంగారియ్యగారు, ,, ,,
,, పోలవరపు వీరన్నగారు, ,, ,,
,, బావిశెట్టి నారాయణస్వామిగారు, గ్రామమునసబు, పొన్నాడ.
,, పిల్లా సూరయ్యగారు, గ్రామమునసబు, కందిరాడ.
,, దొడ్డి పద్మనాభుడుగారు, గ్రామమునసబు, కొండెవరము.

సహాయులు.

శ్రీ రాజానల్లపరాజు మిర్జాఅచ్యుతరామరాజు బహద్దరుగారు, ఆల్ ఇండియా మహారాజా ప్రతినిధియసంఘసభ్యులు, తుని.

,, వంతులూరి బుచ్చిభాస్కరరాజుగారు, మొఖాసాదార్లు, తుని.

,, వత్సవాయ వేంకటసుబ్బరాజుగారు, ఈనాంచార్లు, వేలంక.

,, మామిళ్లపల్లి సూర్యసుబ్రహ్మణ్యముగారు, వేలంక

,, యామజుల నారాయణమూర్తిగారు, కరణము, నాగులాపల్లి.

,, మంచికంటి గున్నారావుగారు, ఈనాందార్లు, గోకివాడ.

,, రావు అచ్చయ్యగారు, ఈనాందార్లు, కొవ్వాడ.

,, సాగిరాజు సుబ్బరాజుగారు, ఈనాందార్లు, రావర్తి.

,, బొమ్మిడి రుద్రియ్యగారు, కొండెవరము.

,, దుర్భ వేంకటలక్ష్మీనృసింహముగారు, పిఠాపురము.

,, మసకపల్లి కామరాజుగారు, పిఠాపురము.

,, మసకపల్లి వెంకటాద్రిగారు, ,,

,, బొల్లు సత్యముగారు, పిఠాపురము.

,, కుకునూరి వీరన్నగారు, పిఠాపురము.

,, అప్పికొండ సూర్యారావుగారు, పిఠాపురము.

,, అనపర్తి సుబ్బారావుగారు, అద్దములవర్తకులు, పిఠాపురము.

,, సామోజు వీరాచార్యులుగారు, గోల్డుస్మిత్, పిఠాపురము.

,, ముంతా సోమలింగముగారు, పిఠాపురము.

,, అనపోతు నూకరాజుగారు, పిఠాపురము.

,, పెదగాడి కూటన్నగారు, నేటివుడాక్టరు, పిఠాపురము.

,, బావిశెట్టి రామమూర్తిగారు, కొండెవరము.

,, సయ్యద్ హసన్ & సన్సు Perfumers & Optician Specialists, పిఠాపురము.

,, చెలికాని చెల్లారావుగారు, విశాఖపట్టణము.
,, బుద్ధవరపు చిననారాయణమూర్తిగారు, B A.B.L. హైకోర్టువకీలు
,, చెలికాని అన్నారావుగారు, బొబ్బిలి.
,, గాపు వేంకటగోదనాదిసూర్యారావుగారు, ,,
,, గాపు గోపాలరావుగారు, ,,
,, రావు వెంకయ్యగారు, ,,
,, రావు నారాయణస్వామిగారు, ,,
,, సూకురు రామదాసుపంతులుగారు, B. A. L T. Headmaster Maharajah's College, విజయనగరము.
,, గుండాల రామావతారముగారు, హైస్కూల్, విజయనగరము.
,, మొసలికంటి పానుమంతరావుగారు, B. A. L. T. విజయనగరము.
,, చొదిమెల్ల జోగిరాజుగారు, B. A. విజయనగరము.
,, దాసరి శ్రీరాములుగారు, బ్యాంకర్, విజయనగరము.
,, మోటమట్టి సీతారామయ్యగారు, విజయనగరము.
,, దామెర వేంకటరాదగోపాలసూర్యనారాయణస్వామిగారు, పాలేరు
,, వైశ్యరాజు సూరయ్యరాజుగారు, బరహంపురము.
,, దూసల వెంకటనీలయ్యగారు, ఈనాందార్లు, చిల్లంగి.
,, దాడి నారాయణస్వామిగారు, ఈనాందార్లు, కిర్లంపూడి.
,, తోట వెంకటాచలంగారి పుత్రులు సుబ్బారావుగారు, వీరవరం.
,, తోట వరహాలయ్యగారు, పెద్దాపురంతాలూకాబోర్డు ప్రెసిడెంటు
,, దిడ్డి సూర్యారావుగారు, ల్యాండ్‌లార్డ్, రామకృష్ణాపురము.
,, కత్తి భూమిరెడ్డిగారు, ల్యాండ్‌లార్డ్, గొల్లలమామిడాడ.
,, ద్వారంపూడి సుబ్బిరెడ్డిగారు, జమీందర్ మర్చెంట్సు, గొల్లలమామిడాడ

చందాదారులు.

శ్రీ బచ్చు రంగమున్నాయుడుగారు, సాల్టుసబ్ యినస్పెక్టరు, పిఠాపురము.
,, చక్రవర్తుల తాతాచార్యులుగారు, మున్సిపల్ కౌన్సిలరు, విజయనగరము.
,, కానుకుర్తి లక్ష్మీనరసింగరావుగారు } ల్యాండ్ సూపర్వైజరును, విజ
,, కానుకుర్తి వేంకటనరసింగరావుగారు } యనగరము.
,, తాడి రామమూర్తిగారు, జనరల్ మర్చెంటును, ,,
,, తాడూరి జోగారావుగారు, ,,
,, దోణంరాజు సత్యన్నారాయణగారు, ఫస్టుగ్రేడుప్లీడరు ,,
,, దారా వీరభద్రస్వామిగారు, విజయనగరము.
,, పూసపాటి సూర్యనారాయణరాజుగారు, విజయనగరము.
,, నిట్టల అప్పయ్యశ్రేష్ఠులుగారు, పిఠాపురము.
,, టి. వి. శ్రీనివాసరావుగారు, విశాఖపట్టణము.
,, విన్నకోట జగన్నాథగుప్తగారు, ,,
,, రామకూరు సీతాపతిరావుగారు } ల్యాండ్ లార్డ్సు,
,, రామకూరు వెంకటరమణయ్యపంతులుగారు } బొబ్బిలి.
,, సాకా చిన్నస్వామిశెట్టిగారు, జనరల్ మర్చెంటును, బరంపురం.
,, బ్రహ్మపురాంధ్ర భాషాభివర్ధనీసమాజమువారు ,,
,, అధికార్ల సూర్యనారాయణరావుగారు, B A. B. L. వకీలు
పార్వతీపురము.
,, గిడుగు సీతాపతిరావుపంతులుగారు, B. A. L. T. లెక్చరర్,
పర్లాకిమిడి.
,, పూడిపెద్ది శ్రీరామమూర్తిగారు, హెడ్‌మాస్టరు, V. G. S, స్కూలు, కిర్లంపూడి.

చందాదారులు.

శ్రీ నారాయణ విశ్వనాథంగారి వెంకటరమణయ్యగారు, విజయనగరం.
,, పెమ్మరాజు రాజగోపాలరావుగారు, రివిన్యూయినస్పెక్టర్, పిఠాపురంఎస్టేటు.
,, బొలసాగుల లచ్చన్నగారు, జనరల్ మర్చెంట్సు, పిఠాపురము.
,, కొత్త మాణిక్యాలుగారు, ఈనాందార్లు, ,,
,, పరం రామస్వామిగారు, ,,
,, గుంటముక్కల సుబ్బారావుగారు, ,,
,, పెహరా వెంకటాద్రియుడుగారు, కరణం, కొండెవరం.
,, భాగవతుల నరసింగరావుగారు, విశాఖపట్టణము.
,, స్థానాపతి సత్యన్నారాయణశాస్త్రిగారు ,,
,, వృద్ధుల బొలకామేశ్వరశర్మగారు, కర్లంపూడి ఎస్టేటుమేనేజరు, బొబ్బిలి.
,, చిన్ని ఆళ్వారుగారు, పేలస్‌డాక్టర్, ,,
,, V. B. జగన్నాథరావుగారు, సబ్‌రిజిస్ట్రారు, ,,
,, దేవరాజు వేంకటకృష్ణారావుగారు, Proprietor Vegujukka PrintingWorks. బరహంపురం.
,, భాగవతుల నృసింహశర్మగారు, Proprietor Vegujukka Grandhamala బరహంపురం.
,, ఇందుపూరి నరసింహమూర్తిగారు, ,,
,, మద్దూరి శ్రీరామమూర్తిగారు, కాకినాడ.
,, కొత్త అప్పన్నగారు, వ్యవసాయదార్లు, చిల్లంగి.
,, కొమ్ముల కొండయ్యగారు, ఈనాందార్లు, ప్రత్తిపాడు.
,, కుంచే తమ్మన్నగారు, గ్రామమునసబు, వేలంక.
,, జోకా అప్పలరాజుగారు,
,, జోకా కృష్ణయ్యగారు, } కాండ్రకోట.

చందాదారులు.

శ్రీ దాట్ల వేంకటఅప్పలరాజుగారు, ఓవర్సీయరు, పెద్దాపురం.
,, దాట్ల వేంకటజోగజగన్నాథరాజుగారు, ధర్మవరము.
,, ఎల్లపు వీరరాజుగారు, కిర్లంపూడి.
,, లింగం వెంకటాచలపతిరావుగారు, కరణం, ధర్మవరము.
,, తంత్రివహి బోగిరాజుగారు, కరణము
,, కాకర రామచంద్రరావుగారు, గ్రామమునసబు } పెద్దాపురం.
,, పోకల అబ్బాయిగారు, రాజపాలెము.
,, వంగా వీరరాఘవరెడ్డిగారు, గార్తీమమునసబు, చిక్కాలోలు.
,, కొత్త సచ్చానందమూర్తిగారు, చిక్కాలోలు.
,, కట్టా అచ్చయ్యగారు, రాజమండ్రి.
,, దేవులపల్లి లక్ష్మీపతిశాస్త్రిగారు, గుంటూరు.
,, దేవులపల్లి వెంకయ్యగారు, వకీలు పరిత్తిపాము,
,, అవ్వారు బాలయ్యసిచ్చయ్యగార్లు, జరీబట్టలవర్తకులు, పుల్లంపేట.
,, R. సీతారామచంద్రరావుగారు, M. A. L. T హైస్కూల్ సహాధ్యాపకులు బొబ్బిలి.
,, బుట్టా బాలకృష్ణశాస్త్రిగారు, Secretary Telugu branch High School, బొబ్బిలి.
,, M. V. నరసింహశాస్త్రిగారు, Lecturer Chemists College, Vizianagaram.
,, నరవ పల్లయ్యగారు, గోడ్డుస్మిత్ పిఠాపురము.
,, పులిమిరి గుంపస్వామిగారు, బొబ్బిలి.
,, కావ్యకంఠ గొర్తి సూర్యనారాయణశాస్త్రిగారు, విజయనగరము.
,, కొల్లూరుధర్మారావుగారు, B. A, విజయనగరము.
,, వసుమర్తి శ్రీనివాసరావుగారు, తులసీరామాయణాదిగ్రంథకర్తలు, విజయనగరము.

విజ్ఞప్తి.

"ఇదంకవిభ్యః పూర్వేభ్యో । నమోవాకం ప్రశాస్మహే
వందేమహిచతాంవాణీం । అమృతామాత్మనః కలాం"
(భవభూతి)

విసువొకింతయుఁజెందక ♦ విమలమతులు
మామకీనమైన మహాశై ♦ యంబుఁదెలిసి
సావధానమతిని గ్రంథ ♦ సారమెఱిఁగి
ప్రీతినాదరింపుఁ డిదియె ♦ విన్నపంబు.

శ్రీకాపురసంస్థాన ♦ విశ్రుతులును
అస్మదీయగురుహత్తము ♦ లార్యవరులు
నయిన వేంకటరామకృ ♦ ష్ణాఖ్యకవులు
సరసవిద్యాప్రసక్తిన ♦ న్నాదరముగఁ
జూచి యొకదినంబున నిట్లు ♦ సూచనంబుఁ
జేసి "రీవు విద్యాభిలా ♦ షివయియుంట
మేమొకఁడు మహాకార్యంబు ♦ మెప్పుగలుగఁ
జెప్పుచున్నార మాలింపు ♦ మొప్పుమీఱఁ
బూర్వకవివర్యుల పరిబంధ ♦ ములను గల్గు
పద్యనాంశములంగల ♦ పద్యరత్న
నివహము సమకూర్చి ♦ కవితఁ జేరఁ

గాఁలుచున్న మీపతిఁకా ♦ రాజమందు
నెమ్మిమీఱ ముదిఁతురే ♦నిఁ గవులకును
సర్వజనముల కుపయోగ ♦ సరణినొప్పు
గ్రంథమగుఁగాన శీఘ్రమి ♦ క్కార్యమరసి
యత్న మొనరింపుఁడంచు మ ♦ న్మార్యజనులు
ప్రోత్సహించుచునున్నారు ♦ పొసఁగనట్లు
సల్ప నియ్యెడల నవకా ♦ శంబులేదు
గాన నీవదిసమకూర్తు ♦ వేని యాంధ్ర
భాషనుండు గ్రంథమ్ములు ♦ భావమెల్లఁ
గనఁగనగుఁ గీర్తివడయుము" ♦ వనుచుఁబల్కఁ
జిత్తమునినే గురులమాట్లు ♦శిరమునందుఁ
దాల్చి యాంధ్రభాషఁగల గ్రం ♦ థమ్ములెల్లఁ
గ్రమమునను సేకరించుచుఁ ♦ గాలమెల్లఁ
దద్విషయమండె కడపుచుఁ ♦ దాల్మితోడ
ముఖ్యనర్ణనముల నేర్చి ♦ ముఖ్యులైన
పండితులకుఁ జూపుచు నభి ♦ ప్రాయములను
గొనుచునుండ మామకభాగ్య ♦ మున హితుఁడు వి
మర్శకుండు తేవప్పేరు ♦ మాళ్లయబుధుఁ
డంత నాకూర్చుగ్రంథంబు ♦ నరసిచూచి
హర్షమున "నాంధ్రవాఙ్మయ ♦ మందు నిట్టి
గ్రంథమొక్క డుండఁదగును ♦ గాదె" యనుచుఁ
గొంతసవరించుచుండ నా ♦ కోవిదుండు
దైవవిధి నక్కటా కాల ♦ ధర్మమొందెఁ
బిశప బరికోధకుఁడులేమి ♦ మదినిఁ గుందు

చుండ నాయదృష్టమున మా ♦ యూర సూర్య్
రాయ సూత్ననిఘంటువు ♦ వాగ్యుదున్న
ఖండితాధ్యక్షుఁడైన శ్రీ ♦ పాదవంశ్య
లక్ష్మీపతిశాస్త్రి నన్ను లా ♦ లనముఁజేసి
యస్మదీయవృత్తాంతంబు ♦ పంతయునిని
పూర్వసంకల్పితంబగు ♦ పుస్తకంబు
సాంతముగఁ బరిశీలించి ♦ సంతసించి
క్షేమభాగము గనరించి ♦ శీఘ్రముగను
దమయభిప్రాయ మిట్టి దోయ్త ♦ కమగుటఁ
బరమకృపతోడఁ బీఠిక ♦ వ్రాసి యొసఁగె
నమ్మహితునకు వందనం ♦ బొదవించుఁ
దలఁపుసఫలించి ప్రణుతింతు ♦ ధన్య సాధు
మతినిఁ గీర్తిశేషునిఁ జెప ♦ మూర్ణయబుధు
నస్మదీయప్రోవృద్ధి ♦ నాస్మన్నభీల
మించి సదుపదేశంబుఁ ♦ గావించినట్టి
గురులు రామకృష్ణకవుల ♦ కును ముదమున
సర్వదా కృతజ్ఞుఁడనౌదు ♦ నుర్వియందు
గ్రంథపరిశోధనంబునఁ ♦ గరుణతోడ
నాదినుండియు నాకు స ♦ హాయపడిన
ప్రథితపన్నాలసుబ్బు-లా ♦ న్నవధాంశుఁ
డాంధ్రగీర్వాణనిగమ వి ♦ద్యాప్రవీణుఁ
డైన మల్లికార్జునశాస్త్రి ♦ కధికభక్తి
సతతమున్ శేషాధికనమ ♦ స్కృతులొనర్తు
నడిగినంతనె యాంధ్రభా ♦ షాభిమాన

గడిమ ముద్రితాముదిత ♦ గ్రంథములను
[illegible]మతినొనఁగిన ♦ సజ్జనులకు
[illegible]జలియొనర్తు నీగ్రంథ ♦ మందు వర్ణ
నాదికవ్యత్యయము గన ♦ నమ్మెనేని
గూర్మిఁజేమియింప విబుధుల ♦ గోరుచు-

ఇట్లు లను

వినేయుండ

[illegible] ♦ [illegible].

శ్రీ

పీఠిక.

ఓంకారవాచ్యమును జగత్కారణకారణమును సర్వవ్యాపకము నగుబ్రహ్మ మానందమయము. ఆనందప్రాప్తికై ప్రాణి లోకమంత యు మహాప్రయత్నములు గావించుచున్నది. ఆమూనంద ముపాధిభేద మున భిన్నభిన్నరూపముగ ననుభవింపఁబడుచున్నది. నిరతిశయమై నిత్యమై విలసిల్లునది బ్రహ్మానందము తరువాత గణింపఁదగినది కావ్యా నందము.

కవిబ్రహ్మలు ప్రకృతిపదార్థములయందలి యపారసౌందర్యము ను గాంచి వాని భావవిలాసాదుల భావనాప్రపంచమున భావించి తన్మ యత్వరూపమైనయానంద మనుభవించి తదానందమూలమగు కల్పనా విశేషముల రసము తొణకకుండఁగ ఛందోబద్ధంబులఁ గావించి లోక మున కనుగ్రహించిరి. లోకమున ధన్యతనొందెడు భాగ్యముగలవారు గురుకటాక్షమునను స్వబుద్ధివిశేషమునను మహాకవిప్రసాదితమగు నపర బ్రహ్మానందమైన కావ్యానంద మనుభవించుచున్నారు. కావునే కావ్య ప్రకాశికాకారులు కావ్యోపయోగములఁ జెప్పుచు నైహికాముష్మిక ఫలములు గొన్నిఁజేసి తుదకు "కావ్యం...సద్యఃపరనిర్వృతయే" (కావ్యము తత్కాలమున సర్వప్రపంచవిస్మృతిఁ గలిగించుమహానందము నకు హేతువు) అనిరి.

నాగరకతగలదేశములలోఁ దలిదండ్రులుగాని పోషకులుగాని బాలుర విద్యాభ్యాసకులఁ గావించి మహాకావ్యములఁ బఠింపఁజే

లోకజ్ఞాన మలవఱుచుటయేగాక మహానందపాత్రులఁ గావించి జన్మాంతరములకైనఁ దీర్పరానియంతటి కృతజ్ఞతకుఁ బాత్రులగుట సర్వలోకవిదితము.

భాషాంతరాక్షరాభ్యాసమాత్రవ్యగ్రీకృతవిద్యాభ్యాసకాలులును కఠినసేవాసమాసాదితకతిపయరూపికాపరిపోషితపోషకనర్గులును ఉభయభాషాదూరులును నగుజను లానందదూరులగుట ఆశ్చర్యావహము కాదు. అయినను దురధిగమంబైన సంస్కృతకావ్యారణ్యంబులఁ జొరనావశ్యకతలేకుండఁగ గీర్వాణవాఙ్మయారణ్యసంపాదితప్రశస్తవస్తువులు తాత్కాలికనాగరకతాలతావేష్టితంబులుగావించి యాంధ్రప్రబంధములవెలువఱిచిన మహాకవులు వందనీయులు. వారివారిభావములను నవీనభావములను స్వీయపదబద్ధములఁగావించి క్రొత్తక్రొత్తగ్రంథముల వెలువఱుచుట యాధునికకవులమార్గము. పాచీనకవుల భావవిశేషములమూఱుపులఁ జూపుటకంటె నిజస్వరూపముననే స్వీయగ్రంథపూర్వభాగమునఁ జొనుపుట మనోజ్ఞమగునని యొకకథావస్తువును గల్పించుకొని పూర్వకవులపద్యములను సందర్భానుసారముగ తమగ్రంథమధ్యమునఁ జొనిపి కృతులనిర్మించుట యొకవిధమగుమార్గము. ఈరీతిఁగల ప్రబంధ మణిభూషణముఁ బ్రకటించిన మ. రా. శ్రీ మానవల్లి రామకృష్ణకవిగా రట్టివానిపేరు నిలువఁజెట్టిరి. ఉద్గ్రంథములనుండి కొన్ని విషయములఁగూర్చి పద్యరత్నములనెత్తి "పద్యరత్నావళి" మొదలగుపేరులతోఁ గొన్నిపుస్తకములు ప్రకటింపఁబడినవి. అట్టివానిలోఁ బ్రకృతలభ్యములగుగ్రంథములలో నెన్నఁదగినదగు "ప్రబంధకుసుమావళి" చుగుపుస్తకమున నీతి, మైత్రి, ధర్మము మొదలగుపెక్కువిషయములను గుఱించియుఁ గొన్నివర్ణనములగుఱించియు ముప్పదిగ్రంథములనుండి కొన్నికొన్నిపద్యములు సంగ్రహింపఁబడియున్నవి.

ఆంధ్రసాహిత్యసరసకవితాధురీణులును శ్రీమదాంధ్రభోజపీఠి కాపురాధీశపరిపోషితులును నగు మ. రా. శ్రీ దాసరి అమ్మణస్వామి గారు పెక్కండ్ర పెక్కండ్రనేల అందఱుమహాకవులయుక్తాంధ్రములఁ జదివి మహాశ్రమమునకోర్చి సాంకర్యములేకుండ వర్ణనాంశములేర్చి యొక్కచోఁగూర్చి వర్ణనార్ణవము సమకూర్చినారు. కాని యీమహార్ణవము పాఠకుల కపారముగానుండునని యుదలిరత్నములేఁ "రత్నాకర" నామమున నీగ్రంథముఁ బ్రకటించిరి.

వీరు శతాధికగ్రంథములనుండి మహాకవులరసపేటికలైన వర్ణనావిశిష్టములగుపద్యరత్నముల నింపు సమకూర్చి ప్రతివర్ణనమునందును మహాకవుల భిన్నభిన్నమార్గములను కన్నులఁగట్టిన ట్లొకచోటనే గనఁ బఱచిరి. వీరు గ్రంథవిస్తరభీతిచేఁ గొన్నియంశములలో సమానముగా నుండు భిన్నకవులపద్యములు విసర్జించిరి. మఱియుఁ బ్రకృతకాలంబున నశ్లీలముగ నెంచఁబడుభాగములుగూడ వినర్జింపఁబడినవి. ఇందుఁ గనఁబడని క్రొత్తవర్ణన మాంధ్రప్రబంధములలోఁ గానఁబడదని చెప్పుట యతిశయోక్తికాదు. సకలగ్రంథసారపూరితమగునీగ్రంథ మొకటి చదివినచో ముద్రితాముద్రిత మహాప్రబంధములయందలి కవులభావంబుల గ్రహింపఁగలుగుభాగ్య మలవడును. రసాధారములగు భిన్నభిన్నకవుల పద్యరాజముల తారతమ్య మొచుకొనుచు మహానందతరంగంబుల నోలలాడుభాగ్య మనువుపఱిచిన నీగ్రంథరాజము విద్వాంసులకేగాక విద్యార్థులకును గ్రంథకర్తలకేగాక గ్రంథకాలక్షేపముఁ జేయువారలకును మిక్కిలి యుపయుక్తమగునని నొక్కి వక్కాణింపఁగలను. మితుర్నినలేఁ గాలక్షేపముఁ జేయించునదియు, గురునిఁబోలె నానంద మార్గమును జూపునదియు బ్రహ్మధ్యానమునుబోలె సర్వవిషయముల మఱపించి తన్మయత్వమొందింపఁ జేయునదియు నగునీగ్రంథరత్నము

ప్రతిగ్రహమునకు భూషణమ్మును పత్రికాపుస్తకభాండాగారమునకు నలం
కారమునై యాంధ్రులకన్నుల నద్దుకొనఁదగినదియై విలసిల్లఁగలదని
దృఢముగ వచింపఁగలను.

ముద్రితాముద్రితమహాప్రబంధముల సంపాదించి సవిమర్శము
గాఁజదివి సక్రమముగ సరసపద్యము లేర్చికూర్చిన యిట్టిగ్రంథరాజము
వెలువఱుప భృత్యుని కవకాశముఁగలిగించిన శ్రీమదాంధ్రభోజపీఠికా
ధురాధీశ్వరుని యీదార్యాతిశయంబు సర్వజనపరిశంసాస్పదంబు.

ఇట్లు పండితవిధేయుఁడు,

శ్రీ పా ద ల క్ష్మీ ప తి శా స్త్రి,

పండితుఁడు, కార్యవ్యవస్థాపకుఁడు (మేనేజరు)

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుకార్యస్థానము,

పీఠికాపురము.

ఆమోదము.

ఆంధ్ర మహాకవుల సుప్రసిద్ధకావ్యములయందు మనోహరములగు నానావిధవర్ణనములతో నొప్పు పద్యరాజములలో నుత్తమములయినవానిని నేకరించి "వర్ణనరత్నాకర" మనుపేరితో నొకగ్రంథము వెలువరింపఁదలఁచిన భాషాసేవకుఁడు డాసరి అప్పణకవి యొకనాఁడు నాకడకు వచ్చి తగుసాహాయ్యము నొనర్పఁగోరఁగా, నాయాగ్రంథములలోని యచ్చటచ్చటి వర్ణనపద్యములు గొన్నిటి నప్పుడప్పుడు చెప్పి చూపుచు వచ్చితిని.

లెక్కకుమిక్కిలిన గ్రంథములలోని యసంఖ్యాకపద్యములన్నిటిని జదివినఁగాని యందు శ్రేష్ఠములయినవానిని నిర్ణయించుటయు సంగ్రహించుటయు సాధ్యముగాదు, మఱియు నట్టికార్యముకొలఁది యిడరాని వినువును బుట్టించుననుటయు విద్వాంసులకెల్లరకు విశదమే. అయిన నిట్టి మహాశ్రమమున కోర్చి బహువిధవర్ణనములుగల పద్యరాజములను సంకలనముచేసిన యీతద్గ్రంథసంగ్రహకారుఁ డెంతయు స్తవనీయుఁడు.

ఏతాదృశగ్రంథనిర్మాణము లోకమునకుఁ గొత్తదిగాదు. "సుభాషితావళి, సుభాషితరత్నాకరము, సుభాషితరత్నభాండాగారము" మొదలగునవి గీర్వాణభాషయందును, "సకలనీతిసమ్మతము, పద్యబంధమణిభూషణము" మొదలగునవి యాంధ్రభాషయందును నితఃపూర్వము వెలయుచున్నవి.

అయినను కాలము గతించినకొలఁది భాషయు గ్రంథములును వృద్ధియగుటంజేసి గణితములగు ప్రబంధములలోని పలువితములగువర్ణనముల నేర్చికూర్చిన గ్రంథమునొకదానిని భాషాజిజ్ఞాసువులు గోరుచుందురనుట యత్యుక్తి కానేరదు. కావున నీయుద్గ్రంథము వెనుకటివాని కన్న మిన్నయనియుఁ జెప్పక తప్పదు.

ఇట్టిగ్రంథములు, లోకోపకారకములనియు, భాషకావశ్యకములనియు, క్రీ. శ. 1430 ప్రాంతమునందుండిన "మడికిసింగనమహాకవి" తన "సకలనీతిసమ్మతము" సనీతి ప్రకాశియున్నాఁడు :—

సీ. "ఆలోలకల్లోల ♦ మగుదుగ్ధనిధిఁద్రచ్చి,
దేవామృతము తేట ♦ దేర్చుపగిది
గంధకారుఁడు మున్ను ♦ గలవస్తువులు జోకఁ
గూర్చి సుగంధంబు ♦ గూడినట్లు
అడవిపువ్వులు తేనె ♦ లన్నియు మధుపాళి
యిట్టలంబుగ జున్ను ♦ వెట్టుభంగిఁ
దనసేర్పు మెఱసి, వ ♦ ర్తకుఁడు ముత్తెములీఁకు
గూర్చి హారంబుతోఁ ♦ గ్రుచ్చుకరణి
తే. గీ. గృతులు మునుచెప్పినట్టి స ♦ త్కృతులు ద్రవిడ
కాంచుకంచెను నొకచోటఁ ♦ గానఁబడఁగ
సకలనయశాస్త్రమతములు ♦ సంగ్రహించి
గ్రంథమొనరింతు లోకోప ♦ కారముగను.

చ. మును కవులెల్లఁజెప్పినవి ♦ మున్కొని చర్వితచర్వణంబుగాఁ
బనివడి వ్రాయనేల కవి ♦ ప్రాజ్ఞులు చిత్తములందుఁ జూడుఁడా
ఘనుఁడగు పోతిధమాల కరి ♦ కమ్మని పువ్వులుగూర్చి దండగ
ట్టినక్రియ సీతిదామము ఘ ♦ టింపుదు మీరలు మెచ్చుసట్లుగన్."

కావున నించుమించుగా నాధునిక పరిసిద్ధాంధ్రపండితులెల్లరును నేతత్ప్రయత్నంబునకు సదభిప్రాయంబు లొసంగి యుత్సాహ మొనగూర్చియుండుటంజేసి యీమోదమున నాంధ్రమహాజను లీశ్వరము సఫల మొనగ్తురని నమ్ముచుఁ బరమేశ్వరుఁ డీతద్గ్రంథసంలసార్థ కీతోధికాభివృద్ధియుఁ జిరతరయశంబును గూర్చుఁగాకయని మనఃపూర్వకముగఁ గోరి యీమోదము దెల్పుచున్నాను.

ఇట్లు ఉభయభాషాభిమాని,
ష న్నా ల ము ల్లి కా ర్జు న శా స్త్రి.
పీఠికాపురము.

శ్రీ

వర్ణనరత్నాకరము.

పండితాభిప్రాయములు.

1. శ్రీ పీఠికాపురసంస్థాన విద్వన్మణులు శతావధానులు రామకృష్ణకవులలోనొకరునగు బ్రహ్మశ్రీ ఓలేటి వేంకటరామశాస్త్రులుగారు,

క. నిర్ణిద్రకీర్తితో సం
పూర్ణముఁ గావించి లోక ♦ ముసకిచ్చిన నీ
వర్ణనరత్నాకర మా
కర్ణించితిఁ బరమకౌతు ♦ కం బుప్పొంగన్.

గీ. నెప్పితిమి హేలగా నిట్లు♦ నేయుమనుచు
నడిగె గురుపదముగ హృద్య♦యమునానిల్పి
శ్రీమముసకు నోర్చి వర్ణన ♦ క్రిమములరసి
తుదకుఁ బూర్తిచేసితివి సం♦తోషమయ్యె.

గీ. పద్యతతిం గన్నయాంధ్రపి♦బంధజాల
మెల్ల శోధించి వినువాఁక ♦ యింతలేక
దానఁ గలవర్ణనమ్ములు♦తత్తదుచిత
ఫణితి నేర్చి కూర్చుటపయి♦పయినఁగలదె ?

గీ. ఆంధ్రకావ్యప్రపంచంబు♦ నందుఁ గల్గు
వర్ణనములెల్ల సరయంగ ♦ వలయునన్న
సరయఁగావచ్చు నీదుర♦త్నాకరమునఁ

గరతల సమర్పితామల ♦ కంబుపగిడి.

గీ. తెలుఁగుభాసను బెంపునొం ♦ దింపఁజేయ
వలయు పనులెన్నొయున్నవి ♦ వానిలోన
నొకటి గావించి నీవు ధ ♦ న్యుండవైతి
సూక్ష్మబుద్ధివి దాసరి ♦ లక్ష్మణకవి.

---

2. శ్రీ పీఠికాపురసంస్థానపండితులు వ్యాఖ్యాతలు నగు బ్రహ్మశ్రీ పురాణపండ మల్లయ్యశాస్త్రులుగారు.

మ. రా. శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారు తెలుఁగుగ్రంథములన్నిటినుండి యేర్చి కూర్చిన 'వర్ణశరత్నాకరమ' ను పొత్తమును నేనక్కడక్కడఁ జూచితిని. ఈపుస్తకమునకు బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీపతి శాస్త్రులుగారు ప్రవాసనయుపోష్ణాతము నామూలాగ్రముగ మిక్కిలియవధానముతో వింటిని. దీనివలన నీగ్రంథముయొక్క ప్రాశస్త్యము స్పష్టమగును. సంస్కృతభాషయందు మున్నిట్టికావ్యమును బద్యరత్నభాండాగారమనుదానిని జాలంగాలముక్రిందటనేఁ జూచితిని. అప్పటినుండియు నెనుఁగున నిట్టికావ్యముండునేని యాంధ్రలోకమునకు మిక్కిలి యుపకరించునుగదాయని తలఁచుచుంటిని. చిరకాలమునకు నేనట్టికావ్యమును జూడఁగల్గినందులకు మిక్కిలి సంతసించుచున్నాను. ఈగ్రంథమును మిక్కిలి జాగ్రత్తగాఁ జూచినచో నించుమించుగా నాంధ్రగ్రంథముల రచియించిన మహాకవులందఱుయాశయములు గ్రహింపవచ్చునని నాయభిప్రాయము. ఇందు శృంగారాదిరసములన్నియు ప్రసాదాదిగుణములన్నియు మొదలగు కావ్యలక్షణములెల్ల నుండఁబోలునని తలంచెదను. ఇన్నిమహాగ్రంథములను సంపాదించి చక్కఁగఁబరిశీలించి ప్రశస్యములగు వర్ణనములఁగూర్చి విభజించి వ్రాయుట మిక్కిలి శ్రమాకరమని నిస్సంశయముగాఁ దోచును. ఇట్లు మిక్కిలి శ్రమపడి యిట్టి

మధురతరగ్రంథము నాంధ్రలోకమునకుఁ గల్గఁజేసిన వీరు మిక్కిలి శ్లాఘ్యులని నాయభిప్రాయము.

---

3. మహారాజశ్రీ కూచి నరసింహముపంతులుగారు బి. ఏ.
రిజిస్ట్రర్ హైస్కూల్ టీచర్సు పిఠాపురం హైస్కూలు.

దాసరి లక్ష్మణస్వామిగారు నాయొద్దకువచ్చి తనచే సంకలితమైన "వర్ణసరత్నాకరము" నకు బ్ర. శ్రీ. శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు ప్రౌఢముగావ్రాసిన యవతారికయు, వర్ణనాంశములపట్టికయుఁ జదివి వినిపించినారు. పుస్తకములోని కొన్నిపద్యములు నేఁజదివినాను, మిగుల మనోహరముగా నున్నవి. ఇది విశేషవివేచనాప్రయాస సాధ్యమైనపని. లేఖనముదర్శనపర్యాదము లెంతమాత్రము లేకుండ నచ్చొత్తించినచో నీగ్రంథము సమస్తభోగపదార్థము లొక్కచో సమకూర్చిపెట్టినయాపణమువలె విద్యాభిలాషులగు పెద్దలకుఁ బిన్నలకుఁగూడ మిక్కిలి యుపయుక్తమై నాతిశ్రమముతో వారికిఁ జిత్రవిచిత్రభావభాషానందములు విందిడుననుటకు సందేహములేదు.

నిత్యభృత్యవర్గములోనుండు లక్ష్మణస్వామిగారి కింతభాషాభిరుచి గలుగుటకును, నిట్టిపద్యరత్నములు వివిధప్రబంధములనుండి యేర్చి కూర్చుటకును దగివయవకాశమునిచ్చిన శ్రీపీఠపురప్రభువుగారెంతయు స్తవనీయులు. తమపదవిలోనుండు నితరమహీపతులకు మార్గదర్శకులు.

---

4. ఢిల్లీసామ్రాజ్యశాసనసభాసభ్యులును ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకులును శ్రీ సూర్యరాయాంధ్రనిఘంటుసంపాదకులును రిజిస్ట్రడిప్యూటికలెక్టరుగారును నగు మహారాజశ్రీ జయంతి రామయ్యపంతులుగారు,

ముక్తేశ్వరము.

దాసరి లక్ష్మణస్వామిసంకలితమగు "వర్ణనరత్నాకర" మను గ్రంథ మచ్చటచ్చటఁ జూచినాఁడను. ఇందనేకములు రసవంతములగు పద్యములు గలవు. ఇంకను జేర్పఁదగినవికూడ ననేకములున్నవి. వీనినిఁ జేర్చి కవి కాలక్రమముగా ముద్రింపించినయెడల ఆంధ్రకవిత్వము కాలక్రమమున నెట్లుమాఱెనదో తెలిసికొనుట కవకాశము కలుగునని నాయభిప్రాయము. ఉద్యమము మంచిది.

N. B.— వీరియభిప్రాయానుసారముఁ గవికాలపద్యాదులు జేర్పఁబడినవి.

---

5. సనాతనధర్మరత్నాకరమహామహోపాధ్యాయ సర్వతంత్రస్వతంత్ర, వేదవేదాంగశాస్త్రజాలమహోదధి, విద్యాదానవ్రతమహోదధి, పండితరాజ బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రులుగారు,

చెన్నపట్టణము.

సరస్వతిలోకమున ఎన్నివిధముల విలసించునో కని ఎప్పటికప్పటి కాశ్చర్యానందము లనుభవింపనయినేగాని అన్నివిధములును ఊహకు ఎవరికిని ముందుగా అందవు. అట్టివిశేషములలో శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారి మహోద్యమమొక్కటి. వీరికిమున్ను వీరివలెనే బహుగ్రంథగతవిషయములను ఏకత్ర సంకలించి లోకులలోసంగినవారు సర్వవిషయములను సంపూర్ణముగా పరామర్శించినవారు గారు. వీరు అట్లు ఏకదేశమాత్రప్రదర్శనముచే తనియక ఈభాషయందు వర్ణనలు ఎన్ని విధముల నెలకొనియున్నవో అన్నిటికిని సమగ్రముగా సకలగ్రంథములనుండియు వాఙ్మయమును ఉద్ధరించి ఒక్కధర్మహట్టమున నిలిపినారు. ముద్రితాముద్రితములగు పరశ్శతగ్రంథములనుండియు వర్ణనలను కూర్చినారు. ఇన్నిగ్రంథముల యుపలబ్ధికి వీనియందు తోటియాకువారితల లోఁగూడ నున్నవానినిసయితము ఇంతబాల్యములోనే చదివి రసమెఱిఁగి సమకూర్చుట నాకు ఆశ్చర్యకరముగా నున్నది.| ఈయుద్యముయొక్క ప్రయోజనము కష్టమెఱుఁగనివారికి తెలియదు. ఇట్టిగ్రంథమొకటి

నాకు చిరకాలమునకు మున్ను దొరకియుండిన మదీయ నైషధవ్యాఖ్యకు ఆముక్తమాల్యదావ్యాఖ్యకును మిక్కిలి సాయమయి యుండును. దీని యందు కవుల కాలక్రమమునుగూడ పాటించినాగు. అది కరమపేక్షణీయము. దీనిని ఎంతయేని శ్రమపడి శుద్ధముగా ముద్రింపించిన గ్రంథ మోశేములందును పండితులకేమి విద్యార్థులకేమి కవులకేమి ఎల్లవారికిని ఇది భాషాదేశతయొక్క పండిన పెరటికల్పకముగా నుండునని చెప్ప సక్కఅలేము.

---

6. కల్పలతాధిపతులు సుప్రసిద్ధులు నగు మహారాజశ్రీ ఆచంట వేంకటరాయసాంఖ్యాయనశర్మగారు, విశాఖపట్టణము.

వివిధరత్నములకు వివిధప్రదేశము లుత్పత్తిస్థానములు. అవి యన్నియు లభించుచోటు రత్నాకరము. కావ్యశరీరమునకు వర్ణనము లు రత్నములు. ఆంధ్రసారస్వతమునఁగల ప్రబంధరాజము లనేకముల నుండి వివిధవర్ణనములను రత్నములను సంగ్రహించి వర్ణనరత్నాకరము న సులభసాధ్యములఁ గావించినగ్రంథకర్త యెంతయుఁ బ్రశంసనీయుఁడు. సంగ్రహించిన రత్నములన్నియు నమూల్యములగుటచేత నీవర్ణన రత్నాకరమునకు విలువ యింతయనిచెప్ప నెవరితరము. కావలెనన్నంత నే రత్నాలరాసుల నలవడఁజేయు నీవర్ణనరత్నాకరము హస్తగతమగు టనలన నాంధ్రలోకము ధన్యమగుచున్నది. గ్రంథసంపాదకులగు శ్రీ యుతులు లక్ష్మణస్వామిగారిఋణము నాంధ్రు లెన్నటికిని దీర్పఁజాలరు.

---

7. శ్రీ విజయనగరంమహారాజావారి ఆంగ్లేయపాఠశాలా ప్రధాన సంస్కృతోపాధ్యాయులగు మేడిపల్లి వేంకటరమణాచార్యులుగారు.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారిచే సంకలితమయిన వర్ణన రత్నాకరమును నే సచ్చటచ్చట జదివియున్నాను. ఇట్టిగ్రంథమొకటి

లేదనుకొరత నీయాంధ్రలోకమున కీగ్రంథకర్తగారు పూర్తిజేసినందు
కు మిగుల సంతసిల్లుచున్నాను. ఈగ్రంథము కవనముజెప్పువారికి నిత
రాంధ్రపండితులకు మిక్కిలి యుపయోగకరమని తలంచుచున్నాను.
గ్రంథసంకలన మత్యద్భుతముగా నున్నది. ఇది శీఘ్రముగా ముద్రిత
మయిలోకమునకు మహోపకారము జేయును.

---

8. జాతీయ సుపరిసిద్ధాంధ్రకవులు
మ. రా. శ్రీ వేంకటపార్వతీశ్వరకవులు, కాకినాడ.

మనోజ్ఞచిత్రంబులనెల్ల నొక్కయద్దమునఁ బ్రతిబింబింపఁజేసినట్లు
మధురరసంబులనెల్ల నొక్కరసాయనంబున సమ్మేళనంబుగావించునట్లు
బహుముఖాబులఁ బ్రవహించుచున్న యాంధ్రకవితాసరస్వతుల కేక
ముఖంబుగావించిన యీ "వర్ణనరత్నాకరము" మహాత్ములగునాంధ్ర
మహాకవులనందఱ నొక్కచోఁ బ్రదర్శించు దివ్యజ్ఞానదీపమువలె ని
ర్వ్యాంధ్రలోకమున వెలయఁజాలియున్నదని చెప్పుట యతిశయోక్తి
కాదని భావించుచున్నాము.

అతిప్రయత్నమున నిట్టిసంఘటనముంగావించిన శ్రీ దాసరి
లక్ష్మణస్వామిగా రాంధ్రులకృతజ్ఞత కెంతయుఁ బాత్రులై యున్నారు!
చిన్నతనమునుండియు నిట్టి భాషావిషయికసత్కార్యములయందే పాటు
పడుచున్న వీరికిఁ బరమేశ్వరుఁ డాయురారోగ్యభాగ్యములొసంగుఁగాక.

---

9. మ. రా. శ్రీ శేషాద్రిరమణకవులు, శతావధానులు,
నందిగామ, కృష్ణాజిల్లా.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారుకూర్చిన వర్ణనరత్నాకరము
పఠనార్హమనుటలో సంశయములేదు. మహాకవుల యమూల్యభావము
లు సుస్వరూపమునొందునవకాశము వర్ణనావసరములయందె తటస్థిం

చును. కాన పరిబంధసముద్రములో వర్ణనపథ్యములు రత్నములె.అట్టి రత్నముల నుద్ధరించి యాంధ్రభాషాసేవకులకు, బంచి యొనంగ సాహాసించి కృతార్థుఁడైన యీలక్ష్మణస్వామిగారు ఆంధ్రలోకమున శాశ్వత కీర్తిఁ గడించిరి.

ముద్రితాముద్రిత గ్రంథములనుండి వర్ణనాంశములయందుగల రసవత్తరములగుపద్యముల సేరి కవికాలాదికముల నిరూపించి సంకలితంబొనరించుటలో గ్రంథకర్తగారు మిగుల శ్రమపడి యాంధ్రమహాజన కృతజ్ఞతాపాత్రులైరి. భగవంతుఁ డీగ్రంథకర్తగారికిఁ జిరాయురారోగ్యములఁ బ్రసాదించి యుత్తమగ్రంథముల రచింప ననుగ్రహించుఁగాక.

---

10. అనేక నాటకాదిగ్రంథకర్తలు సుప్రసిద్ధవక్తలు నగు మ. రా. శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు, రాజమండ్రి.

పీఠికాపురవాసులగు శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారిచేత సమకూర్పఁబడిన "వర్ణనరత్నాకర" మనుగ్రంథమునఁ గొన్నిపద్యములు విని దానియేర్పాటునంతయు గ్రంథకర్తగారివలన నాకర్ణించి మిక్కిలి సంతసించితిని. అనేక నూతనాలంకారములతో విరాజిల్లుచున్న యాంధ్రసారస్వతమున కిట్టిమహాగ్రంథము లేకపోవుట గొప్పలోపము. అనేక ముద్రితాముద్రితగ్రంథములను పరిశోధించి చిరకాలము శ్రమపడి యాంధ్రవాఙ్మయమునంగల యాలోపమునుఁ దీర్చినందుకు లక్ష్మణస్వామిగారి కాంధ్రులు కృతజ్ఞులయి యుండవలెను. ఈమహాగ్రంథ మెవ్వని యొద్దనుండునో యాతఁడు సకలాంధ్రకవులమధ్యమున నూర్చుండి వారితో ముచ్చటించినట్లే యానందపారావారమున దేలుచుండును. సకలపుష్పలతాభరితమైన యుద్యానవనమట్లు సర్వరత్నాలంకృతమైనహారమట్లు సకలవస్తుసంపూర్ణమైన యంగడియట్లు పాఠకుల కీగ్రంథము మహామోదప్రదమై యమూల్యమై మనోరథపూరకమై విరాజిల్లుఁగాక.

---

11. బ్రహ్మశ్రీ వేరి వేరయ్యశాస్త్రులుగారు,
సంస్కృతోపాధ్యాయులు, మల్లాది సుబ్బలింగం
సైమూర్కూలు, కాకినాడ.

అనేక గ్రన్థసముద్ధృతపద్యపూరితంబగు నీ 'వర్ణనరత్నాకర'మను గ్రన్థము మాధుర్యాదిగుణములుగలిగి యనేక పుష్పసముద్ధృత మకరన్ద పూరితంబగు మధుకోశంబునుబోలె సర్వజనాస్వదకమగుచున్నది.

---

12. మ. రా. శ్రీ రాజా మంత్రిప్రెగడ భుజంగరాయ బహద్దరు జమీందారుగారు, అష్టావధానులు, ఏలూరు.

చ. ఒకనికి నారికేళములు ♦ నొక్కనికిం గదళీఫలంబు లిం
కొకనికిద్రాక్ష యిష్టమయి ♦ యుండుట నందఱికిన్ ఘనంపుటు
త్సుకతఘటించు వర్ణనల ♦ తో నలతో నయముతో సుధార్ద్రవ
ర్ణికటితకీర్తిసంపద వి ♦ రాజిలు నీకృతిరాజమెంతయున్.

మత్తేభవృత్తము.

ఘనుఁడౌ నన్నయభట్టసత్కవిలస ♦ ద్భానంబుతో నెల్లనా
ర్యనితాంతోన్నతవాక్యపీచికలతో ♦ రంజిల్లునామంత్రి తి
క్కనరమ్యాన్వయసద్గభీరరచనా ♦ కాండంబుతో నల్లపో
తనవక్త్రోదితపద్యరత్నములతో ♦ నాభాస్కరస్తవ్యపా
వనపాదంబులతోడ ధూర్జటిమహా ♦ భక్తిధ్వనివ్యాప్తితో
డను శ్రీనాథనవీనశయ్యను జొకా ♦ టంబై విరాజిల్లు సో
మునిరాకందగునుబ్బుతో విమలుఁడౌ ♦ మూర్తిప్రతిష్ఠుండు రా
మునియూహ్లేషవిశేషపోషణముతో ♦ బొల్పొందు తిమ్మన్నదా
రిని బెద్దన్నవచఃప్రవాహములతో ♦ శ్రీరామలింగప్రధా
నినవీనామృతకల్పనేర్థిజయడిం ♦ డీరంబుతో వీరభ
ద్రునిసత్త్వప్రభతోడ రుద్రునిమహా ♦ రూపప్రయోగంబుతో

డ నృసింహోజ్జ్వలమూరదర్శనపటి ♦ ష్ఠత్వంబుతో రంగనా
థనృపాలామలశబ్దశబ్దములతోఁ ♦ వన్మయ్యపూర్ణార్థగుం
భనతో సూరనసత్సభాపరిమరిళోభాయుక్తసంచారతన్
వినుతింగాంచుచు లోకజాలమున బ్వా ♦ ప్తింగాంచి యీనవ్యవ
ర్ణనరత్నాకర మెల్లకాలము బుధా ♦ నందంబుఁ జేకూర్చెడున్.

ము. అలరత్నాకరమేమియిచ్చునలవే ♦ యన్ పల్లవేయంగని
మ్మలరత్నాకర మిచ్చియిచ్చు సమృశం ♦ బుం బద్యరత్నంబులం
బలుభంగంబులకాలయంబుచె ; విప ♦ ద్భంగంబుఁగావించు నా
ర్ణవరత్నాకరమిచ్చి ; దీనఁదరియిం ♦ పంజాలు లోకంబొగిన్.

---

13. శ్రీమదమ్మూరుసంస్థానాధిపతులగు

శ్రీరాజా వేంకటాద్రిప్పారావుబహద్దరుగారు,

మహారాజశ్రీ బాసరి లక్ష్మణస్వామిగారి 'వర్ణనరత్నాకర' మును జూచితిని. ఈగ్రంథము పండితులకుఁ బామరులకుఁగూడ నుపయోగించునది. ఈకవిగారిగ్రంథము లిదివరకు కొన్ని జూచియుంటిని. ఈగ్రంథముమాత్రము బహుకష్టముతోఁ బరిశోధించిన శ్రద్ధయొక్కపర్యవసానము. మహాజను లీపుస్తకముఁ బరిశీలించునప్పుడు అనేకగ్రంథములనుండి సారముతీసి తమముందు దేటతెల్లముగాఁ బెట్టిన యీతద్గ్రంథనిర్మాత పరిశ్రమమును వలంతురుగాక.

---

14. ఆంధ్రపరిశోధకమహామండలీసంస్థాపకులు అముద్రితగ్రంథసర్వస్వాధికారులును నగు

మ. రా. శ్రీ కావ్యనిధి చెలికాని లచ్చారావుగారు,

చిత్తూరు.

బాసరి లక్ష్మణస్వామిచే వ్రాయఁబడిన 'వర్ణనరత్నాకరము' ను

గ్రంథమందుఁ బొందుపఱిచిన వర్ణనల సక్కఁడక్కఁడ నే నడిగినవానిని గుఱించి చదువ వింటిని. ఇయ్యది నూత్నగ్రంథకర్తలకు శబ్దరత్నాకరముబోలె సహాకారియై తనరారుచున్నది. మఱియు నిందు సుప్రసిద్ధపూర్వకవిప్రణీతంబులగు అమూల్యగ్రంథరాజంబులనుండి సముత్కృష్టవర్ణనాసమంజసములగు పద్యరత్నంబులు స్వీకరించుటంజేసి యమ్మహామహుల యమృతవచనంబు లొక్కచోఁ జేరినట్లు, గంటికద్దము గట్టినట్లు 'ఆంధ్రకవులచరిత్రము' బోలె నీపూజనీయులనెల్లరఁ జొక్కసభామంటపము నలంకరింపఁజేసినట్లు ఎంతయు నొప్పారుచున్నది. ఇయ్యది పాఠశాలలయందును గ్రంథాలయంబులయందును ప్రవేశము గావించిన ఆంధ్రలోకమున కెంతయు నుపయోగకరముగా నుండును.

---

15. చాటుపద్యమణిమంజరీత్యాదిగ్రంథప్రకాశకులు ఉభయభాషాకవులు నగు మ. రా. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు,

చెన్నపురి.

అయ్యా సంస్కృతమునఁ బద్యరత్నభాండాగారమువలె తెలుఁగున మీరుసంధానించుచున్న వర్ణనరత్నాకరము ప్రచారముఁ గాంచఁగలదు. కవులకు, విమర్శకులకు, విద్యార్థులకు నిదికరము సాహాయ్యకరము. కవికాలము, కావ్యశ్వాసపద్య చేర్పుట యత్యావశ్యకమే. ఇది యెంతో పరిశ్రమచేసినఁగాని కానిపని. నిర్దుష్టముగా నీగ్రంథము ముద్రితమై శీఘ్రముగాఁ బయల్వడి మాబోంట్ల కుపకరించుఁగాకయని కోరుచున్నాఁడను. అసామాన్యమయిన మీపరిశ్రమ నభినందించుచున్నాఁడను.

---

16. ప్రబంధమణిభూషణాద్యనేకసద్గ్రంథసంపాదకులు విస్మృతకవిగ్రంథపరిశోధకులు విమర్శకాగ్రేసరులునగు

మ. రా. శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు, M. A. చెన్నపట్టణము.

శ్రీమద్దాసరి లక్ష్మణస్వామిగారిచే రచింపఁబడిన వర్ణనరత్నాక

రము నచ్చటచ్చటఁ జూచినాఁడను. ఇందుదాహరింపఁబడిన పద్యములకు మూలగ్రంథముల నామములను విషయసూచికను దిలకింపఁగా వీరు బహుకాలము బహుగ్రంథములఁ జాలఁబూనికతోఁ బరీక్షించి మంచి మంచిపఠికరణములలోని యుత్కృష్టపద్యములనే యేఱియున్నారని తెలియుచున్నది. నేటికాలపుస్థితిననుసరించి బహుగ్రంథములు సాంతము గఁజదివి నానాకవుల నానావిషయముల మనోభావముల వ్యక్తులెఱుంగఁ జాలనివారికి నిక్కముగా నిట్టిగ్రంథములు నిష్ప్రయోజనములు. ఇందు దేశకాలస్థితులననుసరించి కవికాలనిర్ణయములును బద్యములు గ్రహింపఁబడిన పఠికరణములును జూపఁబడియె. కాలనిర్ణయవిషయము చాల సందిగ్ధమై యప్పటికి నపరిష్కృతమైనను గొందఱుకది రుచించుననుట నిశ్చయము. భాషయందు గ్రంథకర్తగారికిఁగల యాదరణమును నేత ద్భాషాసేవయుఁ దప్పక యెల్లరు మెచ్చుకొనుదురని నమ్ముచున్నాను.

... ...

... ...

---

17. ఆంధ్రవాల్మీకిరామాయణాద్యనేక గ్రంథకర్తలగు
మ. రా. శ్రీ ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావు
పంతులుగారు, చెన్నపురి.

మదీయగ్రంథపఠికటనమున నా కిహపరలోకముల శాశ్వతస్థానంబు గలిగించి యభినవభోజుఁడని విఖ్యాతిగడించిన · శ్రీ పిఠాపురమహారాజులవారి కాశ్రితుండును, నాకుఁ బరమమిత్రుండైన క్రొత్తపల్లి పద్మనాభశాస్త్రులవారిచే సాహిత్యాన్నప్రాశముఁ గొన్నవాఁడనునైన దాసరి లక్ష్మణస్వామిచే గర్థితంబైన వర్ణనరత్నాకరము కవితాకామినికిఁ గ్రొత్తయుంకువలు సంపాదింప సాహిత్యమకరాలయంబున దేవులాడువారికిని సాహిత్యరసాస్వాదనతత్పరులకు నుపకారకంబగుట యాప్రయత్న మత్యంతశ్లాఘ్యము.

ఉదాహృతపద్యముల కాకరములువ్రాయుట యత్యంతావశ్యకము.

కవిదేశకాలనిర్ణయము పెక్కురవిషయంబున బురదలోని కంబము. కవితాభాషాపరిణామక్రమజిజ్ఞాసువులకుఁగాక యితరుల కది యనావశ్యకము. కాలనిర్ణయమునుద్దిష్టము. కొందఱికాలమెఱుంగరాదు. ఆవిషయమున శ్రమించుట ప్రయాస మాత్రికము.

ఆధునికకవు లాంధ్రీకరించిన సంస్కృతకావ్యనాటకరత్నములు కొన్నిగలవు. ఇందలివర్ణనలు పూర్వసంస్కృతకవులవే కావున నాధునికులకృతులఁ నిరసింపఁ గారణము కానరాదు. భాషారచనయాధునికము. విషయము పురాణసమీ కావున నాంధ్రీకృతములైన ఋష్యాశ్రమకాళిదాసాదికవుల గ్రంథములనుండియు గ్రహించుటయొప్పు.

వచనములందుఁ గొన్ని యున్నతవర్ణనములు కానవచ్చుచున్నవి. వచనములనునెపమున వానినిహీనక గ్రహింపఁదగును. వర్ణనచమత్కృతి గ్రాహ్యముకాని యది వచనంబున నున్నదేమి?ద్విపదనైనదేమి?

ఈగ్రంథము కేవలాత్యంతప్రయాసకృతమనుటనిస్సంశయము. దీనికై దీర్ఘకాలము శ్రమించి యముద్రితగ్రంథములను సేకరించి పరిశీలించి పద్యరత్నములేఱి వీరియోర్పు, నేర్పరితనము శ్లాఘ్యము. ఇది బాలకవులకేగాక ప్రౌఢకవులకును భాషామార్గప్రదర్శనంబునను సూచనలయందును మిక్కిలి తోడుపడఁగలదు. వినోదపఠనమునకును దగియున్నది గావున నిది సమస్తజనులకు నాదరణీయమగు.

N.B.— వీరియభిప్రాయానుసరణమేగాక మఱికొన్ని విశేషవిషయములను శీర్షభాగమునందు దెలువరింపఁబడును.

---

18. ఆంధ్రపత్రికాధిపతులగు మ. రా. శ్రీ దేశబాంధవ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు, చెన్నపట్టణము.

మహారాజశ్రీ దాసరి లక్ష్మణకవిగా రాంధ్రలోకమునకు చిరపరిచితులు. వారు రచియించిన నాటకాదిగ్రంథములు వారిరచనా

సామర్థ్యమును తెలుపుచున్నవి. వారు చిరకాలమునుండియును చాల పరిశ్రమచేసి ఆంధ్రగ్రంథములను చదివి పరిశీలించి "వర్ణనరత్నాకరము" అనుగ్రంథమును సిద్ధముచేసిరి. ఆగ్రంథమునందు మహాకవులు రచియించిన కావ్యాదిగ్రంథములనుండి కాలానుక్రమణముగ వివిధ వర్ణనలను పరిశోధించి ప్రత్యేకశీర్షికలకిందను చేర్చిరి. ఈగ్రంథావలోకనమువలన నాంధ్రవాఙ్మయమంతయును మనోగోచరమయి సహజానందము గలుగఁగలదు. వీరేరితీసిన పద్యములన్నియును రత్నములవలె ప్రకాశించుచు మనోహరముగ నున్నవి. ఈగ్రంథము బహుగ్రంథముల సంపుటిగ నున్నది. గ్రంథమును కలిగియున్నవారందరును మహాకవుల సాంగత్యలాభమును బొందఁగలరు. ... ...

... ...

... ...

---

19. విజ్ఞానచంద్రికాగ్రంథమండలీప్రతిష్ఠాపకులు బహుగ్రంథనిర్మాతలు విజ్ఞానసర్వస్వసంపాదకులునగు

మ. రా. శ్రీ కొమర్రాజు వెంకట లక్ష్మణరావుగారు, చెన్నపట్టణము.

శ్రీయుత దాసరి లక్ష్మణకవిగా రాంధ్రులయుపయోగార్థము ఆంధ్రవాఙ్మయమునంతను పరిశోధించి కూర్చుచున్న "వర్ణనరత్నాకరము" అనుగ్రంథమును చూచి చాల సంతసించితిని. ఇట్టిపని చేయుటకు నెంతయు సహృదయతయుఁ బాండిత్యమును ఓపికయుఁ గావలయును. ఇయ్యది కవిత్వముచెప్పఁదలఁచినవారికిఁ గల్పవృక్షమువంటిదనుటకు సందేహములేదు. వాఙ్మయచరిత్రియు, ఆంధ్రకవిత్వాభివృద్ధి మెట్లయినదియుఁ దెలిసికొనఁగోరువారికిని ఈగ్రంథము ఎక్కువగా నుపయోగించుననుటకు సందేహములేదు. ఇయ్యది శీఘ్రకాలములోనే ప్రకటింపఁబడునుగాక యని కోరుచున్నాను.

---

20. శ్రీ విజయనగరమహారాజావారి కళాశాలాపండితులు
శృంగారనైషధవ్యాఖ్యాననిర్మాతలు బహుగ్రంథరచయితలునగు
బ్రహ్మశ్రీ కేతవరపు వేంకటశాస్త్రిగారు.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారు గూర్చిన వర్ణనరత్నాకర
మను గ్రంథమును జదివితిని. ఆంధ్రపబంధములనెడి మహాగహనంబు
నఁ బరిభ్రమించి మిక్కిలిగ పరిశ్రమించి మణిఖనిపదేశములవంటి యు
త్తమవర్ణనములఁ బరిశీలించి యుత్తమజాతిసద్యరత్నంబులను సంపా
దించి యొకమాలగా గూర్చి యాంధ్రభాషామతల్లి కంఠసీమ నలంక
రించి తదీయకాంతిసంతతులచే నాంధ్రభాషామతల్లికేకాక తత్పుత్రు
లగు నాంధ్రమహాజనులకుఁగూడ వింతవన్నెగల్గించిన శ్రీలక్ష్మణస్వామి
గారి పరిశ్రమకరంబు శ్లాఘనీయంబు. ఆంధ్రభాషాగ్రంథములఁ జదువ
లేకలేనివారికి మనపూర్వకవుల యుత్తమకవర్ణనామృతరససారమును
రుచిచూపించినందుల కాంధ్రు లెంతయుఁ గృతజ్ఞత చూపవలయును.
పెక్కుగ్రంథములసారమును సులభముగా చవిచూచుట కింతకంటె సు
లభసాధనము మనయాంధ్రమున నిప్పటికి లేదు. ఈగ్రంథ మాంధ్రుల
కు నాంధ్రభాషకును మిగుల నావశ్యకము.

---

21. ఆంధ్రగీర్వాణవిద్యాలయాధ్యక్షులగు
మ.రా.శ్రీ తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారు,
గోదావరీతీరము లొవ్వూరు.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారిచే సమకూర్పఁబడిన వర్ణన
రత్నాకరమును గ్రంథమును అందలిపథకమును గాంచితిని. గ్రంథము
ను చదువుటయే కష్టము. చదివినవానిలో సమానస్కంధములగు భాగ
ములను స్ఫురించుట మఱికొకకష్టము. వానినేర్చి కూర్చుట యింకను
గష్టము. వీనినన్నిటిని ఆంధ్రవాఙ్మయమునఁగల పూర్వగ్రంథముల

నెన్నిటినో పరిశోధించి అంధ్రమందుఁగల వర్ణనలను విడదీసి పోఁపులు ప్రోవులుగా నొక్కచోటఁ గనుబఱచిన లక్ష్మణస్వామిగారి ప్రయత్న మంతయు సంస్తవనీయము. ఇంగిలినవారిపాట యటుండ విమర్శకులలో కమున కీగ్రంథమువలనగలుగులాభ మపారము. వీరి మహోద్య మమునకు ఆంధ్రలోకము కృతజ్ఞులు. ఇది శీఘ్రముగ వెలువడి నిర్దుష్ట ముగ నాంధ్రలోకము గాంచుభాగ్యము సమకూరుగాకయని పరమేశ్వ రుని వేఁడుచున్నాను. ఇంకను ఆంధ్రవాఙ్మయమున కిట్టిమహోపకార మును చేయ లక్ష్మణస్వామిగారి కాయురారోగ్యములు కలుగుగాక.

---

22. సుప్రసిద్ధవిమర్శకులు సకలజనమనోరంజనాదిమనోహర ప్రబంధసంధానచతురులు నగు

మ. రా. శ్రీ నడకుదుటి వీరరాజుపంతులుగారు, విశాఖపురము.

శ్రీయుత దాసరి లక్ష్మణకవివర్య సంకలితంబగు 'వర్ణన రత్నాకర' గ్రంథమును జాలవఱకుఁ బరీక్షించితిని. ఈయన దీనివిష యమునఁ గైకొనిన పరిశ్రమము మిగుల సంస్తవనీయము; ఆశ్చర్యదా యకము. అపారమైన యభిలాషముతోఁ, గడుంగడుఁ శ్రద్ధతో నిట్టి సత్కార్యమునకుఁ బూనిన యిక్కవికి నాంధ్రులందఱును మిక్కిలియు నప్పుపడియుందురని చెప్పఁదగును. శర్కర, తైలము, పిష్టము—వీనిని వేఱుగ ననుభవించుటకంటె వాని నొకపాకమెయి నొకభాద్యముగ నొన రించి యుపయోగించుటవలన నతిశయమైనరుచి యొదవునట్లే, యీ యాగ్రంథభాగముల నప్పుడప్పుడు చదువుటవలనఁ గలిగెడు నామోద ముకంటె నందందలి రసవత్తరవర్ణనములన్నిఁ జేర్చికూర్చిన యీగ్రంథ రాజము తన్నుఁజదువు భాషాభిలాషికిఁ—భాషాభిలాషికేయనేల?—విద్యార్థికి, కవికి, పండితునకు—అందఱికిను గల్పతరువుంబోలె నతిశ యానందముం గూర్చుననుట యతిశయోక్తి గానేరదు. ఈగ్రంథము

నందలి వర్ణనములలోని పద్యములన్నియు, నాయాగ్రంథములలోని వర్ణనములలో మేలైనవియే యగునటంజేసి పాఠకులకు నిసుమంతయు విసువు జనింపనేరదు. ఏతద్వర్ణనసంగ్రహకార్యమునందు నీతఁడుచేసిన వ్యవసాయము మఱి యేయితరశాస్త్రాభ్యసనమునం దుపయోగించి యుండినను గొప్పపండితుఁడను పదవిం గైకొనియుండును. కాని యప్పాండిత్యమును గడియించుటనలనఁ గలుగు నల్పకాలస్థాయియగు, యశముకంటె నీసంకలితగ్రంథముపలనఁ బొడము సమజ్ఞయే యూచం దోర్కమగ నుండునని నిశ్చయముగఁ జెప్పవచ్చును.

ఈగ్రంథముపలన నాంధ్రలోకమున కింకొకగొప్పమేలుగలదు. అది యేదియన, ఏకవియైన, దేనింగూర్చియైన, నేదియే నొకపద్యమును రచియింపవలయునను తలంపుగొనుచో, నిందులేని కొన్నిభావమున కై యాకవి యన్వేషించునట్లు చేయుచు, వినూత్నభావములుగలపద్యము లాయాకవులచే రచియింపఁబడునట్లు చేయుచు, నాంధ్రభాషాదేవిని నవనవాలంకారశలితను జేయున ట్లీగ్రంథ మొనర్పఁగలదని హృదయపూర్వకముగఁ జెప్పుచున్నాను.

23. ఆంధ్రగీర్వాణభాషావిశారదులు కవిశల్లజులు నగు
మ. రా. శ్రీ శ్రీ వికృతమదేవవర్మగారు, విశాఖపట్టణము.

తే. గీ. ఆంధ్రసాహిత్యముకుర మ్మ ♦ నాంధ్రకవిత
యనెడిపై డివన్నెలఁ గనుఁ ♦ గొనఁ గపమ్మ
గవులకును రసికులకును ♦ గల్పకమ్మఁ
బ్రథితనన్నయరత్నాక ♦రమ్మ సుమ్మ.

---

24. కవిభూషణ, కవిరాజ, శ్రీరాజావత్సవాయి
వేంకట నీలాద్రిరాజుగారు, తుని.

ఉ. వ్యాకరణం బలంకరణ ♦ వైభవముక్ రసభావపోషణ
స్వీకరణంబు వర్ణన వి♦శేషచమత్కరణం బనంగ నా
నాకవికావ్యలోకమున ♦ నాలుగుసారములంను నిందు సు
స్వీకృతి మమ్మె నన్నయవి♦శేషచమత్కరణం బశేషముక్.

---

25. అభినవపాండవీయ, పాపపరాభవాది గ్రంథకర్తలును
శ్రీ గంపలగూడెపుఁ గుమారజమీందారుగారును నగు
శ్రీరాజా కోటగిరి వేంకట కృష్ణారావు బహద్దరుగారు,
గంపలగూడెము.

అధికశ్రమంజేసి శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారు సరుకూర్చుచున్న "వర్ణనరత్నాకరము" యొక్క సాహిత్యము వర్ణనాతీతము.

ఈయుత్కృష్టగ్రంథరాజ మాంధ్రభాషామోహామణికి మాన్న విభూషణము. విమర్శకులకీగ్రంథము కమ్మగమఁ దోడ్పడఁగలదు. ఆంధ్రశ్లోకము లన్నిటికవి కెంతయో కృతజ్ఞత జూపింపనలసి యున్నది. ఆంధ్రమహాశయు లీకవి కార్ద్రకముగఁ గూడఁ దోడ్పడి గ్రంథముదర్శనము సర్వత్రను వ్యాపింపఁ జేయగలరుగాక యని యాశింపుచున్నాను.

---

26. ఆంధ్రభారతీతీర్థపరిచానులు మ. రా. శ్రీ బుట్టా శేషగిరిరావు గారు, M. A. విజయనగరము.

మహారాజశ్రీ దాసరి లక్ష్మణస్వామిగారు సమకూర్చి పరిమరించుచున్న ,,వర్ణనరత్నాకరము" అనే తెలుగుగ్రంథములో కొన్ని భాగములు నాకు వినిపించి నాయభిప్రాయము కోరినారు. ఆంధ్రకావ్యమహోదధినుండి యేరిన జాతిరత్నము లీవర్ణనలు. ఇవి పలువిధములై ఆంధ్రకవితాచరితపరిణామమును సూచించును. ఈవర్ణనలుగల యసలుకావ్యములు శృంగారప్రధానములగు ప్రబంధములు. ఈప్రబంధములు పాడినపాటనే పాడుచుండుటచేత నేమో మనుచరితలు, వసుచరితలు, కళాపూర్ణోదయములవంటివి మాతల్లిము పరిచారములో నుంచి మిగిలినవాటిని ,, పోర్యిన్యిడవలయు" నని కొందరు మహానీయులందురు. గాని ఆంధ్రదేశమందలి దేవాలయకట్టడములనలె ఈకావ్యములుకూడా ఏకఫక్కిగా నున్నప్పటికిని సమాదరణీయములును, హృదయాకర్షకములును, అగు చిత్రికల్పనలతో భాసిల్లునై పుణ్యమునందు ప్రత్యేకతను చూపుచున్నవి. ఈసంగతి యీకూర్పులో విశదము కాగలదు.

పలువురు పండితులిదివరకే చెప్పియున్న ట్లీగ్రంథము కవులకు, విద్యార్థులకు విమర్శకులకు సాహిత్యపరులకును అత్యంతోపయోగకరము కాగలదు. ఈసంఘటనపట్ల మిత్రము చాలాప్రశంసనీయము.

---

27. రావుసాహేబ్ గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు B. A. పర్లాకిమిడి.

మీరు ప్రకటించు ,,వర్ణనరత్నాకరము" మొదటి రెండుభాగములు చూచినాను. ఇది సుభాషితరత్నభాండాగారమువలెనే అనేకవిధములుగా ఆంధ్రులకు ఉపయోగం కాగలదని నానమ్మకం.

ఇందులో అముద్రితగ్రంథములనుండికూడా పద్యము లెత్తిప్రకటించినారు. తాళపత్రగ్రంథములు సులభముగా దొరకనివారికి

ఈపద్యములు చదవగానే ఆగ్రంథముల గురించి కొంతవరకు తెలుసు కొనులకు అవకాశము కలుగుతుంది. ఆంధ్రసారస్వతములో ఉన్న వర్ణనరత్నము లన్నిటిని సంగ్రహించి ఆంధ్రులకు మీరందజేసినారు. ఈపని ఎంతకష్టమైనదో అనేక గ్రంథములు పరిశీలిస్తూఉన్న వారికి బోధపడుతుంది. మీపరిశ్రమలవల్ల ఆంధ్రుల కెంతో మేలు కలుగవచ్చునని నానమ్మకం.

---

28. శతావధానులును శ్రీతిరుపతివేంకటకవులలో నొకరునగు బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు, కడియము.

శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారు తాము పర్యత్నపూర్వకముగ బహుగ్రంథములనుండి సంగ్రహించి రచించి ముద్రింపించుచున్న "వర్ణనరత్నాకరగ్రంథము" నాకుఁ జూపిరి. స్థాలీపులాకన్యాయమునఁ జదివి చూచితిని. ఈపుస్తకము తెలుఁగుబాసలోఁ బొండిత్యము సంపాదించుకోఁగోరు భాషావిద్యార్థులకుఁ గవులకు, విమర్శకులకు సత్యంతోపకారకంబని యిదివఱకు సభిప్రాయము లొసఁగిన పండితుల యభిప్రాయముల యందలి సంగతులతో నేను గూడ నేకీభవించుచున్నాను.

---

29. మహోపన్యాసకులును, విమర్శకులు నగు బ్రహ్మశ్రీ కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు, కాకినాడ.

శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారు విరచించిన "వర్ణనరత్నాకర" మనుగ్రంథరాజము నక్కడక్కడ వినియున్నాను. ఇది యాంధ్ర సారస్వతమున కమూల్యాలంకారముగ నుండుననులకు సేవిధమను సందియము లేదు. ఇయ్యది కవులకు, విమర్శకులకు, చరిత్రప్రియులకు భాషాభిమానులకు మిగుల సాహాయ్యకారిగా నుండుటయే గాక పాఠకజనులకుఁ గూడ నానందదాయకమ్మును, వివేకప్రదమ్మును నై యుల రారుచుండును. ఈయుద్గ్రంథమును విరచించుటకై గ్రంథకర్తగారు తీసికొనినశ్రమ కసుంగము శ్లాఘనీయము. సారస్వతవిషయములను స

ధ్వనివిశేషములును గల యిట్టి యుద్గ్రంథము లిదివఱ కాంధ్రమున లేమి. నేటి కాకొఱత తీరినదని చెప్పుట కెంతయు సంతసముగ నున్నది.

---

30. మ. రా. శ్రీ పప్పు మల్లికార్జునరావు గారు B. A. డిప్యూటీ తహశీల్దారు, పిఠాపురం.

శ్రీయుత దానరిలక్ష్మణస్వామిగారిచే నమకూర్చఁబడిన "వర్ణన రత్నాకరము"ను తిలకించినాఁడ. అయ్యది భూషాయోష కొక యమూల్యభూషణంబనుటకు సందియము లేదు. పూర్వకవు లాదఱు సభ చేసియుండి యొక్కొక్క విషయము పోటాపోటిగ వర్ణించుచున్నట్లు చదువరుల కీగ్రంథరాజము చదువుపట్ల స్ఫురింపఁజేయును. ఇది క్రొత్త వారికి నాంధ్రగ్రంథములయెడ నభిరుచి జనింపఁ జేయుచుఁ గవులకును, వ్యాఖ్యాతలకును బరమప్రయోజనకారిగా నుండుననుట నిర్వివాదాంశము. మఱియు వర్ణనలు కాలక్రమము ననుసరించియే యున్నాటింపఁబడుటచేత మనపూర్వులొక్కొక్కవిషయమెట్లు పెంపు చెందె క్రమముగా వర్ణించినదియుఁ దెలిసికొనుట కవకాశము గలుగుచున్నది. ఇట్లు వ్రాయుట చాల దుర్ఘటమగు విషయమనుటలో భిన్నాభిప్రాయ ముండదు. ఎన్నియోరోజులు శ్రమపడి యెన్నియో గ్రంథములు పరిశీలించి హృద్యమగు వర్ణనలయందు సద్రుచి కలిగియుండి వాని నొక్కచోఁ బ్రదర్శింపఁ గలిగిన యీ గ్రంథకర్తగా రాంధ్రసాహిత్యకోకమునకు మహోపకారము గావించి వారికృతజ్ఞతకు శాశ్వతముగాఁ బాత్రులై యున్నారు.

పూర్వగ్రంథాభిమానము వడలుచున్న యీకాలములో సారవంతములుకాని స్వతంత్రకల్పనాగ్రంథములకంటెఁ బాటుపడి రచించెడి యిట్టి గ్రంథములే భాషకు పెక్కుమంగు లుపకారము చేయునని నాయభిప్రాయము. ఇట్టి వింకను విరచించుటకు దేవుఁడీగ్రంథకర్త గారి కాయురారోగ్యైశ్వర్యాభివృద్ధు లొసంగుఁగాత.

శ్రీపిఠాపురంహైస్కూలుపండితులు

బ్రహ్మశ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు.

శ్రీయుతులగు దాసరి లక్ష్మణస్వామిగారిచేఁ గూర్పఁబడిన "వర్ణనరత్నాకరము"ను స్థాలీపులాకన్యాయముగాఁ జదివితిని. ఆంధ్ర మహాకవుల యల్లిక జిగిబిగువులు ముద్దుపల్కులు పదగుంభనములు నొక్కయెడఁగూర్చిన పరిపరిశ్రమ మతిశ్లాఘనీయము. వర్ణనరత్నాకరముఁ జదివినచో వర్ణనవిషయమునఁ జదువరుల కన్యగ్రంథపఠన మనవసరమనియు వర్ణనరత్నాకరముఁ జదువనిచో నన్యగ్రంథపఠనపరిశ్రమము వ్యర్థమనియుఁ దలఁతును. భవిష్యత్తున నీగ్రంథరాజ మాంధ్రవిశ్వవిద్యాలయపాఠ్యగ్రంథములలో నగ్రగణ్యమగుగాతమనియు లక్ష్మణస్వామిగారి కిఁకొంచికమగు పరిశోధనాశక్తి యలవడుఁగాక యనియు దేవదేవుని వేఁడుచున్నాను.

శ్రీదాట్ల సీతారామరాజుగారు, జొన్నవల.

ఉ ఎన్నిక కెక్కుపద్యము ల నేకము గూర్చి వర్ణనాబ్ధి వి
ద్వన్నికరంబు గన్గొని సె బా సనున ట్లొనరించి తెంతయే
ని న్నిను మెచ్చఁగా వలతె నీబుణ మీఁగఁగలేరు పాఠకుల్
సన్నుతిఁ గాంచు నీయశ మ జస్రము దాసరి లక్ష్మణాహ్వయా.

* * * * * *

క. పురుషార్థంబులు నాలుగు
కరతలధాత్రియును భోలె ఘటియిల్లును నీ
వరవర్ణనరత్నాకర
మురుతరభక్తిం బఠించు డొకొగ్యుల కెల్లన్.

కృతజ్ఞత.

నే నీవర్ణనరత్నాకరము సమకూర్చుట కుద్యమించి సుమారు పదునాల్గువత్సరములు కావచ్చినవి. పదునొకండవశతాబ్దిమొద లిరువదియవశతాబ్దివఱకుఁ గల కవీంద్రవిరచితము లగుముద్రితాముద్రిత ప్రబంధము లత్యంతప్రయత్నమున సంపాదించి యందలివర్ణనాంశము లంగల పద్యరత్నంబుల నాసేర్చుకొలందియును, కవితావిమర్శనాని కపాయమాణులయిన సహాయసుధీమణుల మనీషావిశేషంబునను సం ఘటించుచు నిప్పటి కొక్కదరిఁ జేర్చినాఁడను.

ఇందు నేకాభిప్రాయముతోనుండు పలుపురకవుల పద్యము లందు ప్రాయికముగా భావభేదంబు ననుసరించి వర్ణనాంతరములం గై కొంటిని. బ్రహ్మశ్రీ జయంతి రామయ్యపంతులుగారి యభిప్రాయ ము ననుసరించి కవికాలక్రమమును, మ. రా. శ్రీ కట్టమంచి రామ లింగారెడ్డిగారు సూచించిన విధముగ నాశ్వాసాదికసంఖ్యయును సాధ్య మయినంతవఱకు నిరూపించితిని. కవుల కాలనిర్ణయాదికము రావు బహద్దరు కందుకూరి వీరేశలింగముపంతులుగారి యాంధ్రకవులచరిత్ర మునం దున్నంతవఱకుఁ దదనుసరణంబునను, తదితరకవుల కాల మిత రాధారములవలనను గావించితిని. తక్కుంగల కొందఱకవుల కాలము దృఢముగ నిశ్చయింపఁదగిన యాధారములు లభింపలేదు. అలభ్యము లగు సధర్వణభారతము మున్నగు నయిదారుగ్రంథములయందలి పద్య ములను శ్రీకందుకూరి వీరేశలింగముపంతులుగారి యాంధ్రకవులచరి త్రనుండియే గ్రహించితిని. కొందఱ యభిప్రాయానుసారము వర్తమా నకవుల ప్రబంధములనుండికూడఁ గొన్నివర్ణనము లేర్చి కూర్పఁదలంచి తిని. కాని ప్రాచీనకవిపుంగవులపద్యముల వేలకు మీఱియుండి యనేక

ములు తగ్గింపవలసివచ్చినందున నట్టిది యెదవభాగముగా ననుసంధింప నెంచితిని. కొందఱు ప్రబోధంబుననుసరించి రసభేదంబులును ప్రకీర్ణ భాగంబునఁ గొన్ని విశేషంబులును నవకాశమునుబట్టి చేర్చితిని.

అనేక కవిబ్రహ్మలచే సృష్టింపఁబడిన మహాకావ్యప్రపంచమంత యు నవలోకించి నిర్వచించు శ్రొంతటివారికిని సాధ్యముకాదు. కావున మందధీయుతుఁడనగు నాయందుఁ దోషము నుండదని వాక్రొనఁజాలను. ప్రబంధమందైన నుత్తమజాతిపద్యరత్నంబులు ప్రమాదవశమునఁ గోచరింపనివి కొన్ని మిగిలియుండవచ్చును. మఱియు నా కలభ్యములగు పుస్తకములింక ననేకములు మిగిలియుండవనికూడ నేఁ జెప్పఁ సాహసింపను. ఇంకను మాఱుమూలలనుండు గ్రంథముల సేకరింపఁ దలంపుగలిగియున్నను సుకూరు నాలుగేండ్లకుఁ బూర్వమునుండియే సాహితులును నభిప్రాయప్రదాతలును దీనిముద్రింపించుటకై పలుమఱు ప్రేరేపించుచుండుటంబట్టి యిప్పుడ యీగ్రంథ మాంధ్రలోకమునకు సమర్పింప సాహసించినందులకు మన్నించి లోపములఱుమిపఁ బండితుల వేఁడికొనుచున్నాఁడను

ప్రభూత్తముఁ డాంధ్రదేశంబున భాషామతల్లి కూఁతకఁ బ్రియమై సర్వవిధంబుల శ్లాఘ్యతనొంది వర్ధనూనుఁ డగుచున్న వాఁడో యా పీఠపురాధీశ్వరుని ప్రాపుఁజేరియున్న వాఁడ నగుటఁజేసి యేత న్మాత్రము భాషాసేన యొనర్పఁగలిగినందులకు బ్రహ్మానంద మొందుచు శ్రీ మహారాజావారికిని మఱియు నీగ్రంథసంఘటనంబున ననేకవిధములఁ దోడ్పడిన సహృదయులకందఱకును సాష్టాంగనమస్కృతులాచరించుచుఁ గృతజ్ఞుఁడ నగుచున్నాఁడను

గ్రంథకర్త.



3, 4 భాగములు (600 పుటలు) ఫెదర్ వెయిట్

కాగితములపై

ముద్రింపబడుచున్నవి.

గ్రంథాదిపర్ణాళిక.

గ్రంథములనామములు.	గ్రంథకర్తలనామములు.	శతాబ్ది
అచ్చతెలుఁగురామాయణము	కూచిమంచి తిమ్మకవి [ర్యులు	17
అచలాత్మజాపరిణయము	తిరుమలబుక్కపట్టణవేంకటాచా	18
అనిరుద్ధచరిత్రము	కనుపర్తి అబ్బయామాత్యుఁడు	18
ఆధ్యాత్మరామాయణము	కాణాద పెద్దనసోమయాజి	17
ఆప్పకవీయము	కాకునూరి అప్పకవి	17
ఆభాగ్యోపాఖ్యానము	కందుకూరి వీరేశలింగకవి	20
ఆష్టమహిషీకళ్యాణము	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు	16
ఆహాల్యాసంక్రందనీయము	సముఖ వేంకటకృష్ణప్పనాయఁ	18
ఆసంజసుంఁడీచానుర్వివిలాస	బసవరాజు నాగేంద్రికవి [ము	18
ఆముక్తమాల్యద [ము	కృష్ణదేవరాయలు	15
ఇందుమతీపరిణయము	తుమాగధూర్జటి	16
ఇందుమతీపరిణయము	మతుకుమల్లి నృసింహకవి	19
ఉత్తరహరివంశము	నాచన సోమనాథుఁడు	14
ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము	తక్కెళ్ళపాటి లింగన	18
ఉత్తరరామాయణము	కంకంటి పాపరాజు	18
ఉద్భటారాధ్యచరిత్రము	తెనాలి రామకృష్ణకవి	16
ఉషాకళ్యాణము	కైపమాయణకవి	18
ఒడయసంబివిలాసము	అజ్జరపు పేరయకవి	18
ఓఘవతీపరిణయము	అక్కినేపల్లి నృసింహకవి	18
కకుత్స్థవిజయము	మల్లి అనంతభూపాలుఁడు	16
కళావిలాసము	సన్నెచోడదేవకవి	12
కళాపూర్ణోదయము	పింగళి సూరన్న	16

కవికర్ణరసాయనము	సంకుసాల నృసింహకవి	16
కవిరాజమనోరంజనము	కనుపర్తి అబ్బయామాత్యుడు	18
కవిజనరంజనము	అడిదము సూరకవి	18
కవిచకోరచంద్రోదయము	అల్లమరాజు రామకృష్ణకవి	19
కవిజనచకోరచంద్రోదయము	నారపరాజు కాంతకవి	19
కార్తికమాహాత్మ్యము	కుందుర్తి వేంకటాచలకవి	18
కార్తికమాసమాహాత్మ్యము	మండపాక కామేశ్వరకవి	19
కాళహస్తిమాహాత్మ్యము	భూగ్జటికవి	16
కాళిందీపరిణయము	శొంఠి భద్రాద్రిరామకవి	19
కావ్యాలంకారచూడామణి	విస్సకోట పెద్దన్న	14
కాశీఖండము	శ్రీనాథకవి	14
కిరాతార్జునీయము	గోపాలునిసింగయ్య	18
కుచేలోపాఖ్యానము	గట్టుపల్లిభుపు	18
కుబ్జాకృష్ణవిలాసము	అక్కినప్రగడ హరిదాసు	18
కుమారనృసింహము	కొక్కొండ వేంకటరత్నశర్మ	19
కుమారసంభవము	నన్నెచోడ దేవకవి [కుడు	12
కువలయాశ్వచరిత్రము	నవరము చిననారాయణనాయ	16
కృష్ణకళ్యాణము	అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి	19
కృష్ణభూపాలీయము	చందకవి	19
కృష్ణరాయవిజయము	కుమారధూర్జటి	16
కృష్ణజన్మఖండము	గోపీనాథ వేంకటకవి [ధాని	19
కృష్ణార్జునసంవాదము	వెలిచెరుకుల వేంకటరామప్ప	19
కృష్ణార్జునచరిత్రము	మంత్రిప్రెగడసూర్యప్రకాశకవి	19
కృష్ణామాహాత్మ్యము	తాతంభట్టగురుమూర్తిశాస్త్రి	19
కృష్ణాభ్యుదయము	మండపాక పార్వతీశ్వరకవి	19
కేయూరబాహుచరిత్రము	మంచనకవి	13
కొక్కోకము	ఎఱ్ఱనకవి	16
కౌసల్యాపరిణయము	శ్రీపాద వేంకటాచలకవి	19

క్రీడాభిరామము	వల్లభరాయకవి	15
గణోదయము	చిలకమర్తి నారాయణకవి	19
గయోపాఖ్యానము	రామనామాత్యుఁడు	18
గాధేయోపాఖ్యానము	అనంతనార్యుఁడు	18
గంగాగౌరీవిలాసము	వీరనార్యుఁడు	17
ఘటికాచలమాహాత్మ్యము	తెనాలి రామకృష్ణకవి	16
చంద్రభానుచరిత్రము	తరిగొప్పుల మల్లనమంత్రి	16
చంద్రరేఖావిలాపము	కూచిమంచి జగ్గకవి	16
చంద్రిదేవోపాఖ్యానము	భూళిపాళ కృష్ణకవి	...
చంద్రాంగదచరిత్రము	పైడిమర్తి వేంకటపతి	17
చంద్రికాపరిణయము	సురభిమాధవరాయపభువు	18
చంపూరామాయణము	ఋగ్వేదకవి వేంకటాచలకవి	17
చమత్కారమంజరి	సింహాద్రి వేంకటాచార్యుఁడు	17
చారుచర్య	మంత్రి యప్పన్న	13
చారుచంద్రోదయము	చెన్నమరాజు చెన్నమరాజు	16
చిత్రభారతము	చరిగొండ ధర్మన్న	16
చిత్రసీమ	శొంఠి భద్రాద్రిరామకవి	19
చెన్నపురీవిలాసము	మతుకుమల్లి నృసింహకవి	19
గీ. గంట లొడ్డాణ మందియల్ ♦ గజ్జలంద, మైనమ్రోలులు పిల్లెంక్లు♦నాదిగాఁగ
దొడవులెల్లను మైనిండఁ ♦ దొడిగిచర్ప,ణమునఁ దననీడఁజూచియూ♦నండమొంది.

శకుంతలాపరిణయము, ష. వేం. ఆ 3.

ద్విపద. ఘనమించుమొత్యాల♦పాపటబొట్టు, పొజులకమ్మలు ♦ పల్లేరుపూలు
రాజిల్లురత్నాల♦రాగిడినెట్టి, కెంపులముక్కర ♦ గిలకసగంబు
సొంపుతోప్రజాల ♦ జోడుహారములు, బంగారుపట్టెడ ♦ బన్నసరములు
రంగుపచ్చలయుంగ♦రంబులుమొయ్య, నబ్బురంబయ్యండి♦మొచిలక్కతాళి
గుబ్బచన్నులమీఁద ♦ గునిసియాడఁగ, సందిటితొయతుల్ ♦ జరలుమూఁగాడ
గందుబొల్లనిసైడి ♦ కంకణంబులును, ఘంటల మొలనూలు ♦ కాళ్గజ్జెలును
దంటమ్రోలులవింత ♦ దఱుకొత్తుచుండ,... 2691

సారంగధరచరిత్రము, శం౦భు. ఆ 1.

—♦ ధాన్యాదులు. ♦—

సీ.సమాలిక. బంగారుతీగెలు ♦ గంగాజలమ్ములు, మస్తూరినిగరాలు ♦ కటకసరులు
నిప్పపూరాజనా ♦ లేనుంగుకొమ్మలు, మ్రోల్లెశిగంగులు ♦ మదనగంధు
లేలికరాజనా ♦ లీశ్వరప్రియములు, రావిపూరాజనాల్ ♦ రత్నసరులు
కుసుమపూరాజనా ♦ లుత్తిబల్లుత్తులు, కస్తూరిపట్టెలు ♦ గంధసరులు
మందిగండ్లలు నాగ♦మల్లెలు తీఁగెమ,ల్లెలు కృష్ణనీలాలు ♦ చెలువడాలు
మన్మథబాణాలు ♦ మరువంపుమొలకలు, సన్నమణింగెలు ♦ జున్నుగ్రాలు
పొన్నశీరాజనా ♦ ల్పునుఁగురాజనములు, ముద్దుపాఁలారళ్లు ♦ ముత్తుసరులు
సన్ననూదులు పచ్చ♦గన్నేరు గోదండ, రామము ల్కేసర్లు ♦ రాయసర్లు

చందర్వంకలు జీని♦సరులు కాంభోజాలు, వంగాకు బొడములు ♦ పొంగుఁబొర్రిలు
జిలకఱ రాజనా ♦ ల్చింతపువ్వులు గోరు,రాజనా ల్బాదపోర్రి ♦ రాజనాలు
రామబాణాలు చి♦క్కాములు వెన్నము,స్లలు జిల్క బుడములు ♦ దాసువాలు
గొబ్బికాయలు జలు♦గుత్తులు పాలమీఁగడలు శ్రీరంగాలు ♦ కామదార్లు
ఱెక్కపాలలు కాకి♦ఱెక్కలు పుస్పమం,జరులు సీతాభోగ♦సరులు గౌరి
కుంకుమల్ రణపెండ్లి♦కొడుకులు పిచ్చుక, గోళ్ళుప్రయాగలు ♦ గొజ్జుఁబాలు
గరుడసరు ల్పోతు♦గంటరాజనములు, మోఁదుగతొడిమలు ♦ ముదుకసరులు
పచ్చసరుల్ రెడ్డి♦పాలవంకెలు నుఖ, భోగులు పచ్చక♦ర్పూరనరులు
నిప్పరు ల్లెబ్బస ♦ ల్నీరుకావులు గాజు, కప్పెర ల్కురువడా ♦ ల్కుంతసరులు
సాలంక లలుగురా♦జనములు సంథాపు, లవసరదార్లుమో♦హనపుసరులు
మణిసరు ల్మసరులు ♦ మంకెన ల్పగడంపు, తీఁగెలు మడిప్రాలు ♦ దేవసరులు
లత్తుకబొత్తులు ♦ లక్ష్మీమనోహరా, ల్బారతీసేసలు ♦ బొహుపురులు
వజ్రపుఁదళుకులు ♦ వాసనరాజనా, ల్జన్వాజివంకెలు ♦ గవ్వసరులు
సంపంగిపూపడ్లు ♦ జాజిరాజనములు, గంబుగరరాజనా ♦ ల్కుస్సెసరులు
తమ్మిపూరాజనా ♦ లమ్మిడుకొణిగెలు, జేనువముక్కలు ♦ చిలుకముక్కు
లేదుకప్పులు వంకె ♦ లీనుకరాజనములు, పులిగోర్లసంకెలు ♦ బొగడసరులు

గీ. జిలితొగలరాజనమ్మ్రలు ♦ నలవరులును, దెల్లనల్లచెన్నంగులు ♦ దివస్రరులు
నాది యగుపేర్లగలుగువ♦డ్డతనియింట,నుండుశతకోటిపుట్టులా♦కొక్కదినును.

హంసవింశతి, ఆ 5 పద్య 128.

సీ. శ్రీరామవంకియుఁ ♦ జిటిబలుగుత్తియు, శ్రీకేసరియు శక్తి ♦ శ్రీదరంబు
నీశ్వరప్రీతియు ♦ నేనుఁగుకొమ్మును, బోడసంపంగియు ♦ నోడసరియుఁ
గస్తూరినికరంబు ♦ గర్పూరభోగియు, కావలీకాంభోది ♦ కనకగిరియు
దేవాన్న మెలిమియు ♦ దేవడన్నియకొప్పై, నీరుచంచలియు శృం♦గారభోగి

గీ. వంశీప్రాసంగిసంపంగి ♦ వారణాశి, కామధేనువునాశేళి ♦ గందర్వగోళి
వెదురుమలయంబుబుడమయు♦ష్టెలుపడంబు, రాచమెచ్చునములుపంకి♦రాజనములు.

శ్లో. సెనిగెయు గోధూమంబును, మిన్నుములు ముద్గంబు కంది♦మెంతియు మిరియం
బనుములు మెఱలగ నస్యమ్ఁ, గొనగొని శిక్షకరుణకొండ♦కోటులుపండున్.

వైశ్యపురాణము, ఆ 5.

వృత్తదోహదము.

సీ. నీరెత్తువేళల ♦ నీరెత్తు బోదుపో,దునకుఁ గాలువలు పాం♦దుగ నమర్చి
తీవ్వాటంబులతఁ♦ దీవ్వాటంబులవెట్టుఁ, దగునట్లుకట్టుగు♦ట్టలి గడించి
యెరువుఁ జల్లెడువేళ ♦ నెరువుఁ జల్లుగ తొభి, మానుఁడై గంపలఁ♦దాన తెచ్చి
యంట్లొత్తుపదనున ♦ నంట్లొత్తు సెలమిఁగా,న్పించులేఁగొమ్మలు ♦ వంచివంచి

గీ. నాఁడుపోయుంగవలయుచో♦నాఁడుపోయుఁ,గొమ్మనాటంగఁదగునెడఁ♦గొమ్మనాఁటు
నొకటివినువక యంతకం♦తకును హెచ్చు,హాళితోడను శాలీయుఁ♦డవిరతంబు.2895

లఘుగర్భితం.

అంగపరిఖేదము నె♦ఱుంగ కతఁ డేగతిఁ గ♦డంగి తులసీపనముఁ♦జెంగలువలుం గే
దంగులును జంపకము♦లుం గురువకంబులు ల♦వంగములుజాదులును♦లంగతతులుంగో
జ్జంగులునుమల్లెలును♦రంగములుఁబాటలము♦లుంగదళికాచయముఁ♦దుంగతతులున్ నా
రంగములునాదిగధ♦రంగలగునట్టిహృద♦యంగమబహుదుర్గమకు♦డుంగములఁబెంచెన్

సీ. తోరంపుఁజనుదోయి ♦ తుర్లిన్తల నిడంగఁ, దగుచోట్లుగుద్దంటఁ♦దర్విలర్విల్వి
వేఁగ్గ నపిఱుఁదుబ♦ల్విడిఁజలింపంగను, వడినిట్టునట్టును ♦ నడచి నడచి
యడుసుతుంపుచెక్కు♦టప్పంబులనుబర్వ, మళ్ళకుమడవలు ♦ మార్చిమార్చి
నడుములేదీవియా ♦ నకనకల్ గుడువ నిం,పునఁ దగు మోఁపులు ♦ మోసిమోసి

గీ. చిఱుచెమటఁజేర్చువింతక్రొ♦మ్మెఱుఁగుతోడఁ, గొమయమేనొప్పసారెకుఁ♦గొప్పపడల
నేమిటికిసైన దామున్న ♦ యేఁగియేఁగి, యెల్లపనులునొనర్చెనిం♦పెసకమెసఁగ.

కళాపూర్ణోదయము, ఆ 4 పద్య 78, 78, 98.

వృక్షజాతులు.

సీసమాలిక. రావి మామిడి కొండ♦రావి మేడియు బ్రహ్మ,మేడియు జీడిమా♦మిడియుఁ జింత
పులిచింత మోదుగు♦ములుమోదుగును వెల్ల, పుల్లవెలగ వెట్టి♦బిల్ల చిల్ల
బూరుగ కలుగొట్టు ♦ భూతపాపిరి కుక్క, బూరుగ చిటిగొట్టి ♦ భూతనెరిద
నేరేడు మఱి యల్ల♦నేరెడు పాపిరి, తడగూబ తడచేఁకు ♦ కడపబట్ట
కడపకొడిసె పాల♦కొడి సెట్టిలొద్దుగు, చిటుచేకు లొద్దుగు ♦ జీడిపాల
కలుజువ్వి వావిలి ♦ గండువావిలి యేరు, మద్ది మద్దియును నే♦లొద్దియొద్ది
తెల్లకాఁచనము తుం♦బిల మెట్టకాంచన, ముప్పి తెల్లుప్పి నీ♦రుప్పి యిప్ప

తొండ్రిచందన మేపి ♦ దాసావ మొట్టిచా,సానము బందుగ ♦ జారజేన
మట్టివిరికి తొండ్లి ♦ మట్టుతూ కిచ్చెడ, పెద్దవిరిగి వక్కి ♦ గద్దనెల్లి
కాకితూ కందుగు♦కానుగు వరగోఁగు, గోఁగుబొట్టుకచిక్కి! ♦ గోఁగుకొండ
గోఁగుపొగడములు ♦ గోరంటలును బెద్ద, వెలగ సుంకేసరి ♦ వెట్టిచిక్కి
నారుప నురపొన్న ♦ నారిజమును బొన్న, నెల్లి మూలుగబిల్లు ♦ నెమలియడుగు
కొరిజగుమ్ముడు రేఁగు ♦ గొరమి సంపఁగికొండ, సంపెంగ మాచేడు♦సరళదేవ
దారు గుమ్ముడు మోవి ♦ తపసియుఁ గుమ్మర, పోల్కగుగ్గిలమెట్టి♦పోల్క వేగి
దేవదా రుసిరికె ♦ తిలకము తెల్లన, గిరి బేఁప కరిబేఁప ♦ తురక బేఁప
వేరుపనస గుత్తి ♦ వెట్టివారువ రేల, పనస కరకకొమ్మి ♦ పలుక రేణి
బండచింతయు నల్ల♦బలును సురభి టీకి, రేని కూకుడు నెమ్మి ♦ పేరింఖణమ్ము
భూతాంకుశ మశోక ♦ భూర్జపత్రిమ్ములు, బోళము మంకెన♦పులినుగంగ
రేగు తక్కిలి ములు♦వేగి భూశర్కర, మొక్కసకొక్కస ♦ మొల్లమ్రాను
హనుమంతబీర మంకెన గిరికర్ణిక, నెఱమల్లె కొండము♦క్కిడియుఁ గోల
ముక్కుదాడిమి బీర ♦ మొగలింగ గోదాడు, నేదాడు, ఖర్జూర ♦ మీఁత నేల
తాడి బగిస పోఁక ♦ తాడు కొబ్బెరచెట్టు, పెద్దమాను పతంగి ♦ బెండగలుగు

గీ. కణుదు రియకుడు కాలుగ ♦ కాన్న సన్న, విరిగి సోమింద గున్నంగి ♦ దిరిసెనంబు
మొదలుగాఁ గల్గు బహువిధ♦భూరుహములు, నిండియుండెడుకానల♦పిండులరసి.

మాంసవింశతి, ఆ 4 పద్య 11.

ద్విపద. చందనఖర్జూర ♦ జంబుజంబీర, మందారబూరుగ ♦ మహిసాలతరులు
మద్దిపాలయుకొడ్డి ♦ మాచేడునెలగ, బొద్దిపామరజమ్మి♦పులిమేడి మేడి
పాడిగి పెన్తంగేడు ♦ భూతాంకుశంబు, కడిగిచింతయుకల♦గట్టురంగారు
అరటికొమ్మరయు పన్న ♦ యల్లసేరేడు, కరకయు వెలగయుఁ ♦ గానుగు తాడి
మట్టి జువ్వియు నెమ్మి ♦ మామిడి జీడి, బలొరక్కసియు రేగు♦పాలగోరంట
మోదుగకలబువ్వ ♦ మొగిలిసంపెంగ, గేడంగియును నారి♦కేళవారిజము
దేవదారుపు కలి ♦ దేవకాంచనము, వావిరిలేలము♦ప్వంచుపంచాది
పొటుపురు వుసిరిక ♦ పోకనారింజ, కడుపురుగుమ్మడి ♦ కస్తూరితుమ్మ
చిరుమారుబూరుగు ♦ చిల్లపెన్నంగి, కోడిసెముష్టియుగొండ ♦ గోఁగువాక్కలివె
బలునుములో మోదుగ ♦ పచ్చారెయగారె, పలివంత్రములుచంద ♦ వాడుగన్నేరు
నలరుమ్మపొగడపు♦న్నాగవృక్షములు, ... 2699

భారంగధరచరిత్రము, శంభు, ఆ 2.

—♦ చిఱుచెట్లు. ♦—

సీ.సమాలిక. జిల్లేడు వెంపలి ♦ జిడ్డునెంపలి పైఁడి, తంగేడు తంగేడి ♦ తగిడి ముస్తె
ములువెంపలి ములుస్తె ♦ గలిజేరు గుంటగ,లైరును దంతిబం♦దారి నేల
తంగేడు మెట్ట బం♦దారి దుండుగ బ్రహ్మ్మ, దండి భూతులసెట్టి♦దొండి చల్ల
పిల్లిమాడుపు చార ♦ పిల్లఱ్ఱు చిత్రమూ,లము నల్లతీఁగె కో♦లాకుపొన్న
ముయ్యాకు పొన్నయు ♦ మొగబీఱు తుత్తెర, బంకదుత్తెర హంస♦పాది గంటె
కాము జిలుగు మెట్ట♦దామర నెట్టిసె,నగ జంబిరము కాచి ♦ నల్లకాచి
శ్రీతులసియు సంబ♦రేణు నేలుసిరి కీ,శ్వరి నేలవే మూటి ♦ చల్లగడ్డ
సహదేవి జుట్టుప ♦ చలిపిండి చిటిముటి, పెన్నేరు విషబొద్ది♦పిండి దొండ
నెనుటాయి గొలిమిడి ♦ నీరుబచ్చలి ప్రబ్బి, వేసు గన్నేరాడు ♦ బీఱు నేతి
బీఱు పేరా ముట్టి ♦ పీచరములు గొలి,మిడి చేదుపొట్ల యు♦మ్మెత్త తిప్ప
తీఁగె విష్ణుకాంత♦తీఁ డెల్లిచిత్రమూ,లము దొండతీఁగెము♦ల్లంగి గొల్ల
జీడెద్దు మట్టేకు ♦ చేగొడ్డ చంద్రకాం, తెల్లనియబ్బెంద ♦ యెఱ్ఱతుమ్మి
కుప్పి సూర్యకాంత ♦ ముప్పడు నరవండు, గాడిదెకడపర ♦ కన్నెకొమర
నల్లగెంచెనపూలి ♦ తెల్లగెంచెన తూత్త, రేణు గుబ్బిరి సంబ♦రేణు బండి
గురిగింజ గురివింద ♦ తురతపత్తియుఁ బత్తి, తలదిడ చబ్బంద ♦ నులియఁచీక
వెలగ విషమదారి ♦ వెట్టికుంచెన మంచి, కుంచెన కలబంద ♦ గువ్వగుత్తి
మా మెనయును నేల♦మా మెన యటకమా,మిడి దూల గోవెల ♦ మేఁకమేయు

గీ. చాకు నల్లేరు నులిజెము ♦ డాకుఁజెముడు, నేలతుటకకసిందెయుఁ ♦ గోలచెముడు ♦
బొంతచెముడుల్లియునుసదా♦ముప్పి మొదలు,గాఁగలుగునట్టిచిఱుచెట్లఁ♦గాఁచియంత.

హంసవింశతి, ఆ 4 పద్య 10.

—♦ కాయగూరలు. ♦—

గీ. దొండకాయములుకకాయ ♦ తొట్లకాయ, జంబికాయయు నెట్టుల♦సందకాయ
వెలయునుస్తెకాయయు రాము♦లుకకాయ, మేడికాయకాచరకాయ♦గూడనింక.

సీ. రామగుమ్మడి యోబ♦రాజుగుమ్మడి చార,గుమ్మడి బూడిదె♦గుమ్మడులును
గిండిసొఱయు దీఁగె ♦ కిన్నరసొఱయును, బీఱ సముద్రపు♦బీఱ నేతి
బీఱ పిచ్చుకపొట్ల ♦ పెద్దపొ ట్లేనుఁగు, దంతపుఁబొట్లలు ♦ తంబలు వెలి
కాకర పొట్టికా♦కరలు మేఁకచెవి చి,క్కుడుపాలగణపుల♦గోరుచిక్కు

గీ. దులు నుగఁధాలుబొంతనం♦టులునురఘలు, గంజిపందిటీకపురపాం♦కాయతెరులు
బూజుపచ్చకుఁ బాని♦పుచ్చ బెద్దదోస నక్కదోసలు వాని♦తోఁటఁగలవు.2702

ఆ. చేమ కంచ గెనుస ♦ చిటిగోరు పెండ్లము, పొసఁగు తెల్లగెనును ♦ భూతగెనును
లల్ల ముల్లి పసప్ర ♦ ముల్లంగి వెల్లుల్లి, గాజరయును మెఁదలు♦గాఁగ గలవు.2703

చ. గురుగెఱు బొద్దిచెంచలియు ♦ గుచ్చలి చిట్టి తగిర్సి తుమ్మి దు
స్సరి బలుగూటిబొద్ది నెలి ♦ చల్మిలి పల్లెరు రూకపాతె్క వె
ల్వరిగిసె మున్న వెల్గ చెవి ♦ పావిలి దొగ్గలి పొన్నగంటి దే
వదరవంజిచేత రస♦దాపయు గొఁడలికొండ పిండియున్. 2704

గీ. పాలవా మింటతక్కలి ♦ బచ్చలి కొయి,గూర చక్రివర్తము చిల్క♦హర గోరి
కూర దుంప బచ్చ♦తోఁటఁకూరకొతిమి, రాకుసోపు మెంతాకుచు♦క్కాకుగలదు.
హంసవింశతి, ఆ 4 పద్య 129—133.

—♦ ఫలజాతులు. ♦—

సీ. పనస సీతాఫలా♦ల్చిననిమ్మ గజనిమ్మ, దూదినిమ్మయు నార♦మాదిఫలము
నారదఖర్జూర ♦ నారికేళాదులు, రామఫలంబులు ♦ జీమఫలము
లలరారు బొంతకి♦త్తళియుఁ బోఁకయుఁ బోక, పిప్పలి నేరేడు ♦ పెద్దవెలగ
రామవళియు గము♦రకజీడిమామిడి, బాదంగి పెనుఁరేగ♦పాల ఫలము

గీ. చెట్లు పండెడితోఁటలు ♦ చిట్టుగొట్టు, చెఱకు రసదాళిచెఱ కెల్లో♦చెఱకు నల్ల
చెఱుకుతోఁటలు కలుపోడ్లు ♦ సీర్పి దినును, కారపా కాకుతోఁటలు♦గల వతనికి.
హంసవింశతి, ఆ 4 పద్య 134.

—♦ ఊరుగాయలు. ♦—

సీ. మామిడికాయయు ♦ మారేడుగాయయుఁ, గొండముక్కిడికాయ ♦ కొమ్మికాయు
గరగుకాయయు వెల్ల♦కాయ యంగుగుకాయ, లుసిరికెకాయలు ♦ నుస్తెకాయి
లేకరక్కాయయు ♦ వాఁపుడుకాయయుఁ, జిటిచెల్లికాయయుఁ ♦ జిల్లకాయ
కలబంద గజనిమ్మ♦కాయ నాగ్దబకాయ, చిననిమ్మకాయయు ♦ జీడికాయ

గీ. కొందనపుఁగొమ్మ మామెన♦కొమ్మబుడమ,కాయయల్లముమిరియంపుఁ♦గాయుసీఅ
కాయ కంబాలు కరివేప♦కాయ లాది,యైన యూరుఁగాయలు గల♦పతెనియింట.
హంసవింశతి, ఆ 4 పద్య 135.

—♦ తీగజాతులు. ♦—

సీ. పిల్లపీచర నక్క♦పీ టెల్క చెవి గొల్లె, పాలలంబును మేక♦పాలలంబు
మిడ్డకాసరియాట్ల ♦ బొంతివొంతిటలంబు, మాడుపుగురిగను ♦ మదనకట్టె

నూనెముంతలమును ♦ నానఁబాత్రలమును, గుండగుగుపాల ♦ పెండలంబు
పార్లుగాడియు నల్ల♦పూలమి నుకచెం,చలి కండీకారయ ♦ గిలకలంబు
గీ. కి న్నెకొమరెడ్డుమట్టెకు♦ వెన్నచెరుగు, లంజెనవరము వెట్టిపూ♦లలము చిట్టి
బొట్టలము గొళ్ళగొండియు ♦ కట్టలంబు, వల్లతీఁగాదియలములు ♦ సళ్ళనిడిచి.
హంసవింశతి, ఆ 5 పద్య 43.

—♦ కంపలు. ♦—

సీ. కోరింద నలతుమ్మ ♦ గొటికె కోడారయ, బిరుసు రూపుగ దంతి♦వెట్టినిమ్మ
చిటిగార సుందరి ♦ చీకెట్టిరుమ్మయుఁ, జెల్లదు మ్మల్లీఁద ♦ కల్లితొట్టి
జమ్మి బలును గార ♦ చండ్రపటికి తెల్ల, పుప్పి లొద్దుగ జిడ్డు ♦ బుడ్డతుమ్మ
కలివిరి గుండ్రయు ♦ గచ్చపెన్నంగయు, దుడ్డుమంగయుభూత ♦ తొట్రుకోవె
గీ. మాడ్చు చిటికొక్కి♦ సీకాయ ♦ గుండ్ర తొట్టి,వెలగవాపుమప్లోరు♦ములకవేప
నగిరె నీర్గొబ్బి మొనలుగా ♦ జాతిఁ గల్గు, కంపలన్నియు వేవేగఁ♦గడచి కడచి.
హంసవింశతి, ఆ 4 పద్య 9.

—♦ దీపవిశేషములు. ♦—

మ. జగతీగోత్రములు కాగడాలు బలుబం♦బాయిలాలు మోంబత్తులుం
బగలొత్తు ల్దివటీలు దీర్ఘశిఖములుం ♦ బంజు ల్మహాజ్యోతులుం
దగ సూర్యప్రభ లాయిలాయములను జం♦దర్జిజ్యోతులున్ మైనపున్
నిగటూ లిన్నిచ్చినపంజు లారతులు న♦గ్నిజ్యోతులు న్వెల్గగన్. 2710
హంసవింశతి, ఆ 3 పద్య 28.

—♦ విద్యుద్దీపములు. ♦—

సీ. ఒకదీపమార్చిన ♦ నున్నదీపంబులు, నప్పుడ తనుకుఁదా♦రూఁబుటయును
దాలవృంతాలనిల♦చేలాంచలాదిక, వ్యాపారములదీప♦మూజనియును
నాతినదీపంబు♦లపర్యయత్నంబున. మతిమాడఁజూడంగ ♦ మండుటయును
మండియూతీయు నాతి ♦ మండినదీపంబు, వెలుఁగుజీకటియుఁ గా♦వించుటయును
గీ. గలుగునట్లుగ పరశక్తి ♦ కలనరాజు, శిల్పములనవ్వుటాలకుఁ ♦ జేయుచుండఁ
దరుణిపుణుకత్ర పాద్భుతా♦తంకభార, సంకటస్థాయివై సారి♦ణాంకమయ్యె.2711
శృంగారవైజయంతము, ఆ 7 పద్య 169.

చ. అమరపురప్రతిష్ఠకల ♦ నంతటనిల్చినమాన దివ్యకం
బములపయి న్వెలింగెడివి♦భాసితదర్పణపేటికాప్తిదీ

మము లలరారు కేల రవి♦పర్వంగ దోఁ జనలేక చిక్కు న
ర్యమకిరణాళిఁ బట్టి యిరు♦లప్పురిఁ గారలఁ బెట్టెనోయనన్. 2712

మ. పరిజర్ణింపఁ బరితోళికావణికా♦పణ్యాపణాట్టాలక
వరిజమం దంబరవీథిఁ బాసి నగరిం ♦ బాపించు తారాగణం
బుజగల్మీఱి నిశాముఖంబులఁ బురిం♦బొల్చున్ దివారాత్రిఘ్న
ప్రిజసంధ్యానలవిస్ఫులింగశకల♦శ్రేణుల్ పరీదీపవథుల్. 2713

చెన్నపురీవిలాసము, సన్నివేశపరిశో. పద్య 5, 6.

—♦ ధూపవిశేషములు. ♦—

ద్విపద. అతిసుగంధంపుద♦శాంగమూనంగ,నతియు సురభియు నా♦వగ్ధూపంబు
మలయానిలంబును ♦ మహిసాక్షి మజ్జి, కలహంనధూపంబు♦గామికామోద
మును మనోహరధూప♦మును దివ్యధూప,మును జనవల్లభా♦మోదధూపంబు.

పండితారాధ్యచరిత్రము, పర్వత. పరిక. పుట. 368.

—♦ సుగంధద్రవ్యములు. ♦—

కీ. చాదు కిర్గంధ మగరు కే♦సరి కదంబ, మత్తూరు పునుంగు జవ్వాది♦హరిణమదము
బుక్క యత్తరు కోవగం♦బూర బోలు, చట్ట కలపంబు పన్నీటఁ♦జాది పూసి.

సీ. తప్పటద్దంపుని♦ద్దపునిల్వుటద్దముల్, దంతంపుసెవ్వెనల్ ♦తామ్ర లోలు
నత్తూరు బునుఁగును ♦ నంబరు గోశీర, మచ్చరముల్ నఖము గం♦బూరచోవ
జల్లిసపరములు ♦ జిల్లరసము కదం,బము గోవజవ్వాది ♦ పచ్చిపునుఁగు
కురువేరు పచ్చక♦స్తూరము పన్నీరు బీ,డెము మలాకెలు కుంకు♦మమును మించి

కీ. బుక్కకస్తూరిపీణెలు ♦ చొక్కటంపు, టగరు సంపెంగనూనెలు ♦ నాదియైన
మెచ్చఁగల దీపులందుండి♦తెచ్చినట్టి, వివిధపరిమళప్రస్తుల్ ♦ నలుకుఁ దీసి. 2716

హంసవింశతి, ఆ 5 పద్య 140, 352.

—♦ బొణసంచు. ♦—

తా: తారాజువ్వ లవాయిగొట్టము లగా♦దల్ జిచ్చుబుడ్డుల్ గడున్
దారామార్గమునెంటనంటను శత♦ఘ్నుల్ (? బల్తుపాకు ల్మహో
దారారామములర కెలంగఁగను వి♦స్తారంబు లై చక్రముల్
భూఁ బాఁ బాఁ నపారబాణములశో♦భల్మీఱ నింపారఁగన్. 2717

నరసభూపాలరాజీయము, ఆ 1.

—♦ వాద్యవిశేషములు. ♦—

భేరులు తమ్మటల్ ♦ పెల్లుగ నిస్సాణముల్, బూరగొమ్ములు కంచు♦వీరణములు
మకిలక్రోవులు వీర♦మద్దెలల్ గిడుగిట్లు, పేరైనతప్పెటల్ ♦ పిల్లఁగ్రోవ్లు
తారలు చిమ్మటల♦తారలు శంఖముల్, కాహళుల్ పసిఁడిడ♦క్కలును బిరుదు
గాలికొమ్ములు డోల్లు♦కైవళ్యరుంజలు, ఛత్రసంఘంబులు ♦ చామరములు

గీ. బోరుకలఁగంగ దిక్కులు ♦ బూరటిల్ల, దనుజవర్గంబు లిరుపంకఁ♦దవిలికొలువ
వెడలె సన్నాహ పుడరంగ ♦ వీరరవము, కరువుగట్టినచందంబు♦గానఁబడఁగ.

మొల్లరామాయణము, యుద్ధ. ఆ 3 పద్య 26.

సీ. ధక్కలు మురజులు ♦ డంకాలు కాహళు,ల్భేరలచాల్దండు♦బూర లొలయు
దుడుములు డప్పులు ♦ దోరంబురుంజలు, బాజా ల్సానాయిలు♦బారు లొలయు
తాసాలు మరపలు♦దగురామడోల్లను, డోల్లను తమ్మటల్ ♦ గోల్లదాఁట
భేరులగము లర♦బ్బిబాజలును మద్దు, డిండిమంబులచాలు♦గండుమిగులఁ

గీ. గంచుమద్దెల్లు మతివీర♦కాహళులును, మెఱయుమండరమథితభూ♦నురపనోధి
రావమునుమించి మిక్కిల్♦తేప మెఱయఁ, దరలివచ్చెను పెండ్లికి♦ధరణిపతుఁడు.

నరసభూపాలరాజీయము, ఆ 1.

—♦ వస్త్రనామవిశేషములు. ♦—

ద్విపద. కెంజావళియు జయ♦రంజియు సంచు,ప్రుంజంబు మణిపట్టు♦భూతిలకంబు
శీరివన్నియయు మహో♦జినియు జీని, భూరజతిలకంబు ♦ పచ్చనిపట్టు
రాయశేఖరమును ♦ రాజవల్లభము, వాయుమేఘము గజ♦వాశంబు గండ
కడుగాపుసరి♦పట్టునుహంస, పడియుఖీణావళి ♦ పల్లడదట్టి
నారణాసియుబిసు♦వాయి గెందొగరు, గౌరీగనయమును♦క్షీరోదకంబు
పట్టును రత్నంపు ♦ పుట్టును శంకు,పట్టును మాణిక్య♦పట్టు పొంబట్టు
సెంపట్టు చెరిపట్టు ♦ నేత్రింబుపట్టు, మరితపరాజంబు♦మాండోదరవియు
చందార్కతపంబును ♦ సాంధ్యరాగంబు, నిందరిరాగంబు మ♦హేంద్రిభూషణము
పన్నడంచును ♦ శరధియు మేఘు,వన్నియు రుద్రార్కత♦వన్నె కాంభోజి
పులిగోరుపట్టను ♦ భూపతియుదగ్ని,తిలకంబు సరిపట్టు♦మలయజసిరియు
కోలని మేఘము గజా♦వళి హయావళియు, వలిపంబు సరిబమ్మి♦తెలుపుదివ్యాంబ
రంబును నుదయరా♦గంబు దేవాంబ, రంబు పొస్తియు గుజ♦రాష్ట్రింటుపట్టు
మానితపస్త్రనిధి♦తానముల్ గలవు, ... 720

బసవపురాణము, పి. సో. ఆ

సీ॥ సంపంగికావులఁ ♦ జందురుకావులు, వెలిపట్టు పుట్టములో ♦ వేఁటచాల్లు
జిలుగుబొమ్మంచుల♦చీరలు నాచులు, నుదయరాగంబులు ♦ నుడుతవన్నె
లొప్పముయ్యంచుల ♦ పుష్పాభ్రహారాన్నంచు, వలుపలుఁ గరకంచు♦వస్త్రతతులు
ముత్యాలపందిళ్లు ♦ నుత్తరగోగ్రహణములు నిగమగోచ♦రములుఁ బద్మ

గీ॥ పుఁడిలకలునిండువన్నెలు ♦ బొడలు బచ్చలునుఁ హరిణవళ్లు హంసప♦ల్లులునురంగ
పల్లి బొదలునుసామంత♦వదులుననఁగఁ,దనరెడుపసందుపటములు♦గొనియొవెలకు.

హంసవింశతి, ఆ 5 పద్య 355.

—♦ చామరపరిచర్య. ♦—

సీ॥ కుచకుంభములమీఁది ♦ కుంకుముతోరాయు,హారంబులరుణాంబు♦లగుచుమెఱయఁ
గరపల్లవము సాఁచి ♦ కదలింప నంగుళీ,యకకంకణప్రభ♦లావరింపఁ
గడలిన బహురత్న♦కలితనూపురముల, గంభీరనినదంబు ♦ గడలుకొనఁగఁ
గాంచనమణికర్ణికామయూఖంబులు, గండపాళికలపై ♦ గంతు లిడఁగఁ

గీ॥ గునులు నర్తింపఁ బయ్యెద♦కొంగుదూఁగ, బోఁటిచేనున్నచామర♦పుచ్చుకొనుచు
జీనితేశ్వరు రుక్మిణి ♦ చేర నరిగి, వేడ్క- లిగురొత్త మెల్లన ♦ వీవఁ దొడఁగె.

భాగవతము, స్క-ం 10 పూర్వ పద్య 1685.

—♦ దధిమథనము. ♦—

సీ॥ కరకమలారుణ♦కాంతిఁ గవ్వపుఁజ్రాడు, వనడంపునునుదీవ ♦ వగిది మెఱయఁ
గ్రీమముతోఁ గజ్జ వా♦కర్షింపఁ బాలిండ్లు, వీడ్వఁకి యొండొంటి♦వీకనొత్తఁ
గుచకుంభములమీఁదె♦కొంగుజాఱఁగఁ జిక్క-,నడుచుహారావళు♦ల్పయలుపడఁగఁ
బొడమినచెమటతోఁ ♦ బొల్పారు నెమ్మోము, మంచుపైపడినప♦ద్మంబుఁబోఁగడఁ

గీ॥ గౌను నులియంగఁ గంకణ♦క్వణనమెసఁగ, దుఱుముఱిగిపీడఁ గర్ణికా♦ద్యుతులు మెఱయ
బాలునంకించిపాడెడి ♦ పాటవలనఁ, దరువ్రలిగురొత్తఁ బెరుఁగింతి♦దరువఁజొచ్చె.

భాగవతము, స్క-ం పూర్వ. 10 పద్య 355.

—♦ సనత్కులకయ్యము. ♦—

సీ॥ బట్టు సుమీ యన్న ♦ నొట్టు సుమీ యంచు, నేమేమియనిననే♦మేమియనుచుఁ
గానీఁగదే యన్నఁ ♦ గానీఁగదే యంచు, నింకేల యనిన నిం♦కేల యనుచు
నోసి పోవే యన్న♦నోసి పోనే యంచు, నౌ నంటి వనిన నౌ♦నంటి వనుచు
మఱనకు మిదె యన్న♦మఱపు మిది యంచు,నీవెఱు గనిన నీ♦వెఱుఁగుమనుచు

గీ. నొకతె మగనికి నాసించుటొప్ప దనిన,నొకతెమగనికి నాసించుటొప్పదమచూ
ఒట్టియాడెనారంభతో(ఎ)చిత్రమురంభ,పిరియుఁడనిలుమన్ననిలువకఁ పెద్దరోదగ,
కళాపూర్ణోదయము, ఆ ♦ పద్య 191,

—♦ సపత్నీ భావము. ♦—

ఆ సొమ్మ లియ్యవచ్చు♦సొమ్మలందమొనచ్చు, నియ్యరానిప్రాణ♦మియ్యనచ్చు
దనదు విభుని వేఱె♦తరుణిచేతికి నిచ్చి, తాళవశమె యెట్టి♦దానికైన. 2728;

సీ. నాతి యింతకుమున్నె ♦ నాసామియధరామృ,తమ్ముమున్ దాఁజూఁఅ♦లాడ కున్నె
యాతిసయింతకు మున్నె ♦ హరివిప్పటురమ్ముపై, [illegible] కసిదీఁఅ ♦ గ్రుమ్మకున్నె
రివాఁడి యింతకుమున్నె ♦ రమణ కోఁగిటఁజేరి, పారావతధ్వనుల్ ♦వలుక కున్నె
చాఁ యింతకుమున్నె ♦ శౌరి హైకొన నెడ, తియ్యకియెదరొత్తు ♦ లియ్య కున్నె

గీ. మున్నె యిది చాల సిగ్గుచే ♦ మున్నఁగాని, విభుఁడు వగఁజేసి చనఁడ♦ప్రీతిరోసి
చేరఁ గాఁదీసి యందంద ♦ చేయిచేసి,కొమ్మ నటమున్నె తొడిదుడు♦కొనకయున్నె.
రాధికాసాంత్వనము, ఆ 1.

శా. ఏమేమీ వెఱపింతలేకను నిశా♦హేలావతిట్లాడెఁ
యీ గోట ల్వని మంచి దంచనియెనే♦యీధూర్తగోపాలుఁడున్
రాగాయట్లనెకాని మంచిదని మే♦లాయెన్ మఱేమాయెనా
భోగీంద్రాత్మము తాను గూడి నుఁ♦డై ♦ వర్ధిల్లినం జాలదే. 2727

పీ. మంచెనో నాచేతి♦మణితంబు లన్నియుఁ, బలుకఁ జేర్చినవాటి ♦ పంజరింపు
తెలియుదా నాచేతి♦ దేళ్యంపుగుజరాతి, వితమెఱింగినవాటి ♦ చేడుకోళ్లు
లెస్సనో నాచేత ♦ నిలయంత్రగాత్రంబు, లభ్యసించినవాటి♦యణఁకు వెల్ల
వెడనో నాచేత ♦ వెడవిల్తుశాస్త్రంబు, లెఱుఁగఁబూనినవాటి♦తిరుగమలుఁగు

గీ. గణనసేయఁడొ మరుసామ♦కవనములకు, దాను వాచేతఁబడినచె♦త్తంపుఁజెల్లు
పరిలు గని చేరి నవ్వ ద♦బ్బరముఁ రారి, లాలనకెపొంగి యిప్పు డి♦ంటలతారిగి.

గీ. నిన్నకుప్పయు నేఁడాప్లు ♦ నెలఁతతోను, గోరి నాయిందఁజేసెనా♦కాయుఁ బాయ
మొప్పఁ బచ్చలుమానక♦మునుపె బిరుదు, దెచ్చుట కెదిర్చికాట్లాడ ♦ వచ్చినటుల.

వెమటిటెకఁగొప్పముందఱ♦బిగుతుటురము ...(illegible)...,చేయునావాఁడు వాఁ చెంతఁ♦జేయుఁదీత
తాను పెంచిన పోఁకలఁ♦తనదుచెంతి,వన్నఁబడుసాయ్య మాయినో♦చిన్ని చిలుక.
తాఁదుమట్టైంత తా నెంతె♦తా నెయింతి, చేయఁజూచిన నేనెంతె♦నేయఁ దుదు
వ్రేఁపువానిఁబోలెంతి♦టిబిలాయెన, బోలువానినవలెంత ♦ పెలుఁగనునో. 2731

గీ. వారిజాక్షుని నాపగ ♦ వారివెంట, నను పగోరంత యైనను ♦ మనసులేదు
నందుఁ డనుపగఁగని మన♦మందు కట్టు, లొంటితడనేయరాదని ♦ యుంటిఁగాని.
అ. కుట్టఁ దేలుకుట్లు♦కున్న కుమ్మరబూచి, తోసిరా జటంచుఁ♦గ్రోచఁ జెలియ
దానిఁ వేలుఁదీసి ♦ బానికన్నుఁ పొడిచి,నటుల తనియకున్న ♦ నగునె చిలుక. 2733
అ. తగరుకొండమీఁదఁ ♦ దాఁకఁగోరినదారి, నెదిర్ప్పఁన్నఁ జెలియ ♦ కింతపలికె
నెంతమానువచ్చి ♦ యెంతమానును(మింగఁ, గాని త్రుళ్లినెద్దె♦గంతమోచు, 2734
సీ. ఆశుకవిత్వంబు♦లల్లితేనే సరా, చిత్రప్రబంధముల్ ♦ సేయవలదె
గోటిచేతను వీణె♦మీటితేనే సరా,గొంచక రాల్ గరఁ♦గించ వలదె
పడిచాళిగాగముల్ ♦ పాడితేనే సరా, హితకొప్ప వర్ణంబు♦లెత్తవలదె
అలనాట్యభేదమ్ము ♦ లాడితేనే సరా, నవరసంబుల నంటి ♦ నడువవలదె
గీ. వింతవింతగఁగలసిన ♦ యంగసరగు, యిమ్మెకానిమనోభావ ♦ మెఱుఁగవలదె
యేమి చెరనిన్నుఁ బెట్టి ♦ యెంతమేటి, నన్నుఁ బిడినాడనాకోరి ♦ చిన్నిచిలుక.
గీ. కానిపదరకు మిఁకమీఁద ♦ దానిమోము, గనఁగవల్దనిశౌరిని ♦ కట్టిపెట్టి
బింకములుకూలనలి కాల♦ బెట్టినేల, రాఁకకున్ననునాపేరు ♦ రాధగాదు. 2736

స్నానపద్ధతి.

ఉ. అంగనుఖంబు దుర్గుణము ♦ లాఁదియఁ బొందనిమందు మేనికిన్
రంగు నుపోషణంబు సుక♦సంబుగఁ బ్రాప్తియు మల్లివచ్చు న
భ్యంగన మాచరించుటకు ♦ నర్హిసుగంబగు నుష్ణవారి జే
యుం గడు నొప్పు నాల్గు గడి♦యల్ జలకంబు యథావిధిజ్ఞ డై.
సీ. పుణ్యనిగ్మలతో♦యములనొండె నుష్ణోద,కముల నొండెను ప్రయ♦త్నమునఁజేయ
తానంబు వలయుఁ బ్రా♦తస్నానమునఁ జేసి, తొమ్మిది చిల్లుల♦దోరగు చున్న
యేహ్యంబు పట్టఁగ♦నిమ్మేను శుచి యగు,నంతియ కాదు నా♦ప్యాయనంబు
శౌచంబు బలమ్ము దు♦స్స్వప్ననాశంబును జేజంబు రూపు కాం♦తియును కృతము
గీ. నాయు రభివృద్ధియును గల్గు♦నంత మీఁద, సంధ్యా నారాధనము చేసి♦సకృదఘోర్చి
యగ్ని దేవు నుపాసించు♦టర్హవిధము, నిజకులాచారమార్గిక ♦ నిరతులకును

చారుచర్య, పద్య 9, 10.

క. తల నిమ్మపండ్లు మొదలుగఁ, బులునులు పట్టించి పుష్ప♦ములు నంజనమున్
జెలువొప్పఁ బూని కడు ని,ర్మలహృదయముతోడ నుడక♦నగ్నఁబునకున్,

చ. ఆరిగి సమస్తనిర్మలమ◆యుంబును నవ్యనుధాకరాభమున్
బరమపవిత్రమున్ సకల◆పాపహరంబును నైన నీరుదం
త్పూర్వమతి విష్ణురూపముగ◆భావన చేసి కృతాంజలిగా
త్సుండగు పుణ్యపూరుషుడు◆ధన్యుడు మానవ భూవతియంబుగ్.

తే. నదులు నదములఁ జెలువైన◆మార్గము లందు, జేపఱ◆జలంబులఁ◆దీర్థమును
గూపములఁ బల్వలంబులఁ◆గోరి సేవము, లెవఁడు మఁడుగరాఁ గాని◆మూఢుఁడు.

విష్ణుపురాణము, ఆ 4 పద్య 19౨, 193.

సీ. నవియుఁగుఁ గుంకిన◆వస్త్రోత్తమోత్తమం, బదిగాక నదజలఁ◆బందు స్నాన
మొనరింప నుత్తమఁ◆బయుతటాకంబుల, స్నానంబు మధ్యమ◆సరణి నుర్మి
కూపోదకము జేయుఁ◆గూపదయుధమంబు, సంభవించిన భూతి◆సహితమగును
జలపుట కాన్యంబు◆ జగతినుష్ణోదకాత్, జలసుధామాన◆చర్య దాని

గీ. నాచరించుట ఘటసౌఖ్య◆మంద్రుబుధులు, ఘటము పై నభిమాన◆మంది
యిట్టి సత్క్రియ లెల్లఁ జే◆పట్టి నివు, భక్తి నడపుము యాచార◆యుక్తి చేత.

నీలకుంతలీపరిణయము, ఆ 2.

భోజనపద్ధతి.

క. తలఁ జీర మట్టియును జె,ప్పులు దొడిగి యుఁ జేసినట్టి◆భోజనముఫలం
బలఘుచరిత బద్మజుఁ డను,గలభాగం బని విధించెఁ◆ బ్రీకటఫణితులన్.

గీ. పలుదెఱంగుల వంటకం◆బులఁ బ్రమాద,జాత మై యాశుచిత్వంబు◆ నంధవించి
నవ్వడసెనులఁ◆గొండుకిర్రి◆యాఫలంబుఁ,జిలులు పై జల్లనశుచిత◆కోలఁగునండ్రు.

భారతము, ఆనుశా ఆ 3 పద్య 177, 178.

ద్విపద. ఫలపత్త్రికాకాన్న◆పానాదు లోఁ, బలి మనఃపూర్ణంతు◆నైవేద్య మనఁగ
భువి నయనానంద◆పూరితం బనఁగ, నవి మనం బారఁ గ◆న్నార శివార్చ
మతిని నాత్మీయార్థ◆మతి నొక్క మాటు, రతిగూఢ వడ్డించి◆ పోణిలిం గార్చ
ణముఁ జేసి సావధా◆నమునఁ బ్రసాది, ముములినమతిఁ గొను◆టాదిసూర్చంబు
తడఁబడి యటు గాక◆తత్ప్రసాదంబు, గుడుచుచో భువనైక◆గురుఁ జెంబు నైన
శిష్టాన్న మందు మి◆శ్రిత మయ్యెనేని, దుష్ట మనర్పితో◆చ్ఛిష్టంబు గాన
కడువఁ జిక్కిన కాయ◆గూర లన్నంబు, వడఁకక మఱిమీఁద◆పడ్డించుకొనిన
క్రియఁదదీయోన్న◆త్యంబు వనఁగ, రయమునఁ గూలు న◆వకవార్ధినమచి.

పండితారాధ్యచరిత్రము, దీక్షాప్రకరణము.

క. దానములు చేసి యట ను,న్మానంబున దేవపితృస♦మర్చ్యర్చనముల్
పూని యొనరించి పిమ్మటఁ,గాని చనఁగ వలదు భుక్తి♦కార్యంబునకున్.

క. కులకాంతచేతఁ దగుకి్రయ,నలంకృతం బైన భోజ♦నాగారములో
నెలమిఁ దమబంతిఁ జుట్టలుఁ, జెలులుం దగ భోజనంబు♦సేయుఁగ వలయున్.

క. పెక్కండు్ర లేకయున్నను, నొక్కఁ డిరువు రైనఁ బంక్తి♦నొగిఁ గుడువక తా
నొక్కండ భుక్తిఁ గొను టది,యొక్కఁడు నింద్య మని చెప్పి♦రిద్ధచరిత్రుల్.

క. ఇష్టఫలసిద్ధి చేకుఱు, దుష్టి గలుగుఁ గలిమి పేర్మి♦దొరయును నుజనో
త్కృష్టుఁడగు భోజనము వి,స్పష్టముగాఁజేయు నేని♦బహుజనములతోన్.

చ. గొనలొని కొండముచ్చులఁ జ♦కోరములన్ శుకశారికాకులిన్
బెనుతురు భూపతుల్ విషము♦పెట్టినయన్నము చూచి యోలిఁ జ
య్యన నవి వెండు్రకల్ విడున♦నక్షులు మూయఁగఁ గూయుచుండఁగా
గని కుటిలప్రయోగములు♦ గాంచుటకై నృపమంత్రిశేఖరా.

గీ. మునుపుతియ్యఁగూరలుఱుచి♦గొనుటలెస్స,నడుమనొగరులుచేదులఁ♦నంజమేలు
పులుసులాస్వాదనముసేయ♦వలయుఁ దీపఁ,భోజనముసేయునప్పుడుఁ♦భూమిపతులు

క. అతి మధుర మదీపనకర,మతి లవణము నయనకాంతి ♦ హర మాహారం
బతి తిక్తామ్లము ముదిమికి, నతిశయ♦హేతు వని చెప్పి♦ రాయుర్వేదుల్.

గీ. దప్పికుడకంబుమాఱుకూ♦డొప్పదుగొన, ఋధకుఁగూటిమాఱుగనీరు♦గ్రోలఁజనదు
గుల్మ మగు భగంధరమునాఁ♦గురుపు వుట్టుఁ, జెలఁగి యీ రెండు నేరక♦చేసిరేని.

గీ. కుడుపఁ దొణఁగుచు నీళ్లిను♦ గ్రోలె నేని, దీపనము చెడుఁ దద్దియుఁ♦దేహమందు
భుక్తి మధ్యోదకముఁ గొంత♦పుష్టి నేయుఁ, బిదప పానీయ మానుట♦పెద్ద మేలు.

గీ. కడుపు నాలుగు పాళ్లిను♦గా నెఱింగి, రెండు పాళ్లన్న మునను బూ♦రింప వలయుఁ
బానమునినింపఁగానొక♦పాలువలయు,వాయుచలనకునొకపాలు♦వలయు నెడము.

గీ. కుడిచినప్పుడు శయనింపఁ ♦ గడుపు పెరుఁగుఁ, గదల కెబ్బోటఁగూర్చున్నఁ గ
లుగునుష్ణము, అల్ల నడయాడ నాయువు♦నగ్గలించు, దూరమరిగినమృత్యువుఁ♦దోన
యరుగు.

క. కడుపు కడుఁ బిక్కటిల్లినఁ, బొడమును మతి దప్పిహీన♦భోజనుఁ డైనన్
బడుగగుఁ గావున సమ మగు, కుడుపున నే తెవులు లేక ♦ కొలఁది యొడ లగున్.

క. కుడుచునతం డైనను జె,ప్పెడునాతండైన నపుడు♦ డెందము రెండై
కడుఁ గోపముతో నుండిన, గుడిచిన యన్నంబు కాల♦కూటముఁ బోలున్.

క. కుడిచిన పిమ్మటఁ జేతులు, దుడిచి నియతి వార్చి మధన♦తోయము నియతిన్
విడిచిరొన వలయుఁ గన్నులఁ, బొడమఁగ రా దక్షిరోగ♦ముల కట్లైనన్.

క. దళముగఁ గోరిచమునుండిన, జలమేమియు సూనకున్న ♦ జఠరము శిథిదు
ర్బలమగు నన్నం బఱుగదు, పలుమఱు నగు నల్పవారి♦పానము సేయన్.

చారుచర్య, పద్య 30, 33-48.

గీ. అవనినాయక యస్మాత్థ♦లైనకృద్ధ, బాలకుల గర్భిణుల దుఃఖి♦భాజనులయుఁ
గోర్కిదీర్పక తా నొంటి♦గడిచెనేని, వాఁడుకడుఘోరమగురౌర♦నమునఁగూలు.

ఆ. అన్న కాంక్షు లైన ♦ యఖిలజనంబులఁ, దనిపిగాని కుడువఁ♦గడకుఁ జనదు
మనుపె దా భుజించి♦వెనుక నతిథి కిడు,వాఁడు గూలు రౌర♦వంబు నందు.

గీ. స్నానమును దర్పణంబును ♦ సంధ్యయును జ,పంబు హైవపూజహోమంబువైశ్వ
దేవమును మఱి యతిథిపూ♦జావిధంబు, మనిభుజియించు టెల్లను♦మలమఁడినట.

గీ. మనుపుమధురాన్నములుచవి♦గొనియెనేని, నడుమలవణాహ్లకిత్తములో ♦నంజెనేని.
పిదపఁగటుకార్ద్రిభోజనం♦బొదవెనేని,బలమునారోగ్యమునుపొల♦గలిగియుండు.

విష్ణుపురాణము, ఆ 4.

భక్ష్యభోజ్యభోజనాదికము.

సీ. పట్టాంశుకములపైఁ ♦ బన్నీరు పోక్షించి, చెయ్యార్చి చేపట్టు♦నేయువారు
మక్కలించినకావు ♦ మంజిళ్ళపెండెర, లుంగిరంబులఁ బట్టి♦మొత్తువారు
నగరుధూపము వెట్టి ♦ యభ్యంతరంబైన, నగవాపకాళంబుఁ ♦ బొగపువారు
వెండియెడ్డెనలపై ♦ వెలచి తెచ్చినపైఁడి, పళ్ళెంబు లాయత్తి ♦ పఱచువారు

గీ. రంకు మృగగోమ కృత నుల్ల♦దత్తకంబ,ళాది నానావి ధాభ్యర్థి♦తాసనములు
పెట్టువారును నై రిందు ♦ బింబవదన, లుభయబాంధవభోజ[illegible]గ్యవేళ.

సీ. గోధూమసేవికా♦గుచ్ఛంబు లల్లార్చి, ఖండశర్కలతోఁ ♦ గలపి కలపి
గుజ్జుగాఁ గాఁచిన ♦ గోక్షీరపూరంబు, జమలిమండెఁగలపైఁ♦జల్లి చల్లి
మిరియంబుతోఁ గూడ ♦ మేళవించినతేనె, తోరంపుదొడ్డాలు♦ద్రోచితోఁచి
పలుచఁగా వండిన ♦ పలిపెంపుజాఁపట్లు, పెసరపప్పులతోడఁ♦బెనఁచి పెనఁచి

గీ. గోవజవ్వాదిఁ గస్తూరి♦గొఱఁతపఱుచు, వెన్న పడిదెంబు జొబ్బిల♦విడిచి విడిచి
వారయాతిథికులనుమోద♦వంతులగుచు,వలచిభుజియించిరొగిఁబండి♦వంటకములు.

చ. తరుణులు చంచలా లతలు ♦ తత్కర భాండ నికాయ మంబు దో
త్కరములు, పాలుఁ దేనెలు ఘృ♦తంబులు వాన, లఖండ ఖండ శ

ర్క్కరలును దార్కొనుఁడుల్లు వడి♦గండ్లును, శోభన భుక్తి భేశ్ర దొ
ల్క్కరిసమయంబు సేరెలమిఁ ♦ గైకొనకుండునె భోక్తృసస్యముల్. 2743

గీ. పచ్చతామానికంబుల ♦ పల్లెరములఁ, బచ్చగందనికూర లే♦ర్పడమిఁజూచి
పెట్టరని పెండ్లిపెద్దలు ♦ పెడమువెట్టఁ, బెట్టుటకు నంగనలకును ♦ బట్టెఁ దడవు.

క. అమదుగ నపు డొక్కొక్కయెడ, మరకతమణిపాత్రిగగన ♦ మండల మయ్యెన్.
జిరుపడముల పాసెము శశ, ధరుఁ డయ్యెం జుక్క లయ్యె ♦ దార్కు ఫలంబుల్.

చీ. అమృత రసోపమం ♦ బైన కమ్మని యూన,వాల పాయసము జం♦బాల మయ్యె
మంచు లప్పల మించు ♦ మండెంగ మడుపులు,పారలి తెట్టువగట్ట ♦నురుళ్ళయ్యెఁ
గప్పురంబుల యొప్పుఁ♦దప్పు పట్టఁగఁ జాలు, ఖండ శర్కరలు సై♦కతములయ్యె
గరుడ పచ్చల చాయఁ ♦ గల పచ్చ గందని, కూరలు సైప లాఁ♦కురము లయ్యె

గీ. నొలుపుఁ బప్పుల తీరంబు ♦ లుగలఁబడఁగ, బూరియలులడ్డువంబులు♦పారలిపాఱ
విమల శాల్యోదనంబుపై♦వెల్లినూపు, నాజ్య ధారా పరివాహ సా♦హస్రములకు,

ఉ. ఆదరణంబుతో నఘిన ♦ వాజ్యవిపాండుర ఖండ శర్కరా
క్షోద సమన్వితంబుగ వి♦శుద్ధ హిరణ్మయ భాజనంబులం
బైదలు లర్థిమై నిడఁగ ♦ బంగుటను లబ్ధియించి రన్నపూ
ర్ణా దర హాస చందర్ కిర♦ణంబులఁ బోలెడు పాయసాన్నముల్. 2752

క. నేవించి రొకటి దొలఁగం, దోర్వక జంబీర రసము♦తో నూనియతో
నావం బెట్టిన కిటి ము, దార్వలయము లమృత మధుర ♦ రస ఖండంబుల్. 2754

క. ఆమిష మానామిషముగ న, శామిష మామిషముగాఁ గు♦హక మూర్ణ కళా
పార్శ్వంబునఁ జేసిన, తేమనములు మనములం బ్ర♦తిష్ఠించె రుచుల్. 2755

ద. అసము నుధా రస హర్షిదము♦వందలి రోంపు లనంగ మంచునం
బిసికిన పంచదార లనఁ ♦ బేరిన మీఁగడతో మనంబులం
బసి గొనఁ[illegible]యి వాహరిపు ♦ బప్పుయటీ దధి పిండ ఖండముల్
మెసవిరి కంతదప్పుముగ ♦ మిక్కిలి వేడుక వారయాతిథికుల్. 2756

గీ. మిసిమి గలపుల్ల పెరుఁగుతో♦మిళిత మైన, యావపచ్చల్లు చవిచూచి♦రాదరమునఁ
జుట్టుమనిమూర్థములు దాఁకి♦యెట్టిదనము,బొగలు మెడలింపనాసికా♦పుటములందు.

శృంగారనైషధము, ఆ 6 పద్య 108-139.

ద. సరములరీతిఁ గొన్నెలల♦జాతి బిసంబులభాతిఁ బద్మకే
సరములభంగిఁ దాకలల ♦ సంగతిఁ దార్చులమాడ్కిఁ బుష్పహా
జలీలవిధంబునన్ మణుల♦చామ్పునఁ బెక్కులుగంధతైలపా
కరచితములై విచిత్రములు ♦ కమ్మనిసైదపుఁ బిండివంటలున్.

జైమినిభారతము, ఆ 8 పద్య 199.

గలిగించుఁ గర్పూర♦కలితతాంబూలంబు, కఫవాతపైత్యంబు ♦ కార్చు వేది
రక్తపైత్యహరంబు ♦ రతిసౌఖ్యదమునాసి, కాగదసంస్థయ ♦ కారణంబు

గీ. కన్నులకుశైత్యమొనరించుఁగంఠమునకు,మధురరుచిఁజేయుఁబొందించుమంగళములు
దగ్గఱుగుజిహ్వాచెడదెట్టి♦డప్పియైన, తిమ్మఱబడుఁ గర్పూరముతోడి♦తమ్మలమున.

ఆ. ఋయము రక్తపైత్య♦గతి వెట్టి భ్రమ పాండు,రోగ మక్షీగదము♦రొమ్మునొప్పి
కడుపునొప్పి గ్రహణి ♦ ఋయ కాస గలిగిన,వారు తమ్మలమ్ము ♦ వలదు చేయ.

చారుచర్య, పద్య 47—55.

చ. కలికి వరాటరా జపుడు ♦ గర్పూర వీడెము వెట్టె నవ్వను
న్నలు నడపంబు వానికి ♦ణాధర వల్లి దళాంతరంబునన్
బలితపుఁ దేలు పైనమునఁ ♦ బన్ని యతం డది నూచి భీతిఁ ద
మ్ములమిల వైచిన న్నగిరి ♦ మూఁగిన రాజకుమారు లందఱున్. 2808

శృంగారనైషధము, ఆ 6 పద్య 141.

చ. చికిలికిగీటిపచ్చరవి♦చెక్కడపుంబని కీలుఁ బిల్కతో
రకమునుగుప్పెడియాకుపడి♦రంబున నుంచిన పండుటాకు లి
చ్చకపు టొయారము ల్వెలయ ♦ సత్యకనంబునఁ బూని వేడ్క నొ
క్కొకమడు పొయ్య నిచ్చుచు మృ♦దూక్తుల నిట్లనియె న్మురారికిన్. 2809

చంద్రిభానుచరిత్రము, ఆ 1 పద్య 92.

చ. తిన్నఁగఁ దెల్లనాకుఁగడ♦తేఱఁగ జీలిచి క్రొత్తగోరునన్
నున్నము రాచి చుట్టి నును ♦ చుట్టుకదల్ తగుపాటిఁ దుంచి తా
వెన్నెలరాచరాబరణి ♦ పిదుగ్మిరక్తిమ నిక్కువక్కలా
కన్నెయొసంగ నవ్వలిమొ♦గంబయి రాట్పవిపాణిపాణికిన్. 2810

బహులాశ్వచరిత్రము, ఆ 4.

ఉ. నున్నపుఁగాయకత్తెరయుఁ ♦ బోక్కడకొన్నను నక్క లాకులు
న్నవ్వగజాలచల్లిక ల♦వంగము లాసిగఁ గూర్చి నేర్పుతోఁ
జెన్నగు బొట్టెనేపకుఁడు ♦ చేరికగా నడపంబుఁ దాల్చినా
నన్నరపాలుఁ డేగెఁ దన♦యుండుఁ దగ న్మరిపెంబు జేఱఁగన్. 2811

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 5 పద్య 95.

గీ. కుందనపుమిహీ చెల్ల నం♦దందరత్న, సంకలితలీల గాళి వి♦స్తార మైన
యడపమునన్నుకపురంబు♦టాకుమడుపు,లందుకొనియిచ్చెమునిచంద్రుఁ♦డవనిపులకు

కౌసల్యాపరిణయము, ఆ 2.

గీ. పండుటాకులకర్పూర ♦ భోగములను, చొక్కమూనట్టి మాక్తిక♦చూర్ణమమర
గూర్చి మడుపులపూఁబోణి ♦ గోచభామి, నీరమణి యతనికిని చ్చె ♦ నేర్పుతోడ.
గయోపాఖ్యానము, ఆ 1.

సీ. వినిమోద మెసఁగంగ♦వనజాక్షితములంబుఁ,గొని చెంతనిలుచుండి♦కోమరుమిగులఁ
దనగళంబునకిది ♦ దగునె సాటి యటంచు, ఖంచము ల్గావించి ♦ క్రముకములను
తనకక్షముల కిది ♦ యనయంబు తుల్యమై, వంచుకోను తమల♦పాకుల నొగిఁ(?)
దలలఁద్రుంచుచునీని♦యలు దీసి తుదవుచ్చి, ముక్తామణీచూర్ణ♦ము వెలయ నిడి
గీ. చంద్రశకలలవంగముల్ ♦ చోలఁ బెట్టి, దిట్టతనమునఁ గట్టిగాఁ ♦ జుట్టిమట్టు
లేనిశ్రీమ కొసంగెను ♦ మేనఁ బులక, లొదవ నత్తంటి నతనికి ♦ నొప్పమిఱి.
రంభానలకూబరవిలాసము, ఆ 5.

—♦ అభ్యంగనోదికము. ♦—

ఉ. కంచినలీలమై వసదుఁ ♦ గొ నసియాడఁ గుచద్వయంబు న
ర్తింప లలాటరేఖచెమ♦రింపఁగ హారలతాగుచ్ఛముల్
తుంపెస లాడఁ గంకణమృ♦దుధ్వని తోళగతిం జెలంగఁగా
సంపెఁగనూనె యొంటె నొక ♦ చంద్రనిభానన కంసవైరికిన్. 2815

ఉ. తామరదోయిలోఁ దగిలి ♦ దాఁటెదు తేఁటులఁ బోలఁ బెన్నెఱు
ల్వేమఱుఁ జేతుల న్బిడిచి ♦ ఐప్పి విదిర్చి నఖాంకురంబులం
గోమలలీల దువ్వి తెలి ♦ గొజ్జఁగినీ రెడఁజల్లి చల్లి గం
ధామలకంబు వెట్టె నొక ♦ యంగన కాళియనాగభేదికిన్. 2816

మ. చెలువ ల్గొందఱు హేమకుంభములతోఁ ♦ జేసేసోసంగ స్వీని
ర్మలదోయ్మాలరుచుల్ వెలింబొలయఁ దో♦రంబైనచద్దోయిసం
దోలయి స్నేనలి చూఱి నిక్కి యరమే ♦ నొయ్యారమై వాలఁగా
జలకం బార్చె లతాంగి యొర్తు యదువం♦శస్వామికిఁ స్నేదుకన్. 2817
పారిజాతాపహరణము, ఆ 2 పద్య 9, 10, 11.

ఉ. తేఱు లరనిక్కఁ బూతలసెఱి ♦ తొయ్యచిక్కఁ నపాంగ మాలికల్
మెఱుఁగులు గ్రిక్క నూరిపుల ♦ మేలిమిఁదేటులా చొక్క హారముల్
కుఱుచలు వ్రిక్క ముంగురులు ♦ గ్రొందెమటం బద సెక్క వేలుపుం
జెఱువ యొకర్తు చేడెజగ♦తీపతికిన్ శిరసంటె వేడుకన్. 2818

సీ. భ్రమరకంబులచిక్కు ♦ వాపజేయననింక, భ్రమరకంబులచిక్కు♦వాయుననుచుఁ
బృథులకుచంబు లు♦బ్బింపకేయనఁ బృథు,లకుచప్రకాశకాళ♦లం బటంచుఁ
గరఁగెఁబో పరతిల♦కం బన నున్నేహ, కలనఁ గరఁగు వర♦తిలక మనుచుఁ
గడు మొరయింపకే♦కటకంబులనఁ బొర్యుఁ, గటకముల్ శుభరత్న♦గరిమననుచు

గీ. జెలి పలుకుఁ గేరడించుచుఁ♦జికిలి గోళ్ళ,సాగనుసోఁకులఁగళలనిం♦చుచు మెఱుంగు
ముంగురులు గూడదువ్వచు♦ముడికిదార్చి, మజ్జనపుపేళ తడవేల♦మహిపయనుడు.

గీ. సింహగతిమీఱు వనురాజు♦చెంత నొక్క,తోయధరవేణిపాదములో♦దుడిచి మెల్లఁ
జెట్ట నొకకన్య హస్త మం♦ర్పింపవచ్చె,సలిలభవనంబునకుఁబర్జి♦త్నపము మెఱయఁ.

చ. ఋతియభిషేకపేళఁగర♦భావితకుంభకురంగభృన్మణి
పరిమలము నిర్జరీనుముఖ♦భూపముఁ గన్గొని నీరు వంచి య
య్యతివలు సిగ్గునం గనలి♦యాస్యము వంచిన నూరకుండె వ
ప్రతివరసంజ్ఞ రత్నపరి♦పాకము లిట్టివి గావె ధారుణిన్. 2822

ము. ఘనచాఁపేయకవాసనావివళభృం♦గశ్రేణిఁ జేపట్టి చ
ల్లనిపూఁదేనియ చల్లి తేర్చు మధుపే♦భాలక్ష్మియో నాఁగ సో
గనెఱుల్నంపఁగినూని నిగ్గుసడలం♦గాఁ బైపయిన్ దుర్వి సే
ర్పున గంధామలకంబువెట్టె నొకయం♦భోజాక్షి భూజానికిన్. 2823

చ. కరముల నుజ్జ్వలాభినవ ♦ గ్లైరికకుంభము లంటగూర్చి పు
ష్కరములు కంకణప్రకర♦సంభ్రమ మెప్పుఁగ వంచి రాజకుం
జరునకుఁ గుంభినీధరణ ♦ సమ్మదశాలికిఁ బద్మినీపరం
పర పరమానురాగమున ♦ మజ్జన మార్చిరి బయోగృహంబునన్. 2824

వసుచరిత్రము, ఆ 5 పద్య 75—80.

సీ. కంకణగోమేధి♦కచ్ఛాయ డొలుదొల్లఁ, దేటనూనియనిగ్గు ♦ నీటుసెఱపఁ
దరళవక్షోజము♦క్తాధారబడిబడి, జాఱువాలిందెల ♦ బాలపఱుపఁ
గమనీయనిశ్వాస ♦ కందళిం జెడసెడ, సురటివటుర్పగాలి ♦ సొగసుచెలుపఁ
దరుణారుణాంగుళీ ♦ కిరణముల్ చయిపయిఁ, జెంగల్వ♦లీకుల ♦ చేరుచెఱువ

గీ. మున్నుగా నాత్మశృంగార♦ముతె లతొంగి,మంగళస్నానవిభవసా♦మగ్రిఁగూర్ప
గమ్మనబిసాళివలపులు♦గుమ్మరించు, కమ్మజవ్వాదిఁ దలయంటెఁ♦గలికియొకతె.

వసుచరిత్రము, ఆ 5 పద్య 108.

క. చెలువకు సంపెఁగనూనెం, దల యంటె సుగంధవాసి♦తములగు చూర్ణం
బుల నలుఁగు బెట్టె గంధా, మలకం బిడి చమురు దిగిచె ♦ మజ్జన మార్చెన్. ✓

చ. చెలికి మెఱుంగుఁబోవడల♦చేఁ దడి యార్చెను ధూపవాసనల్
దలకొలిపెన్ ప్రసూనసద♦లంకృతి మీఱుఁగ వేఱువేఱు మె
చ్చు లరసికీలుగంటుజడ ♦ సొల్లెము వ్రేలుడుఁగొప్ప మూఁడుమూ
లలఁబిగికొప్ప పెట్టుగతు♦ల న్నిలిపెం బలుమాటు విప్పుచున్. 2827

ప్రభావతీప్రద్యుమ్నము, ఆ 4 పద్య 129, 180.

సీ, తలయుంచె నొకచాన ♦ కలికిగోరులదుస్వ్యయుఁడులఁ దేనియల నో♦లార్చెననఁగ
లేమయొక్కఁతె గంధ♦లేపంబు మై నూన్చె, నెలకేఁక బొదువుడిం♦డీర మనఁగ
నంకలనోర్తు గ్రం♦థాములకము నించె, నిరులవెన్నెలఁ గది♦యించె ననఁగ
జలకింబుఁ గావించె ♦ నల కంబుగళ యోర్తు, కంతుకటారిపు♦ల్కఁడిగె ననఁగ
గీ. మేనితడియొత్తె నపు డొత్తు ♦మీననయన, కనకపుత్రిక కొకపన్నె♦యొనిచెననఁగ
నవమతూలంబునందిచ్చె♦నాతియొకలె, క్రొమ్మెఱుంగునవెలిమొగు♦ల్బూర్చెననఁగ.

నుపక్ష్మిణాపరిణయము, ఆ 5 పద్య 139.

ఉ. వలయవ్రాతము పైకిఁద్రోచి పదము ♦ ల్వాటంబుగా నూఁది లే
జిలుఁగుం బయ్యెదకొంగుఁ జెక్కి యలఁతం ♦ జేమార్చుచు న్నమ్మయై
చెలకుంగొను గురు ల్సలింపఁగ సరు♦ల్వింపిల్లగూయం దమిం
దలయుంచెం జెలి యోర్తు వేడ్కనడగఁ♦టం జొప్పరా యూలికిన్. 2829

చ. కెలన నొకర్తు బంగరపు ♦ గిన్నియఁ జందన మూని నివ్వఁగాఁ
గలయఁగఁ జేన్నెఱు ల్పులిమి ♦ గందము పైఁదిలికించి గోరము
క్కుల దిగఁబువ్వ చేఁ బిడిచి ♦ కోమలియొత్తుకరాంబుజప్రయా
లలితనువర్ణకంకణక♦ధ్వని వీనులవిందు సేయఁగన్. 2830

మ. తఱుకున్నయ్యెద జాఱఁ బన్నుఁగవచెం♦తన్ నించుడాలీను కు
చ్చెల కొంగు ల్బుడియించి లంబుగలఁ జే♦సేఁగొంద నందీ నొడల్
కలయస్వేదపుపూన నూర్పు లడరం♦గా వేడ్కతో నొక్కఁ డె
చ్చెలి కంసాంతకసూతికిన్ జలకమా♦ర్చెన్ గాంగతోయంబులన్. 2831

క. కడకొంగు ముడిచి తలపా,వడ యొకచెలి చుట్టె నొక్క ♦ వనిత తనువునం
దడియొత్తఁ జలువపుప్పటి, పడఁతియొకతె యొసఁగె వానృ♦పాలాగ్రణికిన్.

ఉ. ఒక్కలతాంగి కైయొసఁగె ♦ నొక్కవధూటి కిరీటిపచ్చతా
ముక్కలిపీటవెట్టె నొక♦ముద్దియ కుంచియవైచె వెండ్రికల్

చిక్కొడలించె నొక్కకల♦కికుచ తొయ్యలియోర్తు జాఘుపా
చక్కనిచెజ్జపున్ బరణి♦సందుల ధూపముగొల్పె మెల్పునన్. 2833

సీ. కుఱుచకచంబులు ♦ గూఁడుగూడఁగదుర్వ, యొఱపుగా సిగనైచె ♦ నొకవధూటి
పలుదెఱంగుల కదం♦బపుఁబూవుచెత్తులు, చుట్టిఁ జుట్టుగ నొక్క♦నూనగంధి
జీవరత్నంబులు ♦ చెక్కిన సంపెంగ, మొగ్గతాయెతు లొక్క♦ముడితచేర్చెఁ
బన్నిటఁ బదనైన♦పైగోపకస్తూరి,తిలక మియ్యన నొక్క♦తెఱువ దీర్చె

గీ. చెలఁది యొక్కతెకుంకుమ♦కలపమలఁదెఁ, దరుణియొక్కతెగొజ్జంగి♦నురటివిసరెఁ
మగువ యొక్కతె జిలుఁగుఘూ♦ర్ణంబుఁ జిలికె, నువిద యొక్కతె నునుసోగ ♦
యొంటె లిడియొ.

క. చెలి యొకతె చచ్చుచట్టల్, బలసిన బిరుదాళిసెసరిగె♦పనిపైఁ జనీ
చలువయఱచట్టఁదొడిఁగెన్, సలలితగతి నొకతె కడక♦శలుముడివైచెన్. 2835

గీ. రమణి యొక్కతె పీఁతాంబ♦రపుఁగుళాయి, చెట్టెనంతఁబుదబ్బచేఁ♦జెట్టెనొక్క
చెలి సెఱుల్ చక్కఁగాఁద్రోచె♦లలనయోర్తు, కేలనపరంజిగొలనులు♦గీలుకొలిపె.

క. నీలంపుమేను నూత్రపు, రాలకనుంగవయుఁ బుష్య♦రాగపుఁదేనుల్
గ్రోలెడి చొక్కపుఁదుమ్మెద, తాళియ నొకటేమి చేసె♦ద న్నెలకొలిచెన్.

గీ. కట్టికమృగేక్షణ ల్నమ్ము♦ఖా యనంగ, నొకతె గొబ్బునఁ గైదండ♦యొసఁగ లేచి
నిలుచుటయుఁ జేటచెఱుఁగుల♦జిలుఁగుచంద్ర,కావిపచ్చడమతనికిఁ♦గట్టెనొకతె.

క. క్షితినాథుని ముంగల నొక, యతిపయుఁ దా మంచినిలువు♦టద్దము నిలిపెన్
లతకూన యొకతె యాదవ, పతినుతునకుఁ గప్పురంపు♦బొగా లొసఁగెన్.

చంద్రభానుచరిత్రము, ఆ 5 పద్య 148—158.

సీ. చెలువ మున్నేఁచిన♦యలరుసంపెఁగతేనె, నానుచు గతి నోర్తు♦నూనె యంచెఁ
గలికి యొక్కతె మరు♦కైదువుఁబల్లీకుఁ,కటిగింజ లిడుగతి ♦ నటక లిడియొఁ
గనపబంగరు శలా♦కను జాజు పట్టించు, పుగిది నొక్కతె మేనఁ♦బనుపుఁ బూసె
నెలఁదివె పాదున ♦ నిలిపి నీ రార్చులా,గున నొక్కతేమ మ♦జ్జన మొనర్చె

గీ. నెలమిఁగుముదినిమా రార్వ♦వలసిబిలుఁగు,జంద్రికలఁజేర్చుగతినోర్తు♦చలువలొనఁగె
గలికిపురినెమ్మినిడుసోగ♦♦గఱులునివురు,చెలువునొకర్తుపెన్నెఱు♦ల్చిక్కువుచ్చె.

క. తెలిగనునెలపులుఁగుంబిలు, కలుఁబొదలన్ మేఁతమరప♦గా వడుమం గొ
న్నెలమొలక నిలిపెనో యన, దిలకము కప్పురమున నొకతె ♦ దీర్చెం జెలికిన్.

చంద్రభానుచరిత్రము, ఆ 5 పద్య 163, 164.

సీ. ఫాలభాగమున వ♦జ్రాలపాపటబొట్టు, తళుకుతళుక్కని ♦ తాండవింప
గరసరోజముల బం♦గారు గాజులు రత్న, కంకణమ్ములు గల్లు♦గల్లు మనఁగఁ
జెమటచే జాతిన ♦ చికిలి కస్తురిబొట్టు, ఘుమఘుమ యత్తావులఁ ♦ గుమ్మరింప
మెఱుఁగారు కమ్మలు ♦ మృదుకపోలములపై, ధళధళ తాఁకంతులు♦దళుకులొత్తఁ
గీ. గొప్పముడి వీడ నుదుట ముం♦గురులుగూడ,గుబ్బచనుదోయిహారము♦ల్గునిసియాడ
నీటువగమీఅ వన్నెకా♦నికి మిటారి, దమక మెదవంటసంపెఁగ♦లైల మంఁచె.
గీ. చెండ్ల గెలిచిన మెఱుఁగు పా♦లిండ్లతోడ, బీరములు చూపచ్చుజం♦బీరములను
జించి సారస్య మం♦తయు ♦ వంచినట్లు, నిమ్మపండ్లరసంబుల ♦ నెలఁత యంఁచె.
ము. తరుణీరత్నము బాల కైతకదళో♦దంచన్న భాగ్యింబులన్
గురులన్ మెల్లనఁజీపి పాయ లిడి చి♦క్కుల్ పాయఁగాఁబాగ్యిముచున్
గరపంకేరుహరత్నకంకణ ఝణ♦త్కారంబు తోరంబుగా
వర గంధామలకంబుఁ బెట్టెనుసుధా♦వారాశి లోల్పట్టికిన్. 2844
ఈ. జాఱుపయింటఁ జెక్కి బిగి ♦ చన్నవ నిక్కఁగ బాహుమూలశృం
గారరుచుల్ వెలిం బొలియఁ♦గా నగుమోము చెమర్వ రత్నకాం
చీరవముల్ సెలంగ నభి♦షేక మొనర్చె లతాంగి వానికిన్
మారునిమాఱుసాగర కు♦మారునిఁ బట్టము గట్టెనో యనన్. 2845
పీ. పసమించు మాదర♦పాక పోరువలచేఁ, దడియారనొత్తి కుం♦తలము లార్చి
సాంబ్రాణిధూపవా♦సన నించి జవ్వాది,చే నంటుచును కురు♦ల్చిక్కు దీర్చి
ఆరవిరి విరిజాజి♦విరులు జుట్టిన జాఱు, పిగను జంటరుమాల ♦ సాగనుపఁతిచి
తళుకునిచ్చలపుపె♦త్తమ్మిపూల బవంతి, పుట్టంబు హొయలుగాఁ ♦ గట్టనిచ్చి
గీ. కమ్మకస్తురిచేఁ దిల♦కమ్ముదీర్చి, యొంటివజ్రంపుబాపలీ ♦ లుంగరాలు
చేసరాలును సరిపెణల్ ♦ చిలుకతాళి, పంకజేక్షణ వాని క♦లంకరించె. 2846
తారాళశాంకవిజయము, ఆ 3 పద్య 9—13.

చ. నడు మసియాడఁ జన్నగవ ♦ నాట్యము సల్పఁగ రత్నహారముల్
దడఁబడి డోలికాకలనఁ ♦ దారొక్కిన వేణిచలింప నెమ్మొగం
బొడలును జెక్కుట్టములు ♦ నొయ్యఁ జెమర్వఁగఁ గంకణంబు లే
ర్పడి రవ ముప్పతిల్ల నొక ♦ భామ తలంచెఁ గవీంద్రహారికిన్. 2847
చిల్హణీయము, ఆ 3 పద్య 20.

ఈ. కంకణనిక్వణంబు ఘులు♦ఘుల్లున త్రోయఁగ పోలపాలిదా
టంకరుచు ల్వెలుంగ నుదు♦టం జిటు చెమ్మట గ్రిమ్మ హారముల్

కుంకుమ గంధపు న్వలపు ♦ గుబ్బలపై నటియింప నొక్కడే
డాంకనిభాస్య భూపతికి ♦ నంచె నుగంధపు నూనె నత్తఱిన్. 2848

కవిరాజమనోరంజనము, ఆ 5.

క. సంపంగినూనె యంచెన్, శంపాంగి కిరీటి కొకతె ♦ చనుదోయి పిసా
రింపం గీల్జడ కటి నటి, యింపన్ గిటకిటని కా కొ♦కింత చలింపన్. 2849

క. కలశస్తని మణికంకణ, కలశస్తనినాద మెలయఁ♦గా నొకతె వడిన్
దలఁ బాగిమి పసిఁడి కొప్పెర, జలములు చెలు లంది యొసఁగ♦జలకం బార్చెన్.

విజయవిలాసము, ఆ 3 పద్య 79, 80.

చ. కురు లరపీడ దివ్యమణి♦కుండల రోచులు గండ భాగ భా
స్ఫురముల నోల లాడఁ గుచ♦శైల యుగంబున ఘర్మవారికో
ల్కరములు గూడ మధ్యమప♦థం బసియాడ ముదంబుతోడఁ జా
తురిఁ దగు నొక్క పోడి యల♦తొయ్యలికిన్ శిరసంచె నూనియన్. 2851

చంద్రికాపరిణయము, ఆ 6 పద్య 15.

సీ. గురుకుచంబులఁ దెనఁ♦గొన్న హారావళు,ల్పయ్యెదచెలువడి ♦ బయలరాఁగ
నరచందమామతో ♦ సరివచ్చు నిటలంబు,ప్రేఁ గుంతలంబులు ♦ పరుగులెత్త
దిటముచాలక గిట♦గిటమను కాఁదీఁగె, యంబరావృతి నసి♦యాడుచుండ
శ్రీమసమున్మూల♦నిశ్వాసానిలము తాఁ,గొన భృంగములు గుంపు♦గూడి చేరఁ

గీ. జెలఁగి నెమ్మొగమునఁజిఱు♦చెమటలూరఁ,గలితకంకణఝణఝణ♦ధ్వానమెసఁగ
మానవతియోర్తుసంపెంగ♦నూనెయంచె,నతిముదంబునఁబొంగియ♦య్యతివకపుడు.

సీ. కపురంబుజవ్వాది ♦ కమ్మకస్తురి హరి,ద్రయుఁగూర్చి నలుఁగిడె ♦ రమణియొకతె
గమ్మనవలచు చొ♦క్కపు మంచిగంధపు, టటకలివెట్టె వా♦మాక్షియొకతె
సలిలశాలకుఁదెచ్చి ♦ చలువరావలకపై, నిలిపె మక్కువతోడ ♦ లలనయొకతె
బంగారుబిందెలఁ ♦ బన్నీరు దొరలించి, జలకమార్చెఁ గడంక ♦ నెలఁతయొకతె

గీ. జిలుఁగు దువ్వల్వ ♦ కెంగేల నలవరించి, కదిసి తడియొత్తె నొక్కఁపం♦కజదళాక్షి
వ్రీతచెఱఁగుల చెంగావి♦వలువఁగట్ట, నిచ్చెనొకబాలికామణి ♦ యిందుముఖికి.

చ. నలినదళాంతవృంత పవ♦నంబులచేఁ బడియార్చి పెన్నెఱు
ల్లలయఁగ దువ్వుచుం గునుమ♦గర్భముగాఁ జెలియొర్తుకై శిరం
బలవఱుపం బయోజముఖి ♦ యాస్యము చూడఁగ నొప్పె నయ్యెడన్
లలితమిలిందబృంద పరి♦లక్షిత ఫుల్లనవోజమో యనన్. 2854

ఉ. పంకరుహాక్షికి న్నిటలభాగమునం గొనగోరఁ దిన్నఁగాఁ
గుంకుమ రేఖదిద్దె నొక కుంజరయాన సరోపచిత్త మా
నాంకధనుర్విముక్త దళితాఖిలపాంథశరీర శోణితా
లంకృతవిభ్రమాశుగను లక్ష్మణలక్షితలీలఁ బోల్పుగన్. 2855

క. ఉడురాజబింబవదనకుఁ, గడఁకం గడకన్నులందుఁ గజ్జలమిడె న
య్యెడ నొకపడంతిచెలువల, కెడు చాతుర్యమున సొగను కెట్టించంగన్. 2856

చ. పొలఁతు లమూల్యదివ్యమణి భూషణ పేటికఁదెచ్చి యందులోఁ
గల మణిభూషణావళులు గన్గొని కాంచనపద్మపత్త్రి మం
జులమగు లేమ పైఁ జొబగుఁ జూచి సఖీమణి మేని కాంతితోఁ
దులగన వీవిభూషణతతు ల్నిజ మంచు వచించి రయ్యెడన్. 2857

క. అద్దముఁజూపెను జెలికొక, ముద్దియ సఖి నీదు ముద్దు మోము సమమనం
గద్దటికశిఁదెచ్చితి నీ, వద్దికి నిచఁచూడుమనుచు వచియించుగతిన్. 2858

ఉ. అంగనయొర్తు పీఁటయిడి నంబుజలోచనయొర్తు రాజమా
ర్గం గడు వేడ్క నం దునిచె లేమ యొకర్తు నృపాలదత్త రా
త్నాంగద ముఖ్యభూషణము లందుకొనెం గలకంఠియొర్తుతె
చ్చెం గనకస్థ సౌరభవశీకృతతైలము బైడిగిన్నియన్. 2859

చ. కులుకుమిటారి గబ్బిచనుఁగొండల హారలత ల్నటింపఁగాఁ
గలనినదంబుతోడఁ గర కంకణము ల్మారయంగఁ జూర్ణ కుం
తలములు ఫాలభాగమునఁ దాండవమాడఁగ సంతసంబుతో
నలికులవేణియొర్తు శిర సంచె నృపాలక చక్రవర్తికిన్. 2860

చ. గిటగిటఁ బేదకాను పడఁ కింపుచుఁ గస్తురి వల్గువెట్టె ను
త్కటకటకధ్వనుల్చెలఁగఁ గామినియొర్తు శిరోరుహాంబులం
దటకలివెట్టె గందమున నంగనయొర్తు కటీతటీనట
త్పటయగుచున్ రయంబున నృపాలకమౌళికి సంతసంబుగన్. 2861

క. కైదండయొసఁగె నపుడొక, పైదలి నడపించె నలిల భవనంబునకున్
వేదండయాన యొక్కతె, యాదరమున నవ్వనుంధ రాధీశ్వరునిన్. 2862

చ. అనుపమరత్నపీఠమున నద్ధరణీవిభునుంచి, యొక్క మా
నిని మణిపూర్ణకుంభములనించిన గొజ్జఁగినీరుముంచి మ
జ్జనమొనరించె నొక్కనవసారసలోచన జిల్గుదుప్పటం
బునఁ దడిలొత్తెఁ దొన్నెలు భూపవరాగ్రణికిన్ రయంబునన్. 2863

క. జలజాస్యయొకతె జిలుఁగుం, జలువలుదెచ్చి యొసఁగె నొకసతిగ్రద్దియిడెన్
గలకంఠియొకతె కస్తురి, తిలకముఁ గొనగోర దిద్దె ధీరాగ్రణికిన్. 2864

వాసవదత్తాపరిణయము, వ. వీ. ఆ 5 పద్య 36—50.

సీ. చెక్కుటద్దములపైఁ జెమటబిందువులూర, గస్తూరి తిలకంబు గరఁగిజాఱఁ
గరకంకణంబులు ఘల్లుఘల్లని మ్రోయ, నలువంక బసిఁడి వెన్నెలలుగాయ
స్తనభారమోర్వక దనుమధ్య మపియాడ, నిండుమోహంబుతో నీఁదిపోడ
గబ్బిపిఱ్ఱెపుటుబ్బు గుబ్బచన్నవపొంగ, బాహుమూలోజ్జ్వల పర్భధలెసంగఁ
గీ. గటితటంబున గీల్జడ నటనమాడ, ఘనతరంబైన నిట్టూర్పు గాడ్పుతోడఁ
దాళిగంబుప్పు సంపెంగ తైలమంది, దమకమెడనాటిహారికి రాధవధూటి.
గీ. చెలుల చేలాగుగొనిలేచి కలికియిడిన, పాదుకలుమెట్టి రాసపీఠిమెఱసి
మేటిమగరాలముక్కలి పీటమీఁదఁ, గౌరి కూర్చుండెమజ్జన సడినమునను.
క. లికుచకుచశైలికత్తతి, లికుచరసంబిడియునఘర చేఖలచేనొ
క్కొకటెగడిచెక్కడలింపుచుఁ, బ్రకటితఘననీలకేశ పాశంబందున్. 2867
క. కుంకుమనలుఁగిడె నాచెలి, పంకజదళనేత్రి మేన భాగములోనన్
లెంకగు ననురాగరసం, బింకఁగ జెలుదీని ఘనున కర్పించె ననన్. 2868
క. గంధామలకము చ్చెట్ట ను, గంధేభనమానయాన గని పరికరముల్
గంధతిలులంది యియ్యఁగ, గంధర్వతీర్థపున కపుడు గరమెదఱిర్పన్. 2869
గీ. పసిఁడిపిండులచేముంచి కడఁగులీయ్య, జలకమార్చెను జెలువగొ జ్జంగినీట
గమణునకు రాధవిధసా క్రమ్యమునకుఁ, బెలఁగివట్టభిషేకంబుఁ జేసెననఁగ.
సీ. కురులార్చెనొకలేమ నుదటినొక్కఁ బెఁపిన, పరిమళసూనసూ సములనుంచి
సిగచైచె నొకభామ నిగనిగ తాయెతుల్, గీలించె జంటకు మూలుగట్టి
విరులచే నొకరామ విదళించి పన్నీట, వచనిచ్చి గంధవ్యాధిజమిఱిచె
బటమిచ్చె నొకచాన యటువిచ్చె నలఁగఁగ, నీకతాళములట్ట నెరికగట్టి
గీ. తిలకపతియొస్తు కస్తూరి తిలకమునిచె, గంధగజయాన యొక్కతే గంధములఁదె
తొడవుతొడవోర్తు రత్నాల తోడవు లిడియె, శౌరికినిజాల నయ్యలఁ కారవేళ.

రాధికాసాంత్వనము, ఆ 1.

చ. కురు లలికంబుపై నెనయఁ గ్రొంజెమటల్ జనియింప ముత్తెపున్
సరులు వెనంగులాడఁగఁ గుచంబులు నర్తనసేయ నిద్దపున్
ముగుద్దన నాసికాగ్రమణి మోవిని జిందులు ద్రొక్క నేర్పునన్
శిరసునఁ జెమి మంటె నొక శీతకరానన చంద్రమౌళికిన్. 2872

శ్రీ. ఆనసూయారుంధతులను, వనితామణు లిర్వురను ను♦వర్ణఘటయుగం
బును గొని నోయము నించుచు, ననుపమగతిఁ జేసి రతని ♦ కభిషేకంబున్.2873

క. తడి యొత్తె నొక్క కోమలి, పడఁతి యొకతె యిచ్చె మృదుల♦పరిధానంబుల్
మృడుమేన నొక్క భామిని, కడఁకం గర్పూరయుత ను♦గంధం బలఁదెన్.

ఉ. కన్నులు రెండెకావు వెద♦కన్మతి యొక్కటి యున్నదోచెలీ
యెన్నఁడుఁ జూడ మమ్మ యిఁక ♦ నించుక కాటుకఁ దెమ్మటంచు వా
సన్నుత జేవతాళికిని ♦ జందర్శికీట సమేత చూళికిన్
గన్నియ యొర్తు కన్నులను ♦ గాటుకఁ దీర్చెను సూటిమీఱఁగన్. 2875

మూర్తత్రియోపాఖ్యానము, ఆ 6.

సీ. కస్తూరియును పచ్చ♦కర్పూరమును గోవ, జవ్వాదియును మంచి ♦ చందనంబు
పన్నీటఁ బదనిచ్చి ♦ పంకంబుగాఁ జేసి, యంచుల నటకలి ♦ యమరఁ బెట్టి
గంగాజలంబులఁ♦గలయ మజ్జన మార్చి, పంచవర్ణాన్నంబు ♦ పడసిపైఁ
దివ్యాంబరంబుల ♦ దేహంబు తడి యొత్తి, కురులు నున్నగ ధూప్♦కొవ్వు వెట్టి
గీ. ధాళధళి మగు బహు పుష్ప♦దామకములఁ, జెరయ కబరీభరంబున♦నిండ ధూపమి
శ్రసల మృగమదతిలకంబు ♦ పొసఁగ వెట్టి, చెందుమణిదర్పణంబును♦జేతి కిచ్చి.

వైశ్యపురాణము, ఆ 8.

ఉ. నరులఁ దెనంగ లేఁదెమట ♦ జాలుగొనంగఁ గురు ల్వీడంగఁ గొల్వి
వ్వీరు ఱురలంగఁ బైఁటచెఱఁగింపుగ వోరిపిలంగ గుబ్బచ
న్నెఱుగు లెఱుంగఁ గొను జవ♦మించు లెపంగ నగల్ మెలంగఁగా
గురుకుచ యొర్తు బిల్వఫల♦కుం దల యంచె నసేకభంగులన్. 2877

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

ఉ. సూటికాటుకనేల ♦ మిఱుమువాల్చన్నుల, సొగసైనకోగంటి♦చూపు లాలయ
ఒలుకెంపు బాజుబం♦దులు డాల్ మెఱయుముద్దు, గులుకుచంకలు మేలి♦తఱపులీన
మనుబోటి చనుదోయి ♦ నెన లేని బరువున, నలరి గౌ నల్లల♦నాడు చుండ
సన్నంపుమేల్ బురు♦సారంగుచీరపై, ముత్తరుల్ సరులతో ♦ నెత్త మాడఁ
గీ. జొక్కతోఁగూడుచందురు♦సొబగుదెల్పు,ముత్తియపుఁజేరుచుక్క-బల్ ♦ముంగురులను
జిందులాడంగనేసఁబ్రాల్ ♦శిరమునందిడి,యెలమిఁదలయంచెదొరకొక్క♦యిందువదన.

క. నలుఁగిడె మెయి నొక రమణీ, తిలకము జలకంబు లార్చె ♦ తీయగ నొకరా
చిలుకలకోలికి మిటారము, గులుకం డఁకొంత్తె ముద్దు♦గుమ్మ నృపునకున్. 2878

క. చెందిరపుం దిలకం బొక, మందగమన యిడె లలాట♦మధ్యంబున వా
నందమున నొక్క సుందరి, యంద మమర నెదుట నిల్వ♦టద్దము నిలిపెన్.2880
కవిచకోరచంద్రోదయము. ఆ 1.

క. తలయం బె నొక్క యలికుం,తల సంపెఁగనూనె రఘువ♦తంసున కిందో
పలఖచిత కనకమయ శం, వలయ ఝుంఝుణరవంబు ♦ వలనుగఁ జెలఁగన్.

క. నిటలతటవిస్ఫు ట బు,ద్బు ద్రోలాలక యగుచు నొక చ♦కోరదృశ సము
త్కటహార్ష ం గండపు, టటకలి వెట్టెం బ్రభాక♦రాన్వయమణికిన్.2882

చ. జలజ మమర్చె నొక్క జల♦జాతవిలోచన యొక్క నీలకుం
తల మడిదొ ట్టె నొక్క రవ♦సం బిడె నొక్క సుధాకరాస్య వి
చ్చలఁడి సైఁడిగద్దియ యొ♦సంగె వెలందుక యొర్తు పెన్నెఱుల్
మెలఁత యొకర్తు దువ్వె నెల♦మిం గొనగోరుల రామమూర్తికిన్. 2883

సీ. కమనీయనవరత్న♦ఖచితకోటీరంబు, శిరమున ఘటియించెఁ ♦ జెలువ యొకతె
వికసితమణిబద్ధ ♦ మకరకుండలములు, వీనులఁ గీలించె ♦ వెలఁది యొకతె
గొనబువన్నియమీఱు♦కనకకేయూరముల్,భుజముల నెలకొల్పెఁ♦బొలఁతియొకతె
రాణించు తెలితిఘ్కు♦టాణిముత్తెపుఁ బేరు, లురమునఁ గొనఁగూర్చె♦నువిదయొకతె

గీ. వీరవిజయూఁకి మన్నెకు♦మారబిరుద, మైన ఘనగండపెండేర♦మంద మలరఁ
బాదములఁ బాదుకొల్పెను ♦ బడఁతియొకతె,నిండుపేడుకరఘువంశ♦మండనునకు.
రామచంద్రోపాఖ్యానము, వా. వేం. ఆ 2 పద్య 119—122.

చ. ఒక యినుకై వివాదము మ♦హోద్ధతి గల్గినఁ జక్రివాకు లూ
రక యనిఁ జేయఁ జేటి కొగి♦రాఁ దమ గూడులఁ దొక్కులాడు మా
డికి అవికం గుచంబులు గ♦డిందితనంబునఁ జిందు లాడఁ బూ
యక యొక యింతి యేని తల♦యం బెను సంపఁగినూనెతో రహిన్. 2885

సీ. ముంగురుల్ చెదరిపో♦మునన నాడఁ దమ్మిపూ,సైనాడుబంభర♦పాళిఁ దెలుప
బిగువైనకంచెలఁ ♦ బింపిఱ్ఱుగూయు చ,న్నవలఁబడ్డ జ♦క్కవలఁ దెలుపఁ
గొనున్నకడియముల్ ♦ గలుగల్లుమనిమ్రోయ,నుమచాపమార్వీస్వ♦నములు దెలుపఁ
జెక్కిలిదోయిని ♦ జెమటజాఱఁగ శశి, శిలఫలకసౌవ♦ములను దెలువఁ

గీ. జిన్నముక్కెరముక్కునఁ ♦ జిందులాడ, మేలిపయ్యెదజాఱ ధ♦మ్మిల్లమూడ
లతిచంపక కుసుమత్తె♦లంబుతోడఁ, జక్కఁగారాణితలయం బె♦నొక్కప్రోవ.

గీ. గమగమయటంచుఁ దావులఁ♦గ్రమ్మ్ముకొనఁగఁ,జెలఁగుకస్తూరియంగునఁ♦జిక్కఁదంబు
మెదిపి యాయొడయని నునుఁ♦మేనినొక్క,కలుపకంటుల మేల్చంతి♦నలుఁగులిడియె.

క. పనితా పల్కుఱు నలుఁగుల, పనికోర్వనటంచు నెంతో ♦ బడలితివిగదే
కనలకయిపుడెటులనిలుతు, పని రాణికి నొక్క మగువ ♦ యటకలి నిడియెన్.

గీ. ఇరువురను వేఱువేఱుగ ♦ గరుడుసాల, లోకిఁదోడ్కొనిపోయి తఁగ్రుక్కలపసిండి
గద్దియలనుంచి నురుగున ♦ రుద్దికురుల, గీరుచును వైనగొ గి ♦ సీరుబోసి. 2889

వ. నిడుదపెన్నెఱులను ♦ దడియొత్తి నొకయింత, తొడవైఁగిలతీడి ♦దుశిచెనొకతె
విదిలించి కీల్గంటు♦వేసెనొక్కతెవలంది, ముడియందుఁ బూవ్వుల ♦ ముడిచెనొకతె
నిలువుటద్దముమోల ♦ నిలిపెనొక్కఁడంతి, తీక్షణము మోమునఁ ♦ దీర్చెనొకతె
యత్తరుజవ్వాజి ♦ నలఁది నొక్కఁడంతి, కొల్లగాఁ [illegible] ♦

గీ. రవణసులమేనఁ గీలించె ♦ రమణి యొకతె, పూలసుగంటలపీ చెఱఁ [illegible]
సింగపుంబీటలను వేసె ♦ చెలియయొకతె, కుకుపఁగాఁ బెట్ట నట్టి ♦ [illegible]

కవిజనచకోరచంద్రోదయము, ఆ 4 పద్య 16 —173.

ఉ. పంపెఁగనూనె నంటి పెలు♦చున్ బనపూనఁగ నల్లు వెట్టె మే
ల్కొంపుల నత్తు సొంపు దుల♦కింపఁ బునుంగు చనుంగవం గుభా
రింప మెఱుంగు ముంగురులు ♦ లేఁజెమటం బడ నై నటింప నై
లింపవధూసమాన యొక ♦ లేమ మురాసుగమగ్న భేదికిన్. 2891

భద్రాపరిణయము, ఆ 4 పద్య 52.

ఉ. అంతట నొక్క రాజముఖి ♦ యంతిపురంబున రాజనందను
న్వింతచొకాటపుంబనుల ♦ పీఠికపై నిపసింపఁ జేసి తా
సంతస మాత్మ నుప్పతిల ♦ సంపఁగ నూనియ నంతఁ బెన్నెఱుల్
కంతు నుణంబు లిట్టటు మె♦లంగకయుండఁగ మందుఁ బ్రోమెనాన్. 2892

ఉ. కోమలియొర్తు రామతున♦కున్ మృదు సుందర మైన మేన గం
ధామలకంబు వెట్ట నొక ♦ యంగనయుం జతురోక్తి రూఢిగం
ధామలకంబు చేతనె నృ♦పాత్మజు నేనభిషిక్తు జేయుదున్
లేమరొ యంచుఁ బల్కి యటు♦లే పచరించె సమంచితంబుగన్. 2893

ఉ. కుంతలముల్ నృపాత్మజున♦కుం దడియార్పఁ గడంగి యొత్తె సీ
మంతిని యొర్తు నేర్పు మెయి ♦ నద్దిన కొంగున నద్దకుండ న
త్యంతము సన్నపున్వలిపె ♦ మల్లనఁ జొన్పినకేల యామినీ
కాంత భునాంతరంబునకుఁ ♦ గౌముదిఁ బర్వఁగఁ జేసినట్లుగన్. 2894

సీ. ఒయ్యార మొలయంగ♦నోరగాసిగవైచి, పువ్వుపెత్తులుచుట్టెఁ♦బొలఁతియొకతె
నుదుటఁ జెన్నొదలిర్పఁ ♦ గుదురుగాఁ గళ్యాణ, తిలకంబలరింపఁ♦గలికియొకతె

మెలపుతో నలపుతోఁ ♦ గలపంబుసెమ్మోనఁ,బొలపంబుగనలంచె♦వెలఁదియొకతె
రతనంబుల హారంగు ♦ జతనంపుటపరంజి, రవణముల్ గయిసేసె♦నువిదయొకతె
గీ. తలను భాగయు మహతాబు♦నిలువుటంగిఁ, బచ్చపూవన్నెల షరాయి♦పావదోయి
చేరుమాలను మెఱుఁగుకై♦జారుఁబతికి,నకియలుధరింపఁగనొసంగి♦రొకతెయొకతె.

రామరాయవిలాసము, ఆ 3 పద్య 143—146.

సీ. కురులు చిక్కులు తీసి ♦ క్రొత్త సంపెఁగనూనెఁ,దలయంపెజిలుకల♦కలికియొర్తు
పచ్చకప్రిముచాయ ♦ పనుపున మేదించి, నలుఁగిడె సెమ్మోను♦నాతి యొర్తు
మంచిగంధపుఁ దావి ♦ మించి గుబుల్కొన, నటకలి తల నిడె ♦ నతివ యొర్తు
బంగారు బిందెల ♦ బన్నీరు గొని వచ్చి, జలకంబు లాడించెఁ ♦ జెలువ యొర్తు
గీ. నీరు ముమ్మ్రుతలచుట్టు♦నెఱయఁదిర్పి,తడవుమనుమనిదీవించెఁ♦బడఁతియొర్తు
రతనములపీఁట దొర దిగి♦రాఁగనెదుట, నిలిపె బంగరు పావలు♦నెలఁతయొర్తు.

రసికజనమనోరంజనము, ఆ 4 పద్య 72.

—♦ పురాలంకారము. ♦—

సీ. ఘనసారచందన ♦ కలితజలంబుల, లలి మణివేదిక♦లలుకువారు
దారాగణోదర ♦ తారమౌక్తికములఁ, జెంపార ముగ్గులు ♦ పెట్టువారు
మణిమరీచులు నభో♦మణిదీధితులఁ గప్ప, నెలమిఁ గేతన తతు♦లెత్తువారు
నుకుమారపిప్పల ♦ చూతపల్లవములఁ, గడఁగి తోరణములు ♦ గట్టువారు
గీ. సౌధవాతాయనంబుల ♦ సరసమొదవ, మంచి ధూపంబు లెలమి న♦మర్చువారు
జారు మంగళ ధీర ఘో♦షములువెలయ,మించితూర్యములొగినివా♦యించువారు.

భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 2562.

సీ. స్వర్ణపరిచ్ఛద ♦ స్వచ్ఛకుడ్యద్వార, లలితగోపుర♦ట్టాలకంబు
ఫలపుష్పమంజరీ ♦ కలితరంభాస్తంభ, పూగపోతాదివి♦భూషితంబు
ఘనసారకస్తూరి♦కాగంధజలబంధు, రాసిక్తవిపణిమా♦ర్గాంచితంబు
మానితనవరత్న ♦ మయరంగవల్లీవి, రాజిత ప్రతిగృహ♦ప్రాంగణంబు
తీరంబు దూరంబు ♦ తీవ్రసల్లాప,కీరంబు కూరిరంబు ♦ కిన్నరమంజు,
వాదంబు ఖేదంబు ♦ నవచంద్రికాంత, వేదులు నూదులు♦విరచితోద్యాన
చూతంబు భూతంబు ♦ సురభికస్తూరి, పూతలు రోతలు♦పూర్ణచంద్రికలు
మెఱపులు వెఱపులు ♦ మెత్తనిదూది, పటుపులు మటుపులు ♦ పరిభృతసమితి
కూఁతలు ఘాతలు ♦ గొదమతుమ్మెదల, మోఁతలు వేఁతలు ♦ ముద్దురాయంచ
యురువులుపరువులు♦మోహంపుఁజెలుల,సరసముల్ విరసముల్ ♦చందనానిలపు
మెలఁకువ యలఁకువ ♦ మేల్మిచెంగావి, జిలుగులు సిలుగులు ♦ చివురుఁ జప్పరపు
బొంతలు వింతలు ♦ పూఁబోదరిండ్లు, కైంతలు పంతలు ♦ కమనీయసరసి
బిసములు నుసములు ♦ పృథుమకరంద, రసములు విసములు ♦ రమ్యహిమాంబు
పూరంబు గాదు క♦ర్పూరంబుసేదు, వీరుండు మారుఁడీ♦విధమునుగాక. 3161

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. భా 1.

క. సతి కిహపరసౌఖ్యములకుఁ, బతియె నిదానఁబు చూవె ♦ పరికింపంగా
బతి నెడఁ బాసి చరించెడు, సతికిన్ వృథగాఁబె సకల♦సౌభాగ్యములున్ 3162

ఉ. కోరిక లెల్లఁ జాలనొడఁ♦గూర్చు ప్రియుం డెడఁబాసినట్టిపం
కేరుహపత్రిలోచనకుఁ ♦ గీరము వైరము హార మెంతయున్
భారము మంచికప్పురపుఁ ♦ బల్కులు ముల్కులు పచ్చవెచ్చళ్ళం
గారవనాంతరాశిశి♦కాంతపువేదులు నూదు లారయన్. 3164

క. ఓ మునిరాజతనూభవ, సోమునిఁ బెడఁ బాసియున్నఁ ♦ జూడం దగునే
యామిని యట్ల తలంపఁగ, భామినియును భర్తృనాథుఁ♦బాసినవేళన్. 3165

హరిశ్చంద్రోపాఖ్యానము, శంక. ఆ 3 పద్య 161, 162.

వితంతువు.

సీ. ఓర్పుమై నుప్పిండి ♦ నుపవాస ముండనీ, మగనాలి సరివోల్పఁ♦బగదు విధవ
సద్భక్తి దేవతా♦ర్చనము సేయంగనీ, మగనాలి సరివోల్పఁ♦బగదు విధవ
ఆళి నానాదివ్య♦దేశముల్ దొర్కొనీ, మగనాలి సరివోల్పఁ♦బగదు విధవ
తిరిగి నానాపుణ్య♦తీర్థంబు లాడనీ, మగనాలి సరివోల్పఁ♦బగదు విధవ

గీ. నిదురి మేళ్కాంచి కేపాడి♦నియమపరత, సహిమభానుని వీక్షింప♦కటక మున్న
తగదు వీక్షింప నరునకుఁ♦దల్లి వదిసె, నత్తిగారిని దప్పించి♦యన్యవిధవ. 3166

ఉ. జీవముతోడఁబాసి యశు♦చిత్వముఁ బొందినమేను గంధతో
యావభృథాభిషేకము స♦హస్రఘటంబుల నాచరించినన్
బోవన మూసె యట్ల పతిఁ♦బాసి వితంతుత్వ మొందినట్టి రా
జీవదళాయతాక్షి యశు♦చిత్వము వాయదు వే లెఱుంగులన్ 3167

కాశీఖండము, ఆ 2 పద్య 83, 85.

సీ. ఉపవాసములఁ దద్ది♦యును గృశింపక మేను,డిండిచేఁ బోషించుఁ♦చుండె నేని
మస్తకాంబరముల♦ మాలిన్యభావంబు, నందక పన్నెఁ♦బట్టయ్యె నేని
దానధర్మముల న♦ర్థంబు వెచ్చింపక, కట్టిడియై కూ♦డఁ♦బెట్టె నేని
తనపుట్టినింట వం♦చనతోడ నిల్వక, పారుగిండ్లఁ పాలయి♦ తిరిగె నేని
గీ. సంతతంబును శ్రీహరి♦స్మరణ లేక, కఱకుఁదనమున దుర్భాష♦లఱచె నేని
విధవ వెనిమిటితోఁగూడ♦వివిధనరక, మందుఁ గడు♦గుఱుతు లేక.
క. నాలుకయును దాలువులను, నీలరుచింగే గనేని♦ నెఱిచరణంబుల్
నేల సరిమోపవేనియు, వాలాయము నది వహించు♦నైధవ్యంబున్. 3169
క. కంతునుఖకేళిఁదేలువి,తంతువుతో నెవ్వఁడే న♦తఁడు దన పుణ్యం
బంతయుఁ గోల్పడి కూలు ని,రంతరమును గౌరవాదు♦లగునరకములన్. 3170

జైమినిభారతము, ఆ 3 పద్య 34-36.

సీ. అనిశంబు దివ సాంత♦మందు హవిష్యంబు, నేకవారము భుజి♦యింప వలయుఁ
దైలంబు దివ్యవ♦స్త్రంబు గంధద్రవ్య,మంజనంబును జండ♦నాదికములు
శంఖసింధూరభూ♦షణములు వర్జించి, సంతత మర్థి ని♦ష్కా♦మ యగుచు
మలినాంబరము విచ్చి♦వలనుగా ధౌతాంబ,రముఁ దాల్చి హరిని ది♦రంబు గాఁగ
గీ. మదిఁ దలంపుచు భక్తిఁ దత్పదసరోజ, పూజ సేయుచుఁ బురుషుని♦బుత్ర్తిసమునిగాఁ
దలంపుచు విధవాది♦కంబు విడిచి, పృథ్వి వర్తింపఁగాఁ దగు♦విధవకాంత.

కృష్ణజన్మఖండము, ఆ 6.

పతివ్రతలకనర్హధర్మములు.

సీ. పరమేశ యానతి♦ పైకొనిచి రాత్రిసి, యనుపేక్ష్లు గల వధ♦ర్మాంగనలకు
వ్యభిచారతత్పర♦త్వంబు వారికి నెల్లఁ, గల దనుఁ రాంశజ♦కార్యనిరత
దనయిచ్చఁబోలియించు♦ధనధాన్యములఁ చలఁ,గృపతియు భోగపరాత్మ♦యోష్ణగలదు

పైకాచి కోరినన♦ధర్మపుత్నీలయందు,నిస్నేహ గృహకార్య ♦ నిపుణ గాదు
గీ. కలహశీల రాక్షసి సయి♦కంబు లేదు, బొంకు వల్క్ర చెప్పడు నిద్ర♦వోపుపీత
లజ్జ యిందలు నాథుకు♦లంబువారి, దురిత మొందించి పోదురు ♦ నరకమునకు.
అ. ఎఱుక గలిగి పిదప ♦ నేనియుఁ బతిభక్తి, గలిగి ధర్మమోపి ♦ చలిపి కాంతి
గలిగియున్న మున్ను♦గలపాపములు వాసి,పురుషునోడదివిఁడు♦ బోవఁగండ్రి.
అ. ఆట్లుఁగాక పతుల ♦ యంతిమసమయంబు,నందుఁ జింత దక్కి♦యనుమరణము
నేసి లేని నుగత♦సిద్ధించుఁ బతిసమే,తంబు గాఁగ నన్ని♦తంబినులకు. 3174
క. ద్విజభామినికి నధర్మము, పర్వఁ గాంచినపిదప నయ్య♦పత్యము శోకో
ద్విజితయుఁ బతిభక్తియు నై,త్యజించి యనుమరణనియతి♦యుగుట మహేశా.
ఆను, ఆ 5 వ్య 282-302.

స్త్రీధర్మములు

క. ఎట్టి సాధ్వులకును ♦ బుట్టనియింట్లను, బిడ్డకాల మునికి ♦ తల్లి తగదు
పతులకడన యునికి ♦ సతులకు ధర్మవు, సతుల కేడుగడయుఁ ♦ బతుల చూవె.
క. పతిహీన లయినభామిను, లతిధనవతు లయ్యుఁ గులజ♦లయ్యును వనలం
కృతి లయ్యెదు మాంగిల్యర,హిత లయ్యెదుఁ గృపణవృత్తి♦నిదియు మొదలుగాన్.
భారతము, ఆది. ఆ 4 పద్య 65, 228.
సీ. పతిపూదిగా సతు♦లెన్నందుఁ బరపురు,షార్థినుల్ గాఁ జన♦వన్యపురుష
సంగమంబునఁ జేసి ♦ సకలపాతకములు, వనుఁ బరిగ్రహభూత♦లయినసతుల
కిట్టిమిర్యాద ♦ యిమ్మనుష్యుల కెల్లఁ, జేసితి లోకపరి♦సిద్ధి గాఁగ
వని ధర్మ్య మైనమ♦ర్యాదమానవులకుఁ, దద్దయు హితముగా ♦ ధర్మమూర్తి
అ. యజ్ఞథవసమా♦నుఁడగు శ్వేతకేతుండు, నిలిపె సదియు ధారు♦ణీజనంబు
నందు లోకపూజ్య♦మై ప్రవర్తిల్లుచు,నుండె శిష్టసంభా♦వ్యుఁడిక్ జేసి. 3178
క. పురుషులచే ధర్మస్థితిఁ, బరిగ్రహింపంగఁ బడిన♦భార్యలకు నిరం
తరము నిజపురుషభక్తియుఁ, బరపురుషవిసర్జనంబు ♦ బరిచిత మయ్యెన్. 3179
గీ. భక్తిచేత నియోగింప♦జడక సతికి, నెద్దియును జేయఁగాదగ ♦ బెద్దియైన
భక్తిచేత నియోగింప♦బడినచానిఁ, జేయ కునికి దోషం బని ♦ చెప్పె మనువు.
ఆదిపర్వము, ఆ 5 పద్య 85-88.
అ. పురుషుకంటె మున్ను♦పఱలోక మేఁగిన, సతియ నోఁచినదియు ♦ సతులలోనఁ
బరపతీసతైన ♦ ఒరమపతివ్రత,యయ్య, జగముచేతఁ ♦ బ్రియ్యఁ బడదె.

ఆ పడినయామిషంబు ♦ పతు లసేక్షించు, నట్లు పురుషహీన♦యయినయంగనతిం
జూచి యెల్లవారుఁ ♦ జులుక నసేక్షింతు, రిదియుఁ బూప మనక ♦ హీనమతులు.

ఆ. సతివిముక్త యయినఁ ♦ బతికిఁ బునర్దార, సంగ్రహంబు నేఁత ♦ శాస్త్రసమ్మతము
పతివిముక్తఁ డయినఁ♦సతి కన్యపురుషసంగ్రహము నేఁత లోక♦గర్హితంబు 3182

ఆదిపర్వ, అ 6 పద్య 253–255.

క. పతిమనను నాఁచికొనియెడు, చతురోపాయంబునీకుఁ ♦ జపలాక్షీ నుని
శ్చితమతిఁ జెప్పెద వినుము, ర్జితమును ధర్మ్యాన్వితంబు న♦శీలంబును గాన్. 3283

చ. పతిఁ గడవంగ దైవతము ♦ భామల కెందును లేదు ప్రీతుఁ డై
పతి గరుణించెనేని గుల♦భామిని భానురభూపణాంబరా
న్వితధనధాన్యగౌరవము ♦ విభ్రుతిసంతతియున్ యశంబు స
ద్గతియును గల్గు నొండు మెయిఁ ♦ గల్గఁ డె యిన్ని తెఱంగు లారయన్. 3184

ఆ. కరము దుఃఖపడినఁ♦గాని యొక్కింతసౌ,ఖ్యంబు ధర్మగతియుఁ ♦ గలుగ దెందుఁ
జూడు మబల భర్తృ♦శుశ్రూషఫలము సం,తతనుఖంబు నంద ♦ ధర్ము వోదవు.

క. కావున నిత్యము సమ్య,గ్భావము పేమంబు నెరవు♦భక్తియుఁ బ్రియముం
గావింపుము నీ పిత్రియు నెడ,భావ మెఱిఁగి యతఁడు దాన♦పైఁబడిమరఁగున్. 3186

మ. వనజాతుండు గడంగి నీదగుగృహ♦ద్వారంబు సేరంగ వ
చ్చె ననంగా విని లెమ్ము సంభ్రమముతోఁ ♦ జెన్నొందునభ్యంతరం
బునకున్ వచ్చిన వాసనాదికరణం♦బుల్ దీర్పఁ దత్పూజనం
బు నియోగించితి నంచు నుండక పిత్రియం♦బుల్ సేయు మీవుం దగన్. 3187

చ. తిరి మురారి నాకుఁ గడుఁ♦దీపుగఁ జెప్పినపల్కు గర్ణినం
గుపలయ సేత్రి నీమనను ♦ గూడినవారికి నైన నెప్డుఁ జె
ప్పనలదు దాన నొండొక నె♦పంబు ఘటింతు రెఱింగి రేని నీ
సవతులు కృష్ణబుద్ధి విర♦సం బగు నీదెసఁ దత్పరాయక్తి చేన్. 3188

చ. సతికి వనుంగు లైవతగు ♦ బంధుల మిత్రుల భోజనాదిన
త్కృతముల నాదరించుచు న♦కృతిమభక్తిపిశేషసంతతో
ద్ధతమతి నై చరింపుము ది♦దీయుహితేతరవృత్తు లైనవా
రితిన భవత్సహాజ్ఞము ♦లైనమ గైకొని కుఁడు మేర్పడన్. 318

క. వీను ప్రద్యుమ్నుఁ డెభవ,త్తనయులగెడ నైన నేక♦తంబున నేకా
సనమున సుఖమునఁ దూష్ణం,బని యొఱుఁగుము సతులచరిత్ర♦లతి దుష్కరముల్.

క. కులవతులును సతులును నిర్మలచరితులును నయినయట్టి ♦ మగువలతోడం
జెలిమి యొనరించునది దు,ర్విలసితవనితాభియుక్తి ♦ విడువుము తరుణీ. 3190

ఆరణ్యపర్వము, ఆ 5 పద్య 313–321.

గీ. బాల్యమునఁ దండ్రియాపన♦ప్రాప్తి మగఁడు,వార్ధకంబునఁదనయుఁడువామనయన
నరసి నడపన కా కెందు♦నంగలకు, వలసినట్టులు నేయఁగా ♦ వచ్చునెట్లు. 3191

ఆనుశాసనికపర్వము, ఆ 2 పద్య 22.

సీ. గామకు నత్తకు ♦ నూర్వల్కఁజేవపి,తృతిథిపూజనములయందు సాలయ
నిలువడిఁ దలవాకి♦లెప్పుడు నెఱుఁగక, పిలుచ నవ్వక శుద్ధి♦వెలయ విపరీ
ఖిత్తు యోపిక గల్గి ♦ సెట్టుచు నర్థంతు,వలయుకార్యములకు ♦ వెలఁది మగుడఁ
బతివచ్చునప్పుడు ♦ భక్తియు నేడ్కయుఁ, బొందల నాసనపాద్య♦ములను సముఖ

ఆ. భావమునను సేవ♦వాటింతు ఓర్తుల, శిష్ట వనలఁ దిట్టఁ ♦ జెప్పఁ గనియు
నాకు వేఱు ప్రియ మ♦నఁగ లేదు పతి మెచ్చు, నంటకముల చఁగ♦వండి యిడుదు.

చ. మయఁ డొకవెంట నెన్నఁడు ప♦వాసగతుం డగు నాటఁ గోలె స
త్పురుషుఁడు వచ్చునంతకును ♦ బూవులు పూఁతలు మేలిచీర లా
భరణము లెక్కఁడుంజపుల ♦ పాకవిశేషము లాదరింప నె
ప్పురునునఁ గొల్చుఁ గుందుఁగున ♦ బంధులకుం దగ నెమ్మి సల్పుదున్. 3193

క. గోవులు మొదలగు తిర్య,గ్జీవులనుఖనృష్ట లరసి♦చెల్లింతు గృహ
శ్రీవర్ధనంబునకుఁ బతి,భావము సంకటపడంగఁ ♦ బలుకక నోకటియున్. 3194

గీ. అగ్ని యో ర క్షింతు ర♦హస్య మైన, దాని చెలిపుచ్చ గర్భంబు♦దాల్చియున్న
యపుడు నాచవు లెల్లను ♦ నవులఁ బెట్టి,దానిచెయ్యవి పథ్యములో♦వానిఁగొందు.

క. అని చెప్పి యట్టిచందం,బున నడచినసతికి లోక♦ములు లండును సౌ
ఖ్యనిధి యొసఁగుఁ బొగడొం,దు నరుంధతికోలె నవ్వ♦ధూటి నరేంద్రా.

ఆనుశాసనికపర్వము, ఆ 4 పద్య 358–362.

సీ. బుణుమతి గాక శు♦స్థతయుఁ గల్గినయింతి, కన్య సత్పుత్రిణి♦ కరణమునకు
నొడయులునినుతశ్లో♦యునుదండ్రియునుదండ్రి,తోఁబుట్టినతఁడుమా♦తులుఁడుసోద
రుండును యోగ్యవ♦యునిఁ జూచి వారిలో, నెవ్వ రైనను బీర్తి♦నిచ్చువారు
పతి యంతనుండియుఁ ♦ బర్భుపు దానికి నట్లు, గానిన నాతండ♦ పైఁ మనుచు

గీ. నతనిమత మూఁది చేతఁ♦పితృసమర్చ,నములు నతిథిపూజనము సం♦స్కృతిసమాచ
రించుదును బతిహితమునా♦టించి నడపు, సతి పతివ్రత యిహపర♦సౌఖ్యమహిత.

క. పతిహితము గొనక ధర్మము, నతివ నడపు టొప్ప దింక♦నైనను బతికిన్
హితములగువానిఁ జేసిన, నతనిఁ గలయు దనిఁ జనియె♦ నదియునుమరలన్.

క. లలన యిలువాడి నాథుఁడు, వలచినచవివంటకములు♦ వండి యిడి తనుం
గలయుఁ దలంచిన మెయిలోని. యెలమిం గయిసేసి హృదయ♦మీ పలయు శివా.

గీ. పనులయెడ మాఱు పలుకక♦ యనవధానుఁ, డైనపతిఁ దలపించి ధ♦ర్మార్థకలిత
కృతులు నడపుచు సపతి గ♦ల్గినటుబోరి,తంబు లే కొక్క♦యైయున్కి♦దగవునతికి.

క. సవతాలికిఁ బతి వలచిన, నవ్వుఁ గాకని యతనియిచ్చ♦కనుగూపముగాఁ
దివిరి నడచుసతి దైవము. శివ యది దగు నెల్లజనము♦చే మ్రొక్కు గొనన్. 3202

క. తనచేతికి నిచ్చినవ,స్తునికాయము నిల్లురున♦చొప్పున మగుడం
గొన వచ్చి భార్య పతి కె,మ్మనినప్పుడ యిచ్చు టొప్ప♦నకపటవృత్తిన్. 3203

క. పతి దనకు నేమి యిచ్చిన, నతముదమునఁ బొంద వలయు♦ నాత్మజుఁ డైనన్
మతిఁ గొంకక యేకాంత,స్థితి నేకాసనత నున్కి♦ నెట్టి ప్రమఁదికున్. 3204

క. ధని యధనుఁడు రూపసి యొ,వ్వనివాఁ డవవేకి మూఢ♦భావుఁ డరోగుం
డనుగతరోగుఁ డనక యం,గన పతిఁ బాటింప వలయుఁ♦ గామగ్వంసీ. 3205

క. బలి భిక్షము గడపకిడ,న్వలయును దేవపితృపూజ♦నఁబులకాలం
బులఁ బతి శుభ మందుటఁ ద,త్ఫలంబు గాఁ గోరు టొప్పి♦డము సతికిఁ శివా.

క. గతి పతియు చువ్వె భాగ్యకు, నతనిఁ గడచినట్టిసత్వ♦రాయణము గృపా
యుత కలదే కావునఁ దా,నతనికి భర్త యగు టిచ్చు♦ నఖిలశుభంబుల్. 3207

ఆను, ఆ 5 పద్య 285-207.

తే. ఒక్కమన్నన తోనున్న♦నొల్లకున్నఁ,గరము నెయ్యుఁ డై యున్నను♦ గాకయున్న
మగఁడుపియతముఁడనియుండు♦మానవతికి, నెల్లలోకనుఖంబులు♦ నెదురువచ్చు.

క. నడవడి యొప్పక యుండినఁ,గడు నిర్ధనుఁ డయిన పతియె♦గతియును విను మె
క్కుడు బంధుండు ప్రియుఁడుం,బడఁతులకుంబగమగురుఁడుఁ♦బరదేవతయున్.

తే. ఇంతశీలదోషంబుల♦నిట్టి పతికి, నతివ లెవ్వగు పరితికూల♦లయి చనంగు
రమ్మహాపాపవతులు దుర్వ్యశము నొంది, కూలి కాంతు గధోలోక♦భూరిగతుల.

క. పతిపరిచర్యాపరిణత, గతి లోకము మేలుకీడు♦ గనియుండుపతి
వ్రతలు నిసుఁ గొని గుణవతు,లతులితసుఖకీర్తి నొందు♦ నందుదు రబలా. 3211

ఉ. నాపుడు బత్నికిం బతియ♦సమ్మినబంధుఁడు నిష్టదైవముం
గా వివరించి మజ్జనని♦ గారవ మారఁగ మున్ను సెప్పి నా

కీఱథ మత్తగారుఁ గృపఁయేర్పడ నానతి యిచ్చి రిట్లు మీ
చే విని ధన్య నైతి విలఁసిల్లె మనంబు మహాతపస్వినీ. 3212

ఉ. సత్యము లైన జన్నములు సూతును వేమఱు సేసినం దపః
స్సత్యశమాదిగుణఁసంపదతోడ వసైకవానులై
నిత్యసమాధియోగమున ♦ నిల్చిన నేరికిఁ బొంతఁబుచ్చునే
పత్యనుకూలులైనకుల♦పాలిక లందెడు పుణ్యలోకముల్. 3213

చ. పతియెడ రెండు లేక కుల♦భ్రామలు తా రతఁ డెట్టిఁ డైన స
న్మతిఁ జరియించు టొప్పు నని♦నం గమనీయచరితుఁ్రిడుం గృపా
న్వితుఁడు జితేంద్రియుండు నతి♦నిర్మలధర్మయుతుండు సూనృతో
ర్జితుఁడును రాముఁ డీరఘువ♦రేణ్యుని సేగతిఁ గొల్చు టొప్పదే. 3214

క. విను కౌసల్యకుఁ దక్కిన, జనుల కతిభక్తినొక్క ♦ రితయై నడచుం
జనపతి యొకపరి మెట్టిన, పనజాతులఁ దల్లినొక్క♦ పడువునఁ జూచున్.

క. గుణవతి సావిత్రియును,త్పణుతయరుంధతియుధర్మ♦పరిణత యారో
హిణియుఁ గనుట పతిశుశ్రూ,షణమునన కదా పదా యి♦శస్సౌఖ్యంబుల్.
భాస్కరరామాయణము. అయోధ్య, 291–300.

ము. గురు వన్నన్ ధన మన్నఁ బుణ్య మనినన్ ♦ గోత్రోదయం బన్న దే
వర యన్నన్ మన మన్నఁ దుష్టి యనినన్ ♦ వాత్సల్య మన్న న్నిజీ
శ్వరుఁ డన్నం బరమోపకార మనినన్ ♦ సర్వంబు నన్నం బలో
దరి నీకున్ నిషధాధినాథుఁడె నమీ ♦ తథ్యంబుగాఁ జెప్పితిన్. 3217

సీ. పాటించి కొలుపుము ♦ భక్తనైవంబుల, సవతులఁ గొనియాడు ♦ సఖులఁ బోలె
హారాధనము సేయు ♦ మత్తమామల కెప్పు, పరిజనంబులమీఁదఁ ♦ గరుణ గలిగి
యలుగకు కోపించి♦నపుడు నాథునితోడ, మనిలోన నుబ్బకు♦ మన్నవలకుఁ
దోడికోడండ్రితోఁ♦గూడి యాడి చరింపు, దాసీజనముఁ బ్రోవు ♦ తల్లికరణి

గీ. బ్రాహ్మణులయందు గురులందు ♦ బంధులందు,భక్తివిశ్వాససౌహార్ద్ర♦పరత నెఱపు
భవ్యపతిదేవతాచార ♦ పరమపుణ్య, ధర్మ మేమర కుండుమీ♦తల్లికాన. 3218
శృంగారనైషధము. ఆ 7 పద్య 8, 9.

సీ. పాణిగ్రహుఁడు డాగఁగిం♦పక భుజింపని భర్త, నిచ్చింపకయమున్న♦నిచ్చి పోవు
నాథుండు మేలుకో♦నకమున్న మేల్కాఁడగు, ప్రేమ కెన్నఁడు ♦ గనయు నిట్లు

ధవుఁడు ప్రోషితుఁ డైనఁతఁ డాడియుండుదు,భవికి నెవ్వఁడు మాఱుఁ బలుక వీవు
పురుషులోగికి నల్ప ♦ మనక సంతోషింతు, మొగ మెత్త నేగవు ♦ మగనియెడురఁ
గీ. జెఱుఁగు మాసిన మూన్నాళ్లు ♦ సిగ్గుతోడఁ, బతివిలోకనమార్గంబుఁ ♦ బరిహరించి
సవిత్రీ కుదయింప నాల్నాళ్లు♦జలక మాడి,చూడ వెవ్వారిఁ బురుషుని♦జూచి రాని.
మ. పసపుం గుంకుమ కజ్జలంబు ననుగూ♦ర్పాసంబు తాంబూలముల్
గునుముంబుల్ కబరీభరంబు చెవియా♦కుల్ మంగళాలంకృతుల్
వినువొక్కింతయు లేక తాల్పవలయున్ ♦ వీనిన్ సదాకాలము
న్యసిఁ జక్కఁగఁ బ్రియుండు వర్ధిలుటకై ♦ నాశీకపత్రాక్షికిన్. 3220.
గీ. రజకితోడను ద్యక్తతో ♦ శ్రమణతోడ,విధవతో నాథుతో రాయు♦వెలఁదితోడఁ
జెడిపెతోఁ జాల బోరామి♦నేయఁ జనదు,ప్రాణసంకటములనుబు♦ణ్యాంగనలకు.
సీ. పతి పిల్వఁబంచినఁ ♦ బనియేమియనవచ్చి, చెప్పినయుడిగంబు♦నేయ వలయు
భర్తయాఁతి లేక♦పరికృతిబంధున కైన, నేపదార్థంబును ♦ నీగిపెట్ట
జీవిలేశ్వరుఁడు డిం♦చినయోగిరంబులు, గుత్స నేయక భుక్తిఁ♦గొనుట తగవు
మఱపుపుడఁ గనునిజే♦శుఁ బ్రబోధ మొవరించుఁ,గా దనుస్థానభిం♦గమునఁ దప్ప
గీ. నొంటి నెచ్చోటి కరుగుట ♦ యుక్తి గాదు, తడుపు గట్టక నీళ్లాడఁ♦దగవు గాదు
కడపమీఁదను మతిసన్నె♦కంటి మీఁద, జక్కిమీఁదను గూర్చుండ♦జాడ గాదు.
క. నాగరికత్వము వాచా, ప్రాగల్భ్యము జూప జనదు ♦ పతిముందట సం
భోగక్రీడావిధవో,ద్యోగంబులఁ దక్క సతికి ♦ నుత్పలనయనా! 3221
క. ఇది ధర్మం బిది యీలువ, ఇది వ్రత మిది సద్వివేక♦మిది యాచారం
బిది దేవపూజ యధిపతి, యిది హితం బాలంబు నేయ♦కుండుట సతికిన్. 3224
క. కాంతుఁడు సంతోషించిన, సంతోషింపంగవలయు ♦ సతి కతఁ డాత్మన్
సంతాపించినపట్టున, సంతాపింపంగవలయు ♦ జలజేక్షణకున్. 3225
సీ. చీకటితప్పుచే♦నినసరోరుహనేత్ర, గూబయై వసియించుఁ ♦ గోటరమున
వింతవానిఁ గటాక్ష♦వీక్షణంబునఁ జూచు, కిసలయోష్ఠి వహించు♦గిల్లకన్ను
మగఁడు.ద న్మోత్తిన ♦ మార్మోత్తునలివేణి,వ్యాఘ్రియై జనియించు♦వనములోనఁ
జిఱుతిండి తనవారి♦మొఱఁగి యాహారించు, నతివ నూకరజాతి♦యందు బుట్టు
గీ. నధిపుఁ గోపించి హుంకార♦మాచరించు,పడతి మూఁగవ పవతి సౌ♦భాగ్యలక్ష్మి
జూడఁ జాలక మదిలో న♦సూయ నేయు,భామ దుర్భగయగు నన్య♦ధవములందు,
ఉ. దూరము వోయి యెండఁ బడి ♦ దూపిలి వచ్చిన పాంథనాథునిన్
ద్వారకవాటగేహములఁ♦దాక నెదుర్కొని తీర్థ మార్చి యా

హారమువెట్టి వీడ్యము స♦మర్పణచేసి విహారశయ్యపై
నూరువు లొత్తి చిత్తమున♦కు బొంచరించుట ధర్మ మింతికిన్. 3227

గీ. తగవు పాటించి యల్పంబు♦దండియించు,నల్పమల్పంబభార్యితియు♦నాత్మజుండు
పార్థితంబైన ధన మ♦ల్పముగ నిచ్చు,ప్రాణనాథుని సరియె యే♦బంధుప్రభుని.
కాశీఖండము, ఆ 2 పద్య 72-82.

సీ. నిలయము వాటించి ♦ నిర్మలదేహు యై,శృంగారి మేపార్దుఁ ♦ జేయ వలయు
సత్కపరియాలాప♦చతురయై పారిణోకు, చిత్తంబు పేరిమరం♦జింప వలయు
దాక్షిణ్యసంతోష ♦ ధర్మమేధాదుల,దైవత మని పియు♦దలఁప వలయు
నాథుఁ డేపస్థతి ♦ నడమ నాపద్ధతి, నడది సద్బంధుల♦నడప వలయు

ఆ. మార్గమునఁ బతికి ♦ మజ్జనభోజన, శయనపావరతులు ♦ జరప వలయు
విభుఁడు పతితుఁడైన♦నెఱఁగి పాతివత్య, మహిమఁబుణ్యాఁడేసి♦మనువవలయు.

క. తరుణి దనపాణివల్లభు, వారిభావముఁగా భజించి ♦ యతఁడును దానున్
సిరికైవడి వర్ధించును, వారలోకమునందు సంత♦తానందమునన్. 3230

క. ఉపవాసంబులు వ్రతములుఁ, దపములు వేయేల భర్త♦దైవత మని ని
ష్కపటతఁ గొల్చినసాధ్వికి, నృపవర దుర్లభము లేదు ♦ నిఖిలజగములన్. 3231
భాగవతము, స్క-o. 7 పద్య 416, 417, 418.

క. నడనడి గొఱగాకున్నను, బడుఁగైనఁ గురూపియైనఁ ♦ బాయరుఁ డైనన్
బడుఁ డైన రోగి యైనను, విడుచుట మరియాద గాదు ♦ విభు నంగనకున్. 3232
భాగవతము, పూర్వ. పద్య 976.

గీ. బాల్యమునఁదల్లిదండ్రులు ♦ పార్యమున ధ,ర్మండువార్ధకమునందఁ♦నుండుఁ జెప్పి
నట్లుచేయుంగదగుఁగాని♦యడసిచూడఁ,దెఱవలకు నెందుఁదమయిచ్చఁ♦దిరుగఁదగదు.
జైమినిభారతము. ఆ 2 పద్య 37.

సీ. చీనతేశ్వరుఁ బాపి ♦ చిరకాలవసతిగా, బుట్టినింటనె యుండ్రి♦బుద్ధి గాదు
పాడుగిండ్లి నిరుగిండ్లఁ ♦ బోర్దుపోకలనైనఁ, బలుమాఱు నరుగుట ♦ పాటి కాదు
దాసీజనులతోడఁ ♦ దఱచుగాఁగూడి తి,ర్తరమాట లాడుట ♦ తగవు గాదు
తనకెంతయాప్తులై♦నను నన్యపురుషసం,సర్గంబుఁ జేయుట ♦ జాడ గాదు

గీ. జనకగృహమున నైనను ♦ మనను వఱపి, కూరనారకుఁ బంపుట ♦ గుణము గాదు
హాస్యకథలందు గీతవా♦ద్యములయందుఁ, బీతినెఱపుట మగనాల♦రీతి గాదు.

సీ. జలక మాహారము ♦ శయనసౌఖ్యము భర్త,కంటెను మున్నుగాఁ ♦ గాదు సేయ
విభుఁ డారగించిన♦చెనుక తద్భుజనం,బువఁ జేయ నర్హంబు ♦ భోజనంబు

పిరియుఁ డర్థి తనుశేరఁ ♦ బిల్వ కుండినభూమి,నింపుతోడుతఁబవ్వ♦పింపుటొప్ప
వ్రతములు చేవ తా♦ర్చనలు కాంతుఁడు సమ్మ,తింపక చేత యెం♦తేనికలుష
గీ. మపిరియంబులు చేసిన ♦ నధిపుమీఁదఁ, జిన్నఁ బోవక ముని సంత♦సింపవలయు
మంచి దైనను పాణిశు♦మనను రాని,పనులు మానుట భద్రంబు ♦ వనితలకును.
శా. ఏభంగిన్ శుచినౌతునో పతిమనం♦బేభంగి రంజింతునో
యేభంగిం గులకీర్తి దాఁ గలుగునో ♦ యేభంగి వర్తింతునో
యేభంగి న్నడి రాక యుండఁ గలదో ♦ యేనాథులందంచు నా
యాభంగి న్మతియించుచుండెఁ దనుఁ బు♦ణ్యస్త్రీకి నెక్కాలమున్. 3236
ఉ. కంచెలయుం బటీరతిల♦కంబును బావట చెందిరంబు ఫా
లంచలపీఁ లేఁ బనుపు♦టచ్చతబొట్టుఁ జెవాకుగాజులుం
గొంచెపు వీడ్యము న్వీరులు ♦ కొప్పున నొప్ప నొనర్ప నెప్పుడుం
జంచలనేత్రియుండఁ దను ♦ సంతతభర్తృఫలాభివృద్ధికిన్. 3237
సీ. జలమాడి మడుఁగుప♦స్త్రముఁ గట్టి కైచేసి,కొనికానికవయఁబోఁ♦జనదుపిరియుని
మునుపు మేల్కొని భర్త♦మోముఁగన్గొనికాని,కాఁ గాదువీడ్కొంప♦గా నితరుల
గడపమీఁదను సన్నె♦కల్లున ఓటిమీఁదను నున్కి చేతను ♦ దఱుఁగు యళము
తడికాళ్లతో వీడు♦దలతోడఁ గర్ణప,త్రిములతో నిదర్శిపు♦ణ్యంబు దఱుఁగు
గీ. సంఁదఁ దలయంటుకొనుట ప♦స్త్రంబు లేక, మజ్జనము చేత విరియాకు♦మట్టగించి
తాల్చుటయు నిరుగేలను ♦ దల పుణుకుట, భర్తగలభామినుల కశు♦భప్రదములు.
క. వ్రతములు నుపవాసంబులు, మతియింప నిరర్థకములు ♦ మానవతులకున్
బతివాసరమును గేవల, పతిభక్తియ చాలు నిహమునఁ ♦ బరమున ఘటింపన్.
చ. తెఱవకు వల్లభుండు పర♦దేశము వోయిన వచ్చె మాని తో
నటికిని నల్లబూసలును ♦ నచ్చతబొట్టును మట్టెవచ్చెఁగా
గుఱుమణుగైనపుట్టమును ♦ గూడఁగ దువ్వనిమైలకొప్ప వై
మఱు గిడి యింటిలోఁ బతిస♦మాగమునన్మతియింపు టొప్పగున్. 3240

శకుంతలాపరిణయము, పి. వీ. ఆ 4.

సీ. మాటుమాటాడదు ♦ మఱచియైనను గురు,వ్యాహారమున కీయ♦హార్యతనయ
యానగ్రమగతిఁ బూను♦ మానంపునవతు లె,ట్లైన నీదివ్యర♦త్నానుజాత
తాఁగయై మేరమీ♦ఱి దొకవ్యడును ఘన,శీలఁ బొంగియును నీ♦సింధుకన్య
యేకాకృతి వహించు♦నినురాగవృత్తి కి, నవరాగవృత్తి కీ♦యబ్జవదన

తే. యచ్చెరువుపింతయబ్బురం♦బరిడియనుచు,విశ్వధాత్రీశ్వరులు మెచ్చ♦చెలయవమ్మ
యమ్మ భవదీయచిత్రగు♦ణాతిశయము,వలన మా కెల్ల వన్నెరా ♦ మెలఁగ వమ్మ.

చ. పతికృతధర్మకౌశలము ♦ పట్టునఁ దోడగు వారి వారి దాఁ
బిత్యశరణపరిచింత మదిఁ♦బెట్టక యీశనివేశితాత్మ యూ
సతి పతి రాశి కెక్కి యిన ♦ సత్కృతిఁ గైకొను కన్య కన్యకా
శ్వతమతి నిట్లుగా మనని ♦ చాయమొ వామ నుమమ్మ కోమలీ. 3242

ఉ. తమ్ములఁ బంపుదున్ మణిశ♦తమ్ములఁ బంపుదు రాజహంసపో
తమ్ములఁ బంపుదున్ బరిచి ♦ తమ్ములఁ గాననదేవతాలిజా
తమ్ములు బంపుదున్ ద్రుతగ ♦ తమ్ముల నే ననుసారణీచరిపా
తమ్ములవత్తు విశ్వవిది♦తా ముదితా మది తాప మేటికిన్. 3243

వసుచరిత్రము, ఆ 6 పద్య 56, 57, 60.

సీ. మఱచి తప్పియు నన్య ♦ మహిమ విమర్శింప, జూడ వీ వన్యుని♦సొగసు వేడ్కఁ
బతిభక్తియెందుఁ గీ♦డ్పడనీవు వేడుదు, తెత్తుపట్టియే దైవ♦తంబు గనిన
నధిపుఁడుహర్షింప ♦ హర్షింతు చింతింపఁ, జింతింతు చిక్కినఁ ♦ జిక్కఁ దెపుడు
గడుఁ జవ విచ్చినన్ ♦ గర్వింపనీకయుం,డిన భేద మొందవు ♦ డొందమునను

ఆ. నిండుఁగడవరీతి♦నుండు దెపుడునుగం,భీరతకుఁ గలంగి ♦ చేరనీక
పతిపరీవాసవేళఁ ♦ భాటించుకొనవు నె,మ్మోన గరగరికలు ♦ మెఱుఁగుఁబోడి.

చ. దనునకు నెద్ది యిం పుడ ను♦పర్వనగాఁగఁ దదప్రియం బస
చ్చరితము గాఁగ నెన్నుదు ని♦స్సముడాకిది మానరాదు యీ
శ్వరుఁడును వేదమున్ గురుఁడు ♦ సర్వము భర్త యయే దదాజ్ఞ ను
స్థిరమతిఁ జేయుచున్ విధిని♦షేధము లెవ్వియుఁ గైకొనం దుదిన్. 3245

క. వినుఁ మెయ్యదియు నిషిద్ధం,బని విడుచుటలేదు విహిత♦మని నేయుట లే
దనుమానింపక యెద్దియుఁ, బెనిమిటియొల్లనిది విడుతుఁ ♦ బ్రియ మొనరింతున్.

కళాపూర్ణోదయము, ఆ 4 పద్య 120, 135, 186.

చ. ఆలుకలు దువ్వరాదు సర♦సాన్నములన్ భుజియింపరాదు పై
కలప మలందరాదు తిల♦కంబురకంబుగదిద్దరాదు సొ
మ్ములు గయిసేయరాదు నుమ♦ముల్ ధరియింపఁగరాదుసాధ్వియా
వలసటిళ్ళయత్తకిని ♦ నాథుఁడు చెంగట లేకయుండినన్. 3247

తారకాంకితవిజయము, ఆ 2 పద్య 156.

సీ. సర్వస్థలంబుల ♦ సరస మాడఁగ రాదు, వలసినప్పుడు గతి♦గలయ రాదు
బంధభేదంబుల ♦ పరిజ్ఞ చూపఁగ రాదు, గళరవంబులఁ బూని ♦ కలియ రాదు
కేమ్మోవివిమోఁదను ♦ కెంపు లుంచఁగ రాదు, చెలఁగి నఖాంకముల్ ♦చేయ రాదు
కూర్మి నిష్టాగోష్ఠి ♦కూడియుండఁగ రాదు, సారిది వాక్ప్రౌఢిమ♦చూప రాదు

గీ. మతియుసంగీతసాహిత్య ♦సుహితముఖ్య,విద్యలన్యోన్యమును చూపి♦విభవమెనయ
కళలు రంజిల్ల వేడ్కఁగా ♦ మెలఁగ రాదు,భూతిపైదంపతులకెల్లఁ♦దలిరుఁబోఁడి.

ఒడయనంబిపిలాపము, ఆ 2.

సీ. వంశధర్మనిరూఢి ♦ వదలించె నీవారి, మహితశాస్త్రార్థగ♦ణంబు కలిమి
గురుతిరులకు వన్నె♦గూరిచె నీశ్యామ, ఘననుమనోఽక♦సనము చేత
నినుమదయూఁబున ♦ నెసఁగునీపత్నిని, నుంజులామోదసా♦మగిరి మెఱయ
ద్విజరాజిఁ బోషించి ♦ దీపించు నీకొమ్మ భానుగ్రహఫలదాన ♦ పటిమఁ బూని

గీ. యనుచు జగ మెల్ల నుల్లాస♦నుతిశయిల్ల,సంతతము మెచ్చనుమున్ము♦ఱు మకుజన్మ
పద మనఁ దనర్చునంభోజ♦పాణి జీవ,నమ్మ జీవన మని యెంచు ♦ మమ్మ కొమ్మ.

చంద్రికాపరిణయము, ఆ 6 పద్య 99.

క. మానమె ధనముం దేహము, మానమె నగ్వంబు చూడ ♦ మానవతులకున్
మానము బోయినచెనుకం,బారిణముతో నుండ వలెనె ♦ పద్మదళాక్షా. 3250

రాధికాసాంత్వనము, ఆ 4.

సీ. అవధుపాత్రకాల♦మున లేచి రాత్రి వ,స్త్రము విచ్చి ధౌత♦వస్త్రంబుఁ గట్టి
మునుకొని పతిపాది♦ములకు నర్మిలి మ్రొక్కి, సంతసమొప్ప సం♦స్తవమొనర్చి
యవ్వల గృహకార్య ♦ మరుదారఁ గావించి,సలలితాంబువుల మ♦జ్జనముఁ జేసి
సురుచిరపరిశుద్ధ ♦ శుక్లాంబరముఁ గట్టి, రమణీయశుక్లపు♦ష్పములచేత

గీ. బతినిఁ బూజింప వలయు స♦ద్భక్తితోడఁ, బూతిజలముల నర్థి ను♦స్నాతుఁజేసి
ధౌతవస్త్ర మొసంగి త♦త్పదయుగళ, మించితిమ్మగఁ దడియొత్తి♦యాదరమున

కృష్ణజన్మఖండము, ఆ 6.

సీ అల బర్హిబర్హనారిని♦ఎలఁ బట్టి నులసపట్టి,మారుమీఁది బెమఁ బూసి♦యలరెనయ్య
ఓబుధసంయామినుడుం♦ష్ణి యును సావిత్రి, తండ్రిమాటకు జవ♦దాఁటెనయ్య
అవనిరాజ్యాభిషిక్తపుత్రయయ్యు లోపాముద్రి, యొక తాపసి వరింప♦ఱుండెనయ్య
ముంగానకొన్న ♦ పురుషుఁడు గావని సతీ,తిలక మెవ్వతె యన్యు♦నలచెనయ్య

గీ. ఆని జనకుండు పిమ్మట ♦ నధిపుఁడవలఁ,దినయొఁడుమశాసకుల్లదా! ♦ వనితకుర్వి
నెన్నఁ శ్రేయస్వాశంస్యి♦మున్నదయ్య,కావనీయాన నెటు దాఁటు♦దాననయ్య.

ఆ. నిరుపమదివ్యనుం♦దరవిగ్రహుఁడె కాని, వికలాతివికలరూ♦పకుఁడె కాని
సంతతాధినుఁడై♦శ్వర్యధుర్యుఁడె కాని, పరమదరిద్రితా♦స్పదుఁడె కాని
సకలకళాకలా♦పకళాధియే కాని, నిర్భరమూర్ఖతా♦న్వితుఁడె కాని
గతతిరహిఖ్యాతి ♦ కులజన్ముఁడే కాని, బహు నీచవంశసం♦భవుఁడె కాని

గీ. నూనినీరత్నములకు న♦ర్హుఁడనిఁ దోలుత,జనకుఁ మూఁఁంచుజీవనే♦శ్వరుఁడుగాఁగ
నతఁడెసొగసరధనసమ♦న్వితుఁడునతఁడె,యతఁడెపాఱ్ఱుండునుగలీనుఁ♦డతఁడెచువ్వె

నయనోల్లాసము, ఆ 2 పద్య 95, 98.

సీ. అభ్యంగనముసేసి ♦ తూర్పేఁతు నుష్ణోద,కములఁ దీర్థం బార్ప♦గానువలయు
బతిచిత్తమెఱిఁగి యే♦ర్పడఁ గూముఁగుఱాలు,వేళతోడుత నె కా♦వింపవలయు
వివిధపక్వాన్నముల్♦వేఱ్ఱోగ వండించి, ప్రియునకు భుజియింప♦వెట్టవలయుఁ
దద్భుక్తశేషమై ♦ తనరు నుచ్ఛిష్టన్న,మింపుతోడుత వార♦గింపవలయు

గీ శయ్యావిచిత్రించి సైశీర♦పక్కఁబఱచి, పురుషుఁబవళింపఁజేసి తా♦బూలమొసఁగి
యూరుపులనుంచిపాదంబు♦లొత్తియొత్తి,పిదపనిద్రింపఁదనుజంద్రి♦బింబముఖికి.

సీ. మండమేలముకాన ♦ మాటలాడఁగరాదు, రెయిదుమంచము పూన్కి♦నెక్కరాదు
ముదలవెట్టక వీస♦మును వర్తియింపఁగరాదు, కోపించెనని మిఁడి♦గుండరాదు
సొమ్మ చెప్పఁడటంచు ♦ సొలసి పల్కఁగరాదు,చెలువుఁగైకొనికాని♦కలయరాదు
సంభోగమునఁగాని ♦ చనవు సూపఁగరాదు, మిలటతో ననుగ్తిఁ ♦ గూడరాదు

గీ. తెల్లనాఁటినపిదపని♦ద్రింపరాదు, పడువరా ధిపతికి మున్ ♦ గూడుగూఁగ
యన్యపురుషులతో హాస్య♦మాడరాదు, మఱుపుతోఁగాని నొకశాఁడు ♦ మానినులకు.

చ. వనితలు సల్ప వల్వ దుప♦వాసములంగృశియింపవల్ల సం
తతిమును దృప్తిసేయలకుఁ ♦ దా ననవల్వదు దేవతార్చనల్
ప్రతిదిన నోనర్పఁగావలదు ♦ పంకమొయాతెనా పతివ్రతకిన్
పతినిజధి కిఁ దాపిడిచి ♦ పామరయై నరకంబునన్ బడున్.

మ. పరదేశంబు పిఱుండు చన్నపిదపన్ ♦ భార్యోత్తరాకర్ణ నిరం
తరమున్ గోరుచు మేనుమాసి చెవల ♦ న్లక్కాపులున్ చేతులం
సొగసిం గాజులు నల్లపూసలమొతెడ ♦ జూపట్టుచుండంగ నుం
చరి యాక్షింతలబొట్టునుం ♦ గనుపుచెం♦డం బొప్పఁ దాల్చందగున్.

సీ. కామునీమణికి మం♦గిళసూత్రి మిచాలు, శృంగారములకల్లఁ ♦ జెలువొనర్ప
ధవళలోచనకు పై♦నుపతనంబేచాలు, పైధవంబులకెల్ల ♦ వన్నెవెట్ట
నంబుజాననకుఁ బు♦ష్యస్త్రీ వనమె చాలు, రాజసంబులకెల్లఁ ♦ దెజమొసఁగ
సతికి నాగుఁడు దృఢ♦స్థితినుండుటయెచాలు,సౌఖ్యాలకమ్మలకెల్లఁ ♦ బ్రభయొఁగ్చ

గీ. సెన్నిజన్మంబులందుఁ బ♦జ్యేష్ఠులకుఁ, బతిహితంబునకంటె శో♦భనముగలదె
ఇహపరములిచ్చుహృదయేశు♦మహిమదెలియ,కధిపుతో వాదులుడుపఁగా♦నర్హమగునె.
రుక్మాంగదచరిత్రము, ఆ ♣ ప 82-91.

శివపోషణము.

ద్విపద. దొంగిల్లపై నుండి♦ లింగమూర్తికిని, అంగన గావించు♦ నభ్యంగనంబు
మొక్కొత్తుఁ జొక్కొత్తు♦ముక్కన్నవలఁదమ్ము,నొక్కొత్తుకడుపొత్తు♦నటపీఠునివరుఁ
పెరుఁగంగ వలెనని♦ తరుణి వీడ్వడఁగ, చరణములక్రమలు♦ జాగంగఁ దిగుచు
నలుగులు నలుచు న♦ర్మిలి గట్టిపెట్టి, జలములు వీపునఁ♦ జఱుచు నందంద
వెగచి చెగడకుండ♦ వెన్ను వేర్యాయుచును, నొగి మస్తకమున నీ♦రొత్తు దోయిటను
పదనంబుఁజొచ్చునో♦ యుదకంబు లనుచు, నడుమ బొట్టన నోటి♦కడ్డంబు వెట్టి
చెన్నుగాఁ బసపార్చి♦నేయు మజ్జనము, కన్నులఁ చెవులును♦ గాడంగ నూఁదు
నంగుడు ముల్లొత్తు♦ నందంద వ్రేల, దొంగిల్లఁ గార్మీరు♦ దోసెత్తి పిడుచు
బడతిచేసీఁదూ♦పడచి పెట్టుచును, మడతి యంగుష్ఠంబు♦ మన్నింత మెదిపి
కడపనంటినయట్టి♦ పిడకభూతి, యడరఁ బుత్తునినోస♦లారంగఁ బూయ
సెత్తి కుర్రుం గిడుచని♦ యొత్తంగ వెఱచి, యొత్తన్వి వ్రయ్యున♦నక్కున నడుము
కాటుక యిడు నతి♦కన్నగు ననుచు, గాటుక యిడుమూడు♦కన్నులఁగలయఁ
జన్నిచ్చుఁ బత్తులఁ♦ జననీదు మీఁద, నన్నాతి గొండిన♦వెన్నయుఁ బెట్టి
చెక్కిలిగిటిడు♦ చెలఁగి యేడ్వంగ, నొక్కవేలిడిపోయు♦ నొకకొన్ని పాలు
యుగ్గులు వేఁడఁగ♦ నువిద సంప్రీతి, నగ్గించు నగ్గించు♦ నట బుజ్జగించు
ముద్దాడు నగియించు♦ ముద్దులు వేఁడు, నద్దిరో వీ రెవ్వ♦రయ్యరో యనుచు
పన్నుగా నుదరంబు♦ పాన్పుగాఁజేసి, సన్నజోచఱుచుచు♦ సన్నుతించుచుఁ.
బసపపురాణము, పి. సో ఆ 3.

వీ. అలఁదు నలుంగు దే♦హమున కేణ్ణిళ్ళార్చుఁ, దడియొత్తు మెత్తని♦ ధవళవస్త్ర
మునఁ గాలివేలిమ♦న్నున బొట్టు వెట్టుఁ గన్నవఁ బెట్టుఁ గాటుక♦ కడుపునకును
బెట్టుఁ బొత్తులమీఁద♦ బొట్టుఁ జన్నిచ్చుదో,బొట్టుఁదోలుపాడు♦మ్మెల్పఱచుఁ
దలయంటుఁ జిట్టాము♦దమున రక్షార్థంబు, మునిఁడిదోలలు మంచ♦మున నమర్చుఁ

గీ. ద్రాట నులిగాయఁ గూర్చి పాఁదములఁ గట్టు, నుప్పువేఁపాపు పైఁజల్లుఁనిష్పలితన
దిగ్గిపియిడు దృష్టిదోషంబు ♦ దీర వీథిఁ, ద్రిప్పు మీఁఅంగ బిడ్డలఁ♦బెంచునట్టిది.

కాళహస్తిమాహాత్మ్యము, అ

సీ. తల నంటి మేనఁ బొ♦బ్బిలఁగఁ జమురు పూసి,సకలాంగములు దిద్ది ♦ చక్కఁ నొత్తి
జలకములో గోర్వెచ్చ♦జలములచే నార్చి,తడి పోవ కర్పూరం♦ధ్రిముల నూది
చలువపసన్న పుఁదొట్ట♦ముల మేనఁ దడియొత్తి, పట్టుపొత్తుల మెత్త ♦పడక నునిచి
నునుపైనకాటుక♦కనుఁచమ్మ్కుల ఘటించి, బొమలు దీరిచి చుక్క♦బొట్టుఁ బెట్టి

గీ. పొదిగిటను జేర్చి పా లిచ్చి ♦ బుజ్జగించి, కెంపు రవచెక్కఁడంపుని♦ద్దంపుసొంపు
నింపు నయ్యెలలోన ని♦ద్రింపు మనుచుఁ,బాటఁబాడుచునూచురా♦పట్టినపుడు.

తాలాంకనందనీపరిణయము.

స్త్రీశుద్ధాంతవాసము.

(ఘూ॰పా)

క. వీరలు గృహములఁ బనుప్రా,కారములను దగినతెఱలుఁ ♦ గాపులు మఱియే
నారీజనులకు సవ్యగు,దారం బగు చరిత మొకటి ♦ డప్పింపంగన్. 325

క. వ్యసనంబులఁ బరిణయముల, వసమములను సంగరముల ♦ యాగంబులఁ బో
ల్లసదుత్సవముల మఱువులు, బిసరుహనయనలకు వలదు ♦ వృషలవిచారా. 3283

భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 2324, 2325.

స్త్రీవిద్య

చ. ఈవిదలు తాము బాల్యమున ♦ యుక్తముగాఁ బదు పథ్యసింపకీ
యవని మెలంగు చుండిన న♦నర్థము లౌ పను లాచరించుచుం
బ్రివిమలభావమున్ గనక ♦ కన్నిన మూర్ఖతపాలుగా రొకో
యవ్వుఁగద విద్యనేరని జ♦నావలి కేఁటివివేకనంపదల్. 3284

క. రాతిరికి నిండువెన్నెల, చేతం దమ మెడలి వెలుఁగు♦చేకురురీతిన్
నాఁతికిని విద్యచేత మ,నోతమమున్ దొలఁగి లెలివి ♦ యలరడును గదా. 3285

ఖా. పాతివ్రత్యముచేత నెట్టిఫలముల్ ♦ ప్రాపించునో యట్టివి
ఖ్యాతంబైతనపుణ్యముల్ శ్వశురసే♦వాసక్తిచేఁ గన్నునో

నీతిం దప్పకయున్న నెట్టి సుకృతా♦నీకంబుఁ జేకూఁగునో
యే తద్ధర్మము లెల్లఁ దెల్ల మగుఁ గా♦దే విద్యచే? స్త్రీలకున్. 3266

చ. ఇహపరసౌఖ్యహేతువగు♦ నింతులకున్ బతిభక్తి దానికిన్
మహితవివేకసంపద ఘ♦నంబగుకారణ మాను దానికిన్
సహజవిమూఢతంగెడపఁ♦ జాలినవిద్యయె ముఖ్యమూలమై
మహిం బల రొందుఁ గాన నది♦మానినికిం దగు నభ్యసింపఁగన్. 3267

ఉ. ఎయ్యది యౌర్వమిం గెడపు ♦ నెయ్యది పాపము బాపవర్తనం
బెయ్యది తామసం బణఁచు♦ నెయ్యది రూపఱిఁ జేయు సాహసం
బెయ్యది సత్స్వభావ మిడు♦నెయ్యది గూర్చును సూనృతవ్రతం
బయ్యనవద్యవిద్య బల♦దా యిలఁ దారతివల్ పఠింపఁగన్? 3268

నయనోల్లాసము, ఆ 1 పద్య 95-102.

—♦ గద్య. ♦—

శ్రీ పరమేశ్వర కరుణాకటాక్షలబ్ధ సుకవితావిలసిత చూణజకులసంజనిత, దాసరి కొండయాఖ్యసుజనసుతె, వీరికాపురపరిభుపోషిత, సకల జనవిధేయ, లక్ష్మణ నామధేయ సంకలితం బైన వర్ణసరత్నాకరముసంను ద్వితీయభాగము సంపూర్ణము.

అనుబంధము.

పరబ్రహ్మము.

సీ. అమలమై స్వచ్ఛమై ♦ యాద్యంతశూన్యమై, శుభ్రమై ఘనసం♦దభ్రి మగుచు
నిత్యమై సత్యమై ♦ నిర్మలాకారమై, యందమై యానంద♦కంద మగుచు
పూర్ణమై దివ్యమై ♦ బోధస్వరూపమై, బుద్ధంబునై స్వత♦స్సిద్ధ మగుచు
నమితమై నిర్వేద్య♦మై నిరంజనమై ప,రంబ్యోతియై మహా♦రమ్య మగుచు
గీ. నద్వయబ్రహ్మచైతన్య♦మై వెలుంగు, నట్టిబైటను నేమి గ♦న్పట్టు లేట్టు
లైన నిబ్బంది తెల్వికై♦నేనిచే క,లిగె ననవలసె రజ్జుస♦ర్పగతి ననఘ.

మ కనకం బొక్క టసేకభూషణములై ♦ గాన్పించుచందంబునన్
ధ్వని దా నొక్కటి వాద్యభేదముల భే♦దంబైనచందంబునన్
మనసాకారవిచిత్రదర్శనత బ్ర♦హ్మాభాసతేజంబు తా
గనుపట్టు న్సకలంబు నౌచు నిజమో♦క్షశ్రీ వివాహోత్సవా.

శ్రీరామస్తవరాజము, ఆ 2.

గీ. డెందమునువాక్కు నెవ్వాని ♦ నందలేవు, కాంతురెవ్వానిదహరపు♦స్కరమునందు
పరమయోగీంద్రులధిక తా♦త్పర్యలీల, నట్టి నీకు నమస్కా♦రమఖిలవంద్య !

సీ. బుద్ధ్యహంకారమా♦పుని భజింతుము నిన్ను, బంచతన్మాత్రిరూ♦పా భరింపు
పంచకర్మేంద్రియ ♦ పంచబుద్ధింద్రియా,త్మిక ! మనోరూప! యే♦మఱుకు మమ్మ
ల్నీ తొడిపంచకా♦కృతి ! మమ్ముఁ రక్షింపు, విషయాస్వాదా! మమ్ము♦నిడువనలదు !
బ్రహ్మాండరూప ! మా♦పాలిదైవమ్ని ధి వీవు, పాలింపుమము దద♦భ్యంతరస్థ !

గీ. కొలుతు మర్వాక్పరాగ్రిపు♦గోరి నిన్ను, విశ్వరూపుని నిన్ను నే♦చింతు మెపుడు
నవధరింపుము నిత్యస♦త్యస్వరూప !, సదసదీశ్వర ! యిభయపా♦స్తంబు సూపు !

సీ. నిగమత్రియంబునీ♦నిశ్వాసపవనంబు, నీమూర్తిభేదంబు ♦ నిఖిలజగము
నీయంఘ్రిమేదిని ♦ నీమూర్ధమాకాశ, మంతరిక్షమునాభి♦యండుర్వి నీకుఁ
జంద్రుండు మృదియంబు ♦ చక్షువ్యహితుండు, తనరుహవ్యాశంబు♦దహనం నీవ
నీపు సర్వంబును ♦ నీయందు సర్వంబు, స్రష్టృస్థితి స్తవ్య♦భాక్త మీపు

గీ. మొగ్గెక్కెదము నీకుననిమహా♦మునులుసురలు,నలికతలమునసేవాంజ♦లులుఘటింప.

\+ + + + + +

కాశీఖండము, ఆ 2 పద్య 3-7.

సీ. ఏకమై చరమై వి♦శోకమై సత్యమై,లోకమై వ్యాపకా♦లోక మగుచు
జ్ఞానమై జగదధి♦ష్ఠానమై ముక్తిని, దానమై మాయాపి♦హీన మగుచు
నంపమై కేవలా♦నందమై సంతతా,స్పందమై శ్రుతిపద్మ♦కంద మగుచు
సారమై చిదచిదా♦కారమై యతినిర్వి,కారమై.....సం♦సార మగుచు

తే.జిలుఁగుమొలనులకలఁకలు♦గలిగికొనుచు,మెలఁగుప్రకృతినిఁదగులక♦మిగిలి వెలుఁగు
వెలుఁగువెలుఁగంగఁజేయుచుఁ♦గలయ వెలుఁగుఁ,బరమపరిపూర్ణనిర్గుణ♦బ్రహ్మమనఘ.

సీతారామాంజనేయసంవాదము, ఆ 2 పద్య 6.

సీ. బ్రహ్మంబు నిజము ప్ర♦పంచంబు సత్యంబు, బ్రహ్మమే జీవుఁడై ♦ పరగుచుండు
బ్రహ్మవిజ్ఞానంబు ♦ ప్రభవించ జీవుండు, బ్రహ్మమై భాసిల్లు ♦ పట్టుమీఱ
నామరూపగుణాదు♦లేమియు లేవు బ్ర,హ్మంబున కవి యెల్ల♦మధ్యకాల
కల్పితంబులు ధర్మ♦కర్మాదు లను చెల్ల,భ్రాంతిచేఁ బుట్టును ♦ బ్రాణులపను

గీ. ఘటకుటీరాదినభములు ♦ ఘటముఖములు, చెడిన పూర్ణనభంబునఁ ♦ జేరుభంగి
జీవము లుపాధివడలంగఁ♦జెందు బ్రహ్మ,మందుననటంచు ననియె నా♦యజ్ఞమూర్తి.

సీ. బ్రహ్మంబునకుగుణా♦భావంబుఁ జెప్పుటో, హేయగుణాభాస♦మేయనఁదగు
జీవేశ్వరైక్య మే♦ చెప్పిన బ్రహ్మంబు,నకుఁ బరాత్పరతఁ జే♦కవసించు
నదిగాక నీమన♦కుపయోగంబులు చెప్ప, నిగమతత్త్వంబున ♦ కగు నికలత
నంతియ గాక ని♦త్యానందమజ్ఞాన,ములు బ్రహ్మమునుండుసం♦చలత నొందు

గీ. నామరూపాత్మికములకు ♦ లేమిఁ జెప్పు, పట్ల పాక్షికనామరూ♦పములు లేవు
దివ్యనామాదినాకృతు♦ల్లెలియబ్రహ్మ,మునకుఁ గలవంచుఁ జెప్పుట♦ముఖ్యమరయ.

భార్గవపురాణము, ఆ 8.

విగ్రహారాధననిరసనము.

గీ. తామ్రమృద్దారుశిలలను ♦ దలఁపుతోన, యీశ్వరుం డని పూజింప♦నేమి ఫలము
తనమదినయుండు నీశుండు♦తన్ను దాను, తెలియ నేరనివానికి♦దెరవు లవియ.

శ్రీరామస్తవరాజము, ఆ 1.

ఏకేశ్వరోపాసనము.

సీ. పరిమళద్రవ్యంబు ♦ బహుళమై వర్తింపఁ, జని కర్దమముఁ బూసి♦కొనినయట్లు
సరిలేని రత్నభూ♦షణములు ధర్జించి, గురుతెందసరములు ♦ గోరినట్లు
సరసాన్నభక్ష్యభో♦జ్యములు విసర్జించి, మించి శాకమున కా♦శించినట్లు
వన్నెమీతినపట్టు♦వస్త్రములు విడనాడి, కంబళి చెలములో ♦గట్టినట్లు

గీ. అఖిలజగదేకనాథుఁడ♦నైన నిన్ను, జలఁప నొల్లక దేవతాం♦తరములందు
భక్తిసంపన్నులగునట్టి ♦ పాపరతులు, పొందుదురు గౌరవంబుల ♦ భువనవంద్య.

మత్స్యపురాణము, ఆ 4 పద్య 144.

స్త్రీపునర్వివాహప్రశంస.

క. నాపత్నిని గొంపోయిన, పాపాత్ముని తలలు దుంచి ♦ పరునకుఁ బ్రా
ణాపరిణయముం జేయుట, నై పూనితి మాదికాల♦ముజ్జాతిముఖా.

ఉ. కావున నీపు సాధ్వసమొ♦కష్టుని కిచ్చట గూడి దింక న
ద్భావైదుఁ గోపిసుండు మితి♦భాషి భీషణుఁ డెన్నఁ బ్రళయాల
గ్నివిధి వుండు వాని నినుఁ♦గోర్కుట మాకు శుభం బటంచు నా
భూనిభుఁ డానతిచ్చిన ♦ బుస్సనుగంధి వచించె వత్సలీన్.

ఆ. అనఘ మున్ను రాఁ♦గానురుభాగ్యనై, నుతులఁ బడసి యిచ్ఛ♦సిన పురుష
పరిణయంబు గొనిన ♦ భరితోన నగుదురు, గాది నీ వెఱుంగ♦వే నరేంద్ర.

సీ. అనిన భూపతి పల్క♦నతివ నాకమునకు, పతు లెందఱైనను ♦ భార్యయొక్క
రే చొల్లఁడఁట బుద్ధి♦జాతుల లోక సర,స్వతి ప్రవర్తించఁ♦జంద్రగతుల
కేకమై శ్లోకదా♦నెలమి వర్తింపుదే, కుదిపట్టుగల కొక్క♦పద్మగేహ
కులసతి యనుచు సం♦కోచంబు మానదే, ప్రియముతో నివు వి♦భీషణానిని

గీ, భార్య నైనను ప్రతినిష్ఠ♦బాయకుండు, సతులలో నగ్రగణ్యనై♦సౌఖ్యనిద్ర
నొందెదపటన్న నాదరి♦మెసగి మయిని, పుత్రికగములమోడ్చి భూ♦భుజానికనియె,

క. నలినాసనసురముఖ్యులు, దిలఁపఁగ నీచిత్తవృత్తి ♦ దప్పగలేరో
జలజాక్ష యేనుశాయం,గలననుటకు నెంతగానఁ♦గరుణావాఁప్తి.

నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 8.

వనవాసనిరసనము.

సీ. నిలయంబు విడిచికా♦నల కేఁగినంతనే, చెడదు కామంబు ని♦శ్శేష మగుచు
గుడుజరాభారంబు ♦ ధరియించినంతనే, యుడిగిపోవదు క్రోధ♦మూన మగుచు
గందమూలాదిభ♦క్షకుఁడైనయంతనే, చనదు లోభంబు ని♦స్సార మగుచు
సంతతవ్రతజపా♦సక్తి నున్నంతనే, విడువదు మోహంబు ♦ విరళ మగుచు

గీ. నజినవల్క♦ములు గట్టి♦నంతమాత్ర్ర, మదము చెడరిదు మత్సరం♦బెడుగ కుండ
దనఘు ! యటుగావనవాసి♦యైనయంత,భూరినిర్వాణసౌఖ్యంబుఁ♦బొందవశ మె

గీ. చిత్తశుద్ధిఁగన్న ♦ యుత్తమచరితుండు, నిలయమునవసింప♦గలుగుముక్తి
హీరమెన్నిచోట్ల ♦ నేరీతినున్ననో,కింతయైనవికృతి ♦ నేలఁగాంచు.

మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 2.

జాతిభేదము.

సీ. మహితమేదశ్చర్మ♦ముజ్జాతికములైన, సప్తధాతువు లేక ♦ సరణిగాను
సకలజంతువులందు ♦ సమకూడియుండఁగా, హెచ్చు తెక్కు♦లలా తు♦లేర్పరించు
విధమేమి ధీరవు ♦ విపులశాసనమున, మాత్యగర్భమునకే♦న్మది జనించి
మలయు దేహమునకే ♦ మందుఁ డేనియు నుచ్చ,నీచంబు లెంచు♦నెమ్మనమున

గీ. నట్లగుట జాతిసంగతు♦లపరిమాణ, మని తలంపరు జాతిద్వ♦యంబు గలదు
యీవిదలోకజాతిమగవా♦రిక్క జాతి, దానస్త్రీజాతియెక్క♦వనలఁచిచూడ.

శంకరీజయము, ఆ 4.

భవ్యపదాకరము ! భావసుధాకరము !! పరిమళకుసుమాకరము !!!

వర్ణనరత్నాకరము

3, 4, భాగములలో ముద్రింపఁబడుచున్న విషయములు.

బ్రహ్మాస్తుతి
విష్ణుస్తుతి
వాణీలక్ష్మీపార్వతీస్తుతి
శ్రీవేంకటేశ్వరస్తుతి
నృసింహస్తుతి
దత్తాత్రేయస్తుతి
భీమేశ్వరస్తుతి
మహేంద్రస్తుతి
గంగాస్తుతి
బ్రహ్మ
విష్ణువు
ఈశ్వరుఁడు
నేమగాయి
వటపత్రశాయి
శ్రీరంగశాయి
శాలగ్రామశిల
అర్ధనారీశ్వరుఁడు
రాముఁడు
కృష్ణుఁడు
కూర్మావతారము
పరశురాముఁడు
నృసింహమూర్తి

వరాహమూర్తి
దశావతారములు
వామనుఁడు
మాధవుఁడు
వీరభద్రుఁడు
విశ్వరూపము
వేంకటేశ్వరుఁడు
భీమేశ్వరుఁడు
రామేశ్వరుఁడు
విశ్వనాథుఁడు
నవదరాజులు
వృషభేంద్రుఁడు
గరుడుఁడు
అష్టదిక్పతులు
ఇంద్రుఁడు
కుబేరుఁడు
యముఁడు
యమకింకరులు
బలిచక్రవర్తి
ఛత్రిపాలకుఁడు
నారదుఁడు
నిశ్వాసుత్తుఁడు

వసిష్ఠుఁడు
వాల్మీకి
వేదవ్యాసుఁడు
మార్కండేయుఁడు
అగస్త్యుఁడు
మనవాళమహాముని
సప్తర్షులు
చిత్రగుప్తుఁడు
విఘ్నేశ్వరుఁడు
ఆంజనేయుఁడు
సూర్యుఁడు
చంద్రుఁడు
తెఱకుఁడు
కలిరాజు
కాముఁడు
రతీదేవి
మోహిని
లోభము
వామనుఁడు
కుంభకర్ణుఁడు
వాలి
సుగ్రీవుఁడు

కబంధుఁడు
హిరణ్యకశ్యపుఁడు
నరకాసురుఁడు
సారంగధరుఁడు
పాండవులు
ధర్మరాజు
అర్జునుఁడు
దశరథుఁడు
రాజశ్రేష్ఠులు
దేవతలు
బ్రహ్మకవి
పద్మనాయకులు
లక్ష్మి
పార్వతి
విశాలాక్షి
జగన్మోహిని
రతీదేవి
అప్సరసలు
రంభ
ఊర్వశి
మేనక
మోహిని
అహల్య
చిత్రాంగి
దేవదేవి
మధురవాణి
పూతన
తాటక

కుబ్జ
మునికన్యలు
స్వర్గలోకము
వైకుంఠము
కైలాసము
సత్యలోకము
ఇహపరలోకతారతమ్యము
స్వర్గముసంగలదోషము
పుణ్యలోకము [లు
నిర్ఋతిలోకము
వరుణలోకము
ఈశానలోకము
సూర్యలోకము
చంద్రలోకము
బుధలోకము
అంగారకలోకము
బృహస్పతిలోకము
శనైశ్చరలోకము
నరకలోకము
అలకాపురము
పాతాళలోకము
కాశీపురము
జగన్నాథము
శ్రీరంగము
కాంచిపురము
గయ
ద్వారకాపురము

కాళేశ్వరము
శ్రీవిలుబుత్తూరు
పీఠికాపురము
సర్పపురము
దక్షారామ
పల్వల
బొబ్బిలి
బ్రహ్మసభ
ఈశ్వరసభ
ఇంద్రిసభ
రామసభ
కృష్ణసభ
వరుణసభ
కుబేరసభ
మయసభ
యమసభ
శ్రీశైలము
అహోబలశైలము
వేంకటాచలము
వీరభద్రాచలము
హిమవత్పర్వతము
మేరుపర్వతము
మందరపర్వతము
వింధ్యపర్వతము
సింహాచలము
బదరీవనము
అగస్త్యాశ్రమము, నైమి
తీర్థసేవ [శము

పుణ్యతీర్థములు
కాశీతీర్థమహిమ
మణికర్ణికాపరిభావము
కలహంసతీర్థమాహాత్మ్యము
త్రివిష్టపేశ్వరమాహాత్మ్యము
ఓంకారేశ్వరమాహాత్మ్యము
కేదారలింగేశ్వరతీర్థము
తిరుమలయాత్రి
గంగానది
గోదావరి
కావేరి
నర్మద
ఆకాశగంగ
క్షీరసాగరము
ఐరావతము
ఉచ్చైశ్శ్రవము
కామధేనువు
కల్పవృక్షము
పారిజాతము
సుధర్మాసనము
సౌభకము
శేషసాన్పు
పుష్పకము
విమానము
రాక్షసవివాహము

పాశుపతాస్త్రము
నాగాస్త్రము
వేదములు
సత్యస్వరూపాదులు
సత్యము
అసత్యము
సజ్జనపద్ధతి
సజ్జనసహవాసము
సజ్జనదుర్జనతారతమ్యము
సాధుదర్శనము
దుర్జనపద్ధతి
మూఢపద్ధతి
దాత
దానధర్మములు
అన్నదానము
పానీయదానము
భూదానము
గోదానము
సువర్ణదానము
కన్యాదానము
విద్యాదానము
ఘృతదానము
గరగదానము
తిలదానము
నక్షత్రిదానము
ఛత్రాదిదానములు
భార్యాదానము
వృక్షరోపణము

సుమనోధూపదీపనైవేద్యాదులు
బ్రహ్మప్రతిష్ఠ
విష్ణుప్రతిష్ఠ
శివప్రతిష్ఠ
తిరుతటాకాదిప్రతిష్ఠలు
భక్తిమార్గములు
భక్తులు-భాగవతులు
జ్ఞానులు
విష్ణుకథలు
విష్ణుకథాశ్రవణము
విష్ణుభక్తి
విష్ణుపాదతీర్థము
విష్ణునామసంకీర్తనము
విష్ణునామప్రభావము
విష్ణుశంఖప్రభావము
విష్ణుపూజ
విష్ణుభక్తిరహితులు
శ్రీమన్నారాయణకవచము
శివభక్తుడు
శివనామసంకీర్తనము
శివకవచము
శివభక్తి
శివపూజ
రామనామము
విఘ్నేశ్వరపూజ
దేవపూజ

అతిథిపూజ
బ్రాహ్మణపూజానమస్కారములు
దేవపితృపూజాకాలములు
సూర్యనమస్కారము
అర్ఘ్యప్రదానము
సంధ్యావందనము
గాయత్రి
అతిథిసత్కారము
శైవవ్రతములు
ఉమామహేశ్వరవ్రతము
కేదారగౌరీవ్రతము
శనివారోత్పన్నము
సోమవారవ్రతము
ద్వాదశీస్నానము
మాఘస్నానము
కార్తికమాసము
ఏకాదశీవ్రతము
ద్వాదశీవ్రతము
త్రయోదశీవ్రతము
శనిత్రయోదశీ
బిల్వపంచమీవ్రతము
సప్తమీవ్రతము
అష్టమీవ్రతము
నవమీవ్రతము
దశమీవ్రతము
శివరాత్రి

సంతానవ్రతములు
మంత్రిములు
చింతామణిమంత్రము
పంచాక్షరి
షడక్షరి
అష్టాక్షరి
తారకమంత్రము
ఖేచరీముద్ర
భూచరీముద్ర
మధ్యమముద్ర
షణ్ముఖముద్ర
శాంభవీముద్ర
ఓంకారము
జపము
తపము
బొట్టు(ముఖచిహ్నము)
తులసీమాహాత్మ్యము
విభూతిధారణము
రుద్రాక్షధారణము
సాలగ్రామము
ధ్యానము
సమాధి
స్వయంపాకము
ఘోషయాత్ర
వైష్ణవయజ్ఞము
యజ్ఞపద్ధతి
యజ్ఞము
యజ్ఞశాల
ఆత్మయజ్ఞము

అశ్వరాశ్వము
అశ్వమేధము
రాజసూయము
పురాణప్రశంస
కాలప్రమాణము
మహాకల్పములు
బ్రహ్మకల్పము
సంధ్యానికము
సప్తర్షిరాశి
అక్షౌహిణీసంఖ్య
చతుర్యుగాచారవ్యవస్థలు
కలియుగము
కృతయుగము
కృతత్రేతాద్వాపరములు
శుభశకునాదులు
అశకునాదులు
దుర్ముహూర్తము
మరణసూచనలు
లగ్నములు
పుణ్యకాలములు
పుత్రీకారము
పుత్రోదయోత్సవము
బారసాల
పితాపవార్యములు
రోదనము
ఉత్సాహము
దాదిము
కామము

క్రోధము
లోభము
మోహము, మదము,
మాత్సర్యము
అజ్ఞానము
హాస్యము
భయము
భయానకము
వైవర్ణ్యము
చింత
క్షమ
మూర్ఖ
దశావస్థలు
దమము
శమము
పశ్చిత్తి
విషాదము
దైన్యము
స్మృతి
ప్రభావనమస్కారము
శరీరనమస్కారము
సాష్టాంగనమస్కారము
పంచనమస్కారము
షోడశనమస్కారము
తృష్ణానమస్కారము
లోభనమస్కారము
దేవతాపూజనమస్కారము
పుడమినమస్కారము

రాజనమస్కారము
వైశ్యానమస్కారము
వ్యసనములు
మృగయాసక్తుడు
జూదరి
వైశ్యాధర్మము
ధర్మపంచకము
ఆశ్రమము
ఆశ్రమధర్మములు
నిత్యాగ్నికార్యము
కులోచితధర్మములు
వృత్తులు
బ్రహ్మచర్యాశ్రమము
గృహస్థాశ్రమము
వానప్రస్థాశ్రమము
సన్యాసాశ్రమము
గృహస్థధర్మములు
యతిధర్మములు
యోగిధర్మములు
మునిజనకృత్యములు
నివృత్తినివృత్తిధర్మము
బ్రాహ్మణధర్మము
క్షత్రియధర్మము
వైశ్యధర్మము
శూద్రధర్మము
బ్రహ్మచారి
యతి
యోగి

ముని
వృద్ధముని
సిద్ధుడు
అవధూత
యోగిని
మునిశ్రేష్ఠ
అహింస
మాంసభక్షణము
పంచభూతములు
పిండోత్పత్తిక్రమము
ప్రకృతి
మాయాప్రపంచము
జీవులు
మానుషజన్మ
పరోపకారపారీణులు
పరోపకారపద్ధతి
దైవసౌరుమములు
దైవకృతములు
గ్రహచారము
కర్మపద్ధతి
పూర్వకర్మఫలము
అరిషడ్వర్గాదులు
ఐహికము
ధర్మార్థకామములు
ఇంద్రియలోలత్వము
ఇంద్రియనిగ్రహము
యోగప్రకారము
ఇష్టయోగము.

సాంఖ్యయోగము
తామసయోగము
రాజసయోగము
సాత్వికయోగము
అధ్యాత్మవిద్య
యమనియమాదులు
ఆత్మరక్షణము
నిర్గుణము
సంగవిరక్తుడు
సమాధి
వేదాంతము
వైరాగ్యము
తత్త్వోపదేశము
సంచారములు
సాముద్రికము
(భాగ్యలక్షణములు)
బ్రహ్మవిద్యాని
శ్రద్ధాభక్తులు
తలిదండ్రులు
పితృభక్తి
మాతృభక్తి
ఋణపత్రము
(పాముసరోగోటు)
దొంగసాక్షి
దొంగసన్యాసి
దంతధావనపద్ధతి
భూషణధారణపద్ధతి
వస్త్రధారణపద్ధతి
పుష్పధారణపద్ధతి
చందనచర్చాపద్ధతి
వృక్షపుష్పఫలలక్షణ
గోశకునలక్షణము [ము
పక్షిశకునలక్షణము
విత్తనములుచల్లుట
గృహలక్షణము
కాలమానస్థితి
మేఘవిషయము
ఊటలువిషయము
మెఱుపువిషయము
ఇంద్రధనుర్విషయము
బాలగ్రహములు
ధాన్యాముఖ్యత
ధనవిరసనము
నవరత్నములు
నివ్వాళ్ళులు
శోలలు
మేలుకొల్పులు
లాలిపద్యములు
దారిద్ర్యము
క్షామము
అనావృష్టి
ప్రమాణము
నౌబత్తు
కోలాటము
నుపుస్త్రము
పుత్త్రోత్పత్తి
గురుప్రతి
శిష్యులు
రాజకన్యకాగురుత్వం
రాజస్వప్నము
రాజనజరులు
ఆసనభేదములు
నాడులు
చక్రములు
కాయసిద్ధి
మనోనిశ్చలత
ఎఱుక
స్వప్నాదులతెఱఁగు
మరణము
క్షీరసాగరమథనము
విఘ్నధ్వనాపహరణము
పరదారాగమనదోష
విష్ణుపట్టాభిషేకము [ము
రామపట్టాభిషేకము
భాగవతమహిమము
గజేంద్రమోక్షము
ప్రహ్లాదచరిత్ర
వామనచరిత్ర
వేణుగానము
గోపికావస్త్రాపహరణ
ము
ద్రౌపదీవస్త్రాపహరణ
రుక్మిణీకల్యాణము [ము
కృష్ణలీలలు

కాళీయమర్దనము
ఉలూఖలబంధనము
మృద్భక్షణము
విశ్వరూపదర్శనము
అర్జునపరాజయము
వసుధానీప్రవరాఖ్యులు
సుభద్రార్జునులు
యజ్ఞపశ్నలు
సభాపర్వప్రశ్నలు
భ్రమరగీతలు
రావణుని చర్యలు
గోవర్ధనోద్ధరణము
వాలిసుగ్రీవులయుద్ధము
అంగదరాయబారము
ఖాండవదహనము
లంకాదహనము
వత్సాసురవధ
బకాసురవధ
రావణవధ
తాటకాసురవధ
వృషభాసురవధ
కంసవధ
శివధనుర్భంగము
సీతయజ్ఞపరిశేషము
భీష్మునకగ్నిసంస్కారము
శ్రీకృష్ణనిర్యాణము
రాజనీతులు
సామము

దానము
భేదము
ఉపేక్ష
దండనీతి
దండోత్పత్తి
శత్రురాజులజయించు విధము
రాష్ట్రజనులధర్మములు
రాజసేవాధర్మములు
లోకనీతులు
గంగాప్రభావము
గోబ్రాహ్మణప్రభావము
గోపులపావనత్వము
కపిలగోమహానుభావము
అష్టవిధవివాహములు
బోరసాదిపుత్త్రభేదము
సహోదరాదులు [లు
అపాత్రపురుషులు
అపేయములు, సభోజ్య [ములు
సంకీర్ణజాతులు [ములు
సైన్యవిధి
శౌద్ధక్షేత్రము
తిలోదకప్రదానాదులు
ఉపవాసవిధులు
ఆచారవిధులు
శిష్టాచారములు
శౌచవిధులు
ప్రాయశ్చిత్తములు

పుణ్యకార్యములు
పాపకార్యములు
వానప్రస్థకర్మలు
వానప్రస్థనిరూపణము
సత్యలోకవాసులు
నరకవాసకారణములు
ఆయుర్వృద్ధిహేతుకారణములు
లక్ష్మీనివాసస్థానములు
లక్ష్మీకటాక్షార్హులు
లక్ష్మీకటాక్షానర్హులు
మోక్షార్హులు
మోక్షసాధనములు
తెలుగుభాష
మిశ్రప్రబంధము
గ్రంథరచనానమయము
కవితాకన్య
నరకృతిపతిత్వనిర్ణయము
సంస్కృతకవిస్తుతి [ము
ఆంధ్రకవినుతి
సుకవివర్ణనము
చక్రబంధము
ఖడ్గబంధము
రథబంధము
శంఖబంధము
నాగబంధము
చాపబంధము
ఛత్రబంధము

పుష్పమాలికాబంధము
గోమూత్రికాబంధము
పద్మబంధము
కంకణబంధము
అష్టదళపద్మబంధము
తలకట్లకందము
గుళ్లకందము
ఏత్వనులకందము
ఏకాక్షరకందము
ఓష్ఠ్యము
ఓష్ఠ్యవిరోష్ఠ్యసంకరము
అచలజిహ్వము
ద్వ్యక్షరికందము
ద్విరుక్తికందము
త్రిప్రాసకందము
ముక్తపదగ్రస్తము

సర్వతోభద్రసీసము
సర్వలఘుసీసము
ద్వంద్వప్రాసకందము
యతిభేదకందము
శబ్దచిత్రసీసము
పాదభ్రమకందము
పాదయమకము
వ్యస్తాక్షరకందగర్భసీసము
ఆంధ్రగీర్వాణభాషాసంకీర్ణసీసము
సవగ్రహరత్నవిధానసీసము
పాదాంతపాదాదిముక్తపదగ్రస్తము

సింహావలోకనముక్తపదగ్రస్తము
వృత్త్యనుప్రాసము
లాటానుప్రాసము
ఉభయభాషాకందము
అనులోమము
సగర్భకందగీతము
గర్భితకందము
గర్భగీతము
చతుర్వ్యక్షరకందము
పూర్ణపంచమీసము
సంపన్నామయుక్తసీసము
ఫలశ్రుతి
మంగళము

ఇల్లింకను వందలకొలఁది నానేకవిషయములు ముద్రింపఁబడుచున్నవి. మఱియు ననేకచాటుపద్యరత్నంబులును, సమస్యలనుగూడ నిందుఁ జేర్పఁబడుచున్నవి.

వెయ్యేల! భారతభాగవతరామాయణాదిసద్గ్రంథములయందును, దక్కిన పరిబంధంబు లన్నిటియందునుఁగల వర్ణనలు, నీతులు, ధర్మములు, భక్తివై రాగ్యాది సమస్తవిషయంబు లీగ్రంథమువలన నా మూలాగ్రముగ గ్రహింపవచ్చును.

వెల రు 3-8-0 లు మాత్రమే. 4 భాగము లొకేసారి కొనువారికి రు 6-0-0 లకే పంపఁబడును. పోస్టేజీఖర్చులు పత్యేకము.

చూసరిలక్ష్మణస్వామి.

పిఠాపురం, తూర్పుగోదావరిజిల్లా.

ఈగ్రంథకర్తవలన రచింపఁబడిన యితరగ్రంథములు

విజయవిలాసనాటకము.

ఇది చేమకూర వేంకటకవికృతమగు విజయవిలాసములోని రస వంతములగు పద్యములఁ జేర్చి రచియింపఁబడిన నాటకము.

బలరాముని సందేశము.

సీ. మునివేసమునధరించి ♦ మురుదనుగొంపోవు,ట గన వీరులకును ♦ మగతనంబె
ఒరున కీఁదలఁచిన ♦ యువిదకై కాంక్షింపఁ, బార్థివోత్తములకుఁ ♦ బొరుషంబె
పీట నెవ్వఁడులేని ♦ వేళఁగన్గొని ముచ్చు,రీతి నిచ్చేగుట ♦ నీతి యగునె
అడ్డువచ్చినవేవ ♦ కావలిఁ గడిమిమై, మట్టుపెట్టుటలు స♦న్మార్గమౌనె

గీ. ఆర్జునా తృతీయుండ వీ♦వగుదువొ? త్రపఁ,లేదె? యానురులపైనాశ♦లేదె? నంత
యేలచచ్చెద వర్పింపు ♦ మింతిఁదెచ్చి, వేఁడికొమ్మ్మిడ్డె తమియింతు♦వేగనిన్ను.

పార్థుని పరిత్యుత్తరము.

సీ. పడఁతులఁగాంక్షించి ♦ బల్మిఁగొంపోవ నీ,తమ్ముఁడే శేర్పిన ♦ ధర్మమనుము
తన్నుఁ బోమించిన ♦ తన్వికేల్ గైకొంట, నృపసత్తములకిదె ♦ నీతియనుము
అనురాగవతియు మే♦నత్తకూఁతురెగాన, ముచ్చ్వదనంబనఁ ♦ బోలదనుము
తృతీయుండనొ నేను♦గాక హరికుఁడనొ, చేచాయఁజూచినఁ ♦ బెప్పననుము

గీ. బావమఱఁదిపైదయనుంతే♦చఱపుమనుము, వ్యర్థమాదురాచారంబు♦వదలుమనుము
బుద్ధిగనకున్న యుద్ధమే♦సిద్ధమనుము, జాగుసేయక భద్రవే ♦ వేగచనుము.

వెల 10 అణాలు.

భర్తృహరిప్రబోధము.

ఈనాటకమునందు (1) కన్యాకుల్క్ వరకుల్క్ నిరసనము (2) స్వయంవరణ (3) గృహస్థవిధులు (3) సంసార వివేచనము (5) గురుపదుపదేశము (6) జ్యో ష్క్-ని దుర్మతము (7) వార్ధక్య విచారము (8) భగవత్సేవా విధానము (9) పతి తొధర్మములు (10) నిర్వేదము మున్నగు విషయములు గలవు.

భగవన్నామకీర్తనోపదేశము.

సీ. కునుమకోమలులమం ♦ గొం మేలిమియగుఁ, బ్రాణనాథునిపాద ♦ పద్మసేవ
కుటిలకుంతలులపొ ♦ లటినిధానంబగుఁ, బ్రాణనాథునిపాద ♦ పద్మసేవ
కలభాషిణులపాలి ♦ కల్పవృక్షంబగుఁ, బ్రాణనాథునిపాద ♦ పద్మసేవ
కిసలయాధరలవా ♦ కిట కామధేనువు, ప్రాణనాథునిపాద ♦ పద్మసేవ

ఆ వె. కరిగమనులనుఖ ♦ కలుపా హరణంబు, ప్రాణనాథుపాద ♦ పద్మసేవ
సతుల కతులవితత ♦ సౌఖ్యావహంబగుఁ, బ్రాణనాథుపాద ♦ పద్మసేవ.

సీ. పున్నగాధిపుఁడును ♦ పక్షీంద్రుఁడొకవేళ, వరమైత్రిగవఁజూడ ♦ వచ్చుఁగాని
యిభరాజు మత్తసిం ♦ హోందుఁడొకటప, శ్యంబుఁజెందుటఁజూడ ♦ నగునుగాని
సతీశక్తియు సూర్య ♦ కిరణంబు లొకవేళఁ, గలసియుండఁగఁ జూడ ♦ గలుగుఁగాని
కలుయుఁ బద్మినీ ♦ కాంత డొక్కటమైత్రి, వేఁజెలంగుటఁజూడఁ ♦ జెల్లుఁగాని

గీ. యాచకుండునుయాచకు ♦ డరియునరియు, పంతువాసికిఁగలహిం ♦ వైశ్యజనులు
బదిమైత్రినుండఁగఁజూడ ♦ వచ్చుఁగాని, సవతులందుసఖ్యతఁజూడ ♦ జగతినగునె?

వెల 10 అణాలు.

వేశ్యాసహవాసఫలితము.

సీ. అగ్నిసాక్షిగఁ బెండ్లి ♦ యాడినసతిపీడి, వేశ్యల దరిఁ జేరు ♦ వెఱ్ఱులార
సానియింటనె యున్కి ♦ శ్యంబుగాదల, పోయుచుండెడుపళు ♦ ప్రాయులార
పూర్వార్జితంబులఁ ♦ బూని మీఅగవెల, యాండ్రపాలొనరించు ♦ నధములార
కమనీయ ధనంబు ♦ గణికాంగనారతి, సంకటపడఁ జేయు ♦ జాడ్యులార

గీ బంధుజనబోధనల రోసి ♦ పగలు ఱేయి, రోవెలందులఁ గూడెడు ♦ కూళలార
కులను మర్యాదలను గూల్చు ♦ కుశీలార, యాలకింపుఁడీహితము మో ♦ హాంధులార

మ. ధనమే ప్రాణము దివ్య నంగ్రహణమే ♦ ధర్మంబు, వశ్యప్రపి
డనమే నిష్ఠ, యసత్యమే వ్రతము, ఒల్ ♦ డంబంబ విజ్ఞాననూ
చనమో రోచెలికట్టి దానికయి యా ♦ శం జెందఁగానేలనో
మనమా ! స్వస్థతఁ జెంది యింక మనుమా ♦ మార్ఖ్యంబుఁ బోనాడుమా.

మ. అవపత్యంబొవఁ గూడుటొక్కటియు, న ♦ వ్యాయంబుగా నింటభా
ర్యమ నేప్రించుటరెండు, రోగచయమా ♦ రాశిందగుల్కొంట మూఁ
డుకు, వారాంగవఁ గోరునారలకు మూఁ ♦ డుంగాన యోజించి యో
మనమా స్వస్థతఁ జెంది యింకమనుమా ♦ మార్ఖ్యంబుఁ బోనాడుమా.

వెల 4 అణాలు.